10 . 2. 2026

# వెలుతురు

VELTHURU TELUGU DAILY

మంగళవారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 246 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper

## సర్ ప్రక్రియను అడ్డుకోవద్దు

### బెంగాల్ సర్ ప్రక్రియపై సుప్రీం ఆదేశం




**న్యూఢిల్లీ,ఫిబ్రవరి9( వెలుతురు):** బెంగాల్‌లో నిర్వహిస్తున్న ప్రత్యేక సమగ్ర సవరణ పక్రియపై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు సోమవారంనాడు కీలక వ్యాఖ్యలు చేసింది. 'సర్' పక్రియకు అడ్డంకులు కల్పించే

# రెండేళ్ల అభివృద్ధిని చూసి ఓటేయండి

- పట్టణాల అభివృద్ధి కేవలం కాంగ్రెస్‌తోనే సాధ్యం
- 12 ఏళ్ల బిజెపి పాలన, పదేళ్ల బిఆర్ఎస్ పాలన చూడండి
- రాష్ట్రంలో అనేక పథకాలతో అభివృద్ధి, సంక్షేమాన్ని చేపట్టాం
- మోడీకి మున్సిపల్ ఎన్నికలకు సంబంధం ఏమిటో
- తెలంగాణ రూపాయి ఇస్తే..42 పైసలే వాపస్ వస్తున్నాయి
- ఉత్తరాది బీహార్, యూపిలతో పోలిస్తే దారుణమైన పరిస్థితి
- దక్షిణాది రాష్ట్రాలపై కక్షగట్టిన ప్రధాని మోడీ
- దక్షిణాది సొమ్ముతో ఉత్తరాది రాష్ట్రాలకు సోకు
- ఇద్దరు కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు ఏం చేస్తున్నట్లు
- మీడియా సమావేశంలో గణాంకాలతో వెల్లడించిన సిఎం రేవంత్ రెడ్డి



*మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్‌కు ఓటేయాలని, దీంతో మున్సిపాలిటీల్లో అభివృద్ధికి ప్రభుత్వానికి అవకాశం ఉంటుందని సిఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలన, 12 ఏళ్ల మోడీ పాలన, రెండేళ్ల కాంగ్రెస్ పాలనను బేరీజు వేసుకుని అభివృద్ధికి పట్టం కట్టాలన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారం ముగిసిన వేళ సిఎం రేవంత్ రెడ్డి సోమవారం సాయంత్రం మీడియాతో మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికలకు మోడీకి సంబంధం ఏమిటని ప్రశ్నించారు. మోడీ ముఖం చూసి ఓటేయమని బిజెపి అడగడాన్ని ఎద్దేవా చేశారు.*



**హైదరాబాద్,ఫిబ్రవరి9 వెలుతురు:** బిజెపి అధ్యక్షుడు ప్రచారంలో పాల్గొన్నా రాష్ట్రానికి ఒక్క పైసా ఉపయోగం లేదన్నారు. ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలా నిలుస్తూ భారీగా పన్నులు చెల్లిస్తున్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి దక్కాల్సిన వాటాలో తీవ్ర అన్యాయం జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. దక్షిణాది రాష్ట్రాలను చిన్నచూపు చూస్తూ ఉత్తరాది రాష్ట్రాలకు కేంద్రం పెద్దపీట వేస్తోందని ఆయన మండిపడ్డారు. ముఖ్యంగా పన్నుల పునఃపంపిణీలో కేంద్రం అనుసరిస్తున్న తీరును ఆయన గణాంకాలతో సహా ఎండగట్టారు. తెలంగాణ నుంచి కేంద్రానికి వెళ్తున్న ప్రతి రూపాయికి ప్రతిఫలంగా రాష్ట్రానికి కేవలం 42 పైసలు మాత్రమే తిరిగి వస్తున్నాయని, ఇది రాష్ట్ర ప్రయోజనాలపై గొడ్డలి పెట్టు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర పన్నుల వాటా పంపిణీలో ఉత్తరాది రాష్ట్రాలకు అందుతున్న నిధులపై సీఎం రేవంత్ రెడ్డి విరుచుకుపడ్డారు. తెలంగాణ వంటి అభివృద్ధి చెందుతున్న రాష్ట్రానికి నుంచి నిధులను సేకరించి, ఇతర రాష్ట్రాలకు కట్టబెడుతున్నారని ఆయన విమర్శించారు. ఉత్తరప్రదేశ్ రూపాయి పన్ను చెల్లిస్తే కేంద్రం ఆ రాష్ట్రానికి 2 రూపాయలు తిరిగి ఇస్తోందని, ఇక బీహార్ విషయానికొస్తే రూపాయికి బదులుగా ఏకంగా 6 రూపాయలు నిధులుగా వెళ్తున్నాయని ఆయన వివరించారు. ఈ స్థాయి వివక్షపై తెలంగాణ నుంచి గెలిచిన బీజేపీ ఎంపీలు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎప్పుడైనా పార్లమెంట్‌లో నోరు మెదిపారా అని ఆయన నిలదీశారు. రాష్ట్రం నుంచి 8 మంది ఎంపీలను గెలిపించినందుకు తెలంగాణకు మీరు చేసిన మేలేమిటని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు పైకి విమర్శలు చేసుకుంటున్నప్పటికీ, లోపల మాత్రం ఆ రెండు పార్టీలు ఒక్కటేనని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గతంలో కేంద్రం ప్రవేశపెట్టిన వివాదాస్పద రైతు వ్యతిరేక



## కొత్తగూడెం- సింగరేణి ప్రజలకోసం

# జీవో 76ను పరిష్కరిస్తాం

- కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే మరిన్ని ప్రగతి ఫలాలు
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**కొత్తగూడెం / హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 09:** కొత్తగూడెం- సింగరేణి ప్రాంతంలో ఇండ్ల స్థలాలకు సంబంధించి జివో 76ను పరిష్కరించి ప్రజలకు మేలు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో మంత్రి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి

## మధిరను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతా

- రాజకీయాలు కాదు..అభివృద్ధి ముఖ్యం
- ఎన్నికల ప్రచార సభలో డిప్యూటి సిఎం భట్టి



**ఖమ్మం,ఫిబ్రవరి9 వెలుతురు:** మధిర పట్టణ రూపురేఖలను పూర్తిగా మార్చే బాధ్యత తనదేనని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మధిరలో అండర్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని, హైదరాబాద్ తరహాలో మోడరన్ మహాప్రస్థానం శ్మశానవాటిక నిర్మాణానికి ప్రణాళికలు

## మున్సిపల్ ప్రచారంలో చెమటోడ్చిన నేతలు

- సిఎం సహా మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేల ప్రచారం
- బిజెపి నుంచి రంగంలోకి దిగిన ఇద్దరు కేంద్రమంత్రులు
- బిఆర్ఎస్‌లో అంతా తామే అయిన కెటిఆర్, హరీష్ రావు






**హైదరాబాద్, ,ఫిబ్రవరి9 వెలుతురు:** మున్సిపల్ ఎన్నికల ప్రచారపర్వంలో అన్ని పార్టీల నేతలు చెమటోర్చారు. చివరి రోజుల ఆయా ప్రాంతాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు, విపక్ష నేతలు సుడిగాలి పర్యటనలు చేపట్టి ప్రచారంలో పైచేయి సాధించాలని చూశారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు,

### ముగిసిన మున్సిపల్ ఎన్నికల ప్రచారపర్వం

116 మున్సిపాలిటీలు ,7 మున్సిపల్ కార్పొరేషన్లలో హోరెత్తిన ప్రచారం

11న పోలింగ్‌కు ఎన్నికల సంఘం సర్వం ఏర్పాట్లు




# ఫలితాలకు ముందే ఓటమిని ఒప్పుకున్న సీఎం

- ఓటమి భయంతోనే బీజేపీపై అవాకులు పేలుతున్నారు
- ఎంఐఎంతో డీల్ కుదిరిందా? లేదా? సమాధానం చెప్పాలి
- సీఎం, ఒవైసీ స్క్రిప్ట్ ఒకటే...దారుస్సలాం, గాంధీభవన్ లో ప్రిపేర్ అవుతోంది
- సీఎం చేతగానితనాన్ని ఇతరులపై నెట్టడం ఆయనకు అలవాటైంది
- కేసీఆర్ కుటుంబాన్ని అరెస్ట్ చేసే దమ్ము లేదని లేఖ రాయమనండి.. వాళ్ల సంగతి మేం చూసుకుంటాం
- సీఎం వ్యాఖ్యలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కౌంటర్
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కౌంటర్ ఇచ్చారు.

*మున్సిపల్ ఎన్నికల్లో పోలింగ్ కు ముందే కాంగ్రెస్ ఓటమి ఖాయమైందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, మున్సిపాలిటీలకు నిధులివ్వకుండా మోసం చేస్తున్న కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలని ప్రజలంతా డిసైడ్ అయ్యారని అన్నారు. ఇంటెలిజెన్స్, సర్వేల ద్వారా సమాచారం తెప్పించుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓటమి ఖాయమనే ఫ్రస్ట్రేషన్ తో బీజేపీపై అడ్డగోలుగా మాట్లాడుతున్నారని చెప్పారు.*



**కరీంనగర్ వెలుతురు ఫిబ్రవరి 09:** సోమవారం రోజున సాయంత్రం బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ తనను కలిసిన మీడియా ఛానళ్లతో మాట్లాడుతూ వారు అడిగిన ప్రశ్నలకు బదులిచ్చారు. "2 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు నయాపైసా ఇచ్చారా? గ్రామ పంచాయతీలకు నిధులిచ్చారా? కేంద్రం నిధులు మంజూరు చేసిందే తప్ప రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు ఇవ్వలేదు? పైగా ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను

## ఎం-ప్యానల్ మెంట్ లేకుండా అక్రిడేషన్ నోటిఫికేషన్ సాధ్యమా?

- జర్నలిస్టులపై కాంగ్రెస్ ప్రజా పాలన లో ఎందుకు ఈ చిన్నచూపు.?
- అర్హత ఉన్న అన్ని పత్రికలను వెంటనే ఎం-ప్యానల్ మెంట్ చేయాలి
- నిజమైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డ్ ఇవ్వకుంటే ఉద్యమిస్తాం: జీడిమెట్ల రవీందర్ ఎం-ప్యానల్ మెంట్ సాధన సమితి
- పెద్ద పత్రికలకు ఒక్కరోజు ఇచ్చే అడ్వటైజ్మెంట్లతో వందల్లో చిన్న పత్రికలు బాగుపడతాయి
- రిపోర్టర్ల పై సమాచార శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి కక్ష కట్టారా.?



తెలంగాణ రాష్ట్రంలో అర్హత ఉన్న పత్రికలను ఎం-ప్యానల్ మెంట్ చేయకుండానే అక్రిడేషన్‌కు అప్లై చేసుకోవాలని నోటిఫికేషన్ ఇవ్వడం అనేక అనుమానాలకు తావిస్తోంది.

**హైదరాబాద్, వెలుతురు ఫిబ్రవరి 09:** ఇది కేవలం పరిపాలనా నిర్ణయమా.? లేదా చిన్న పత్రికలు, నిజమైన రిపోర్టర్లను పక్కన పెట్టే కుట్రానా.? అనే ప్రశ్నలు తీవ్రంగా వినిపిస్తున్నాయని జర్నలిస్టు సంఘాలు, ఎం-ప్యానల్ మెంట్ సాధన సమితి ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఎన్నికల ముందు మీడియా, ముఖ్యంగా చిన్న పత్రికలు, ఫీల్డ్ రిపోర్టర్లు కాంగ్రెస్‌కు అండగా నిలిచారు. ప్రజా సమస్యలను ముందుకు తీసుకెళ్లారు. టిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. అలాంటి జర్నలిస్టులే ఇప్పుడు కాంగ్రెస్

## స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాలు సాధించాలి

- అట్టడుగు వర్గాలకు ప్రభుత్వ పథకాలు
- క్వాంటమ్ కంప్యూటర్లు ఎగుమతి చేసే స్థాయికి ఎపి
- జిల్లాస్థాయిలో కలెక్టర్లు, మంత్రులు సమన్వయంతో సాగాలి
- అధికారులు, కార్యదర్శులు, మంత్రులతో సిఎం చంద్రబాబు



## కొత్తగూడెం- సింగరేణి ప్రజలకోసం జీవో 76ను పరిష్కరిస్తాం

మాట్లాడుతూ ఇప్పటికే ఈ ఇండ్ల స్థలాల సమస్యపై గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు భూపాలపల్లి సభలో స్పష్టమైన హామీ ఇచ్చారని, కార్మిక పక్షపాతిగా నిలిచిన తమ ప్రభుత్వం వారికి న్యాయం చేస్తుందన్నారు. ఎమ్మెల్యే నుంచి ఎంపీ, మంత్రి, ముఖ్యమంత్రి వరకు అందరూ కాంగ్రెస్ ప్రతినిధులేనని, ఈ పురపాలిక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్దులను గెలిపించి అభివృద్ధి ఫలాలను అందుకోవాలన్నారు. కత్తి ఎవరికో ఇచ్చి నన్ను యుద్ధం చేయమంటే ఎలా?.. కత్తి నాచేతికి ఇచ్చి యుద్ధం చేయమంటే చేస్తా.. అలాగే ఈ ప్రాంత అభివృద్ధి కోసం కాంగ్రెస్, మిత్రపక్ష అభ్యర్దులను గెలిపించాలన్నారు. కొత్తగూడెం పరిధిలోని 60 డివిజన్లలో 58 చ్టో కాంగ్రెస్,2 చోట్ల సిపిఎం అభ్యర్థులు పోటీ చేస్తున్నారని వీరందరినీ గెలిపించాలని మంత్రి పొంగులేటి కోరారు. కొత్తగూడెం ప్రాంతంలోని రోడ్లు, డ్రైనేజీ, వంతెనల నిర్మాణం, ఎంతో కాలంగా ఇక్కడి ప్రజలను వేధిస్తున్న మంచి నీటి సమస్య తీరి 24 గంటలూ మంచినీటి సరఫరా కావాలన్నా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఇవేగాక యువతకు ఉపాధి కల్పనా కార్యక్రమాలు, ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించే బాధ్యత తీసుకుంటానని ప్రకటించారు. 11వ తేదీన పోలింగ్ జరుగునున్నందున ఈ రెండు రోజులు కార్యకర్తలు మరింత కష్టపడాలని, ఇంటింటికి తిరిగి ప్రచారం చేయాలని సూచించారు. కొత్తగూడెం నా సొంత గడ్డ- కాంగ్రెస్ అడ్డా అని చెబుతూ రంగుల రంగుల కండువాలు కప్పుకొని శీనన్న మాకు తెలుసు అంటూ వచ్చే వారిని నమ్మవద్దని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఏప్రిల్ నుంచి మరో విడత ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, అర్హులైన పేదలకు ఇంటిస్థలంతో పాటు ఇల్లు మంజూరు చేస్తామని తెలిపారు.

## సర్ ప్రక్రియను అడ్డుకోవద్దు

ఎలాంటి ప్రయత్నాలు చేయవద్దని రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టం చేసింది. ఏదైనా బెటర్‌మెంట్ చేయాల్సిన అవసరం వచ్చినట్లయితే తామే కల్పించుకుంటామని తెలిపింది. పశ్చిమబెంగాల్‌లో 'సర్' పక్రియను ఫిబ్రవరి 14 నుంచి 21వ తేదీ వరకూ మరో వారం పొడిగిస్తున్నట్టు పేర్కొంది. ఏవైనా ఆదేశాలు, స్పష్టత అవసరమైతే మేమే జారీ చేస్తాం. అంతేకానీ సర్ పక్రియను అడ్డుకోవడాన్ని మాత్రం అనుమతించం. అన్ని రాష్ట్రాలు దీన్ని అర్థం చేసుకోవాలి' అని సీజేఐ సూర్యకాంత్ స్పష్టం చేశారు. బెంగాల్‌లో ఎస్ఐఆర్ పక్రియను సవాలు చేస్తూ పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ దాఖలు చేసిన పిటిషన్‌పై కోర్టు తాజా వ్యాఖ్యలు చేసింది. సీజేఐ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీ, జస్టిస్ విపుల్ ఎం పంచోలితో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. ఎస్ఐఆర్ పక్రియలో 8,500 మంది ఆఫీసర్లు పాల్గొంటున్నట్టు విచారణ సందర్భంగా సీజేఐ పేర్కొన్నారు. ఈ పని ముందే చేసి ఉంటే తాము ఆమోదించి ఉండేవాళ్లమన్నారు. మైక్రో-అబ్జర్వర్ల స్థానంలో ఉపయోగించుకుంటున్న 8,000 మంది గ్రూప్-బి అధికారుల పేర్లు పంపడంలో ఎందుకు జాప్యం జరిగిందని బెంగాల్ ప్రభుత్వాన్ని సీజేఐ ప్రశ్నించారు. ఫిబ్రవరి 4న తాము ఆదేశాలిస్తే ఫిబ్రవరి 7వ తేదీ మధ్యాహ్నం 12 గంటల వరకూ ఎందుకు పంపించలేదని మమతాబెనర్జీని ప్రస్తావిస్తూ ప్రశ్నించారు. బెంగాల్ ప్రభుత్వం తరఫు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి తన వాదన వినిపిస్తూ, ఎన్నికల కమిషన్ ఎప్పుడూ బి-గ్రూప్ ఆఫీసర్లను అడగలేదని, అలాంటి రిక్వెస్ట్ కూడా ఎప్పుడూ చేయలేదని చెప్పారు. ఓటర్ల స్థానికతను నిరూపించుకునేందుకు ఎన్నికల కమిషన్ అవకాశం ఇవ్వడం లేదని బెంగాల్ ప్రభుత్వ న్యాయస్థానం దృష్టికి తెచ్చింది. దీంతో డాక్యుమెంట్ల వెరిఫికేషన్, ఎన్నికల తుది జాబితా గడువును మరో వారం రోజుల పాటు ఫిబ్రవరి 21 వరకూ పొడిగిస్తున్నట్టు ధర్మాసనం పేర్కొంది.

## ఫలితాలకు ముందే ఓటమిని ఒప్పుకున్న సీఎం

ఎందుకు అమలు చేయడం లేదు. ఉద్యోగుల బకాయిలు, రిటైర్డ్ ఉద్యోగులకు ఇవ్వాల్సిన బెన్ ఫిట్స్ ఎందుకు ఇవ్వడం లేదు?"అని ప్రశ్నించారు.

బీఆర్ఎస్ పై కోపంతో కాంగ్రెస్ కు ఓటేసి గెలిపిస్తే... రెండేళ్లలో కాంగ్రెస్ బండారం బయటపడిందన్నారు. ఆ పార్టీ సంగతి అర్థమైంది కాబట్టే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలని ప్రజలంతా డిసైడ్ అయ్యారని చెప్పారు. ఈ విషయం తెలిసే సీఎం ఫ్రస్ట్రేషన్ కు లోనై బీజేపీపై అడ్డగోలుగా మాట్లాడుతున్నారని వ్యాఖ్యానించారు.

ఒవైసీని తాను దేవుడిలా తలుస్తున్నట్లు సీఎం చెప్పడంపై తనదైన శైలిలో బదులిచ్చారు. ""సీఎం, ఒవైసీ మాట్లాడుతున్న స్క్రిప్ట్ ఒకటే. మొన్న ఒవైసీ కరీంనగర్ వచ్చి బండి సంజయ్ కు తన భార్య కంటే నన్నే ఎక్కువ ఇష్టపడతారని చెప్పారు. ఇయాళ సీఎం కూడా బండి సంజయ్ ఒవైసీని దేవుడిలా చూస్తారని చెప్పారు. బహుశా ఇద్దరి స్క్రిప్ట్ దారుస్సలాంలోనో లేక గాంధీభవన్ లో ప్రిపేర్ అవుతున్నట్లుంది. అందుకే ఇద్దరూ ఒక్కటే మాట్లాడుతున్నారు. నేనడుగుతున్నా... కాంగ్రెస్, ఎంఐఎం మధ్య రూ.100 డీల్ కుదిరిందా? లేదా? కాంగ్రెస్ పార్టీ తన అభ్యర్థులకు డబ్బులు ఇవ్వకుండా ఎంఐఎం అభ్యర్థులకు ఎందుకు పంపిస్తోంది? ఈ విషయంపై కాంగ్రెస్ అభ్యర్థులే కోపంగా ఉన్నారు కదా? దీనికి ఎందుకు సమాధానం చెప్పడం లేదు?" అని ప్రశ్నించారు. ఎవరు నాగుపాము? ఎవరు జెర్రిపోతే ప్రజలే నిర్ణయిస్తారని చెప్పిన బండి సంజయ్ బీఆర్ఎస్ అనే నాగుపామును ప్రజలను ఖతం చేశారని, రేపు జెర్రిపోతులాంటి కాంగ్రెస్ కు కూడా అదే గతి పట్టబోతుందని చెప్పారు.

ఫోన్ ట్యాపింగ్ విషయంలో సీఎం తన చేతగానితనాన్ని ఇతరులపై నెట్టడం అలవాటైందని ఎద్దేవా చేశారు. "సుప్రీంకోర్టులో సరైన వాదనలు విన్పించే దమ్ములేదు. సీఎంగా రేవంత్ ఉండగానే కదా ప్రభాకర్ రావు విదేశాలకు పారిపోయింది. మరి పారిపోతుంటే ఏం చేశారు? తప్పించుకోవడానికి ఇవన్నీ డ్రామాలాడుతున్నారు. సీఎంను అడుగుతున్నా... "నాకు చేతగాదు, నాకు ఆవేశం లేదు. రోషం, పౌరుషం లేదని, కేసీఆర్ కుటుంబాన్ని అరెస్ట్ చేసే దమ్ము అసలే లేదని కేంద్రానికి లేఖ రాయండి. అప్పుడు మేం ఏం చేస్తారో మీరే చూస్తారు."అని బదులిచ్చారు.

## మధిరను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతా

రూపొందిస్తున్నా మని తెలిపారు. మధిరకు కావాల్సింది రాజకీయాలు కాదని, కేవలం అభివృద్ధి మాత్రమేనని భట్టి విక్రమార్క ఉద్ఘాటించారు. ఖమ్మం జిల్లాలోని మధిర మున్సిపాలిటీలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా భట్టి విక్రమార్క భారీ రోడ్ షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మధిర పట్టణ అభివృద్ధిపై కీలక వ్యాఖ్యలు చేశారు. గత 10 సంవత్సరాలుగా మధిర మున్సిపాలిటీలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదన్నారు. ప్రజల ఆశీస్సులు, సహకారంతో మధిర మున్సిపాలిటీలోని అన్ని వార్డులను కైవసం చేసుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అభ్యర్థుల గెలుపు రాజకీయాల కోసం కాదని.. అభివృద్ధి కోసమే అని చెప్పారు. అన్ని వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్-టీడీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. డబ్బు ప్రధానం కాదని.. అభివృద్ధే ప్రధానమని, వ్యక్తులకన్నా వ్యవస్థలే ముఖ్యమని డిప్యూటీ సీఎం వివరించారు. మధిర మున్సిపాలిటీని రాష్ట్రానికి మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని ఆయన హామీ ఇచ్చారు. ఏ అవసరం ఉన్నా ప్రజలందరికీ అండగా నిలుస్తానని చెప్పారు. విజ్ఞులైన ప్రతి ఒక్కరూ మధిర అభివృద్ధిపై తమ ఆలోచనలు పంచుకోవాలని కోరారు. మహిళలను వడ్డీలేని రుణాలతో స్వయం ఉపాధి వ్యాపారస్తులుగా తీర్చిదిద్దుతామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సమక్షంలో మూడవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ

**రంగారెడ్డి ఫిబ్రవరి9 వెలుతురు:**



మూడవ ర్యాండమైజేషన్ ప్రక్రియ సాధారణ పరిశీలకులు మాయాంక మిట్టల్, జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సమక్షంలో పూర్తి సోమవారం నేతృత్వంలో జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ సిబ్బంది మూడవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను సాధారణ పరిశీలకులు మాయాంక మిట్టల్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, సమక్షంలో నిర్వహించారు. ఎన్నికలు నిర్వహించవలసి ఉన్న ఆరు మున్సిపాలిటీలకు సంబంధించి ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు, కౌంటింగ్ సిబ్బందికి, మైక్రో అబ్జర్వర్స్ మూడవ ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. ఎవరైనా ఎన్నికల విధులకు గైర్హాజరు అయినట్లయితే ఎన్నికల నిబంధనలను అనుసరించి కఠిన చర్యలు తీసుకోబడుతాయని అని కలెక్టర్ హెచ్చరించారు. ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియలో డీపీఓ సురేష్ మోహన్, జీఎం డి.ఐ.సి. శ్రీలక్ష్మి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రెండేళ్ల అభివృద్ధిని చూసి ఓటేయండి

చట్టాలకు బీఆర్ఎస్ బేషరతుగా మద్దతు తెలిపిందని ఆయన గుర్తు చేశారు. అంతేకాకుండా, నోట్ల రద్దు సమయంలో కేసీఆర్ అసెంబ్లీని ప్రత్యేకంగా ఏర్పాటు చేసి మరీ ప్రధాని మోదీని అభినందించిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. మోదీ ప్రేమలో అమరత్వం పొందుతానని గతంలో కేసీఆర్ చెప్పలేదా అని ఆయన ఎద్దేవా చేశారు. పిల్లి కళ్లు మూసుకొని పాలు తాగినట్లుగా వీరిద్దరి మధ్య ఉన్న అనుబంధం బయటపడదని అనుకుంటున్నారని, కానీ బీఆర్ఎస్ , బీజేపీ మధ్య పక్కాగా 'క్విడ్ ప్రో కో' ఒప్పందం నడుస్తోందని ఆయన ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి అక్రమాలపై కేంద్ర దర్యాప్తు సంస్థలు ఎందుకు మౌనంగా ఉన్నాయని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. అత్యంత ఖరీదైన ఫార్ములా-ఈ కారు రేస్ అక్రమాలకు సంబంధించిన ఫైల్స్ ఈడీ వద్ద ఉన్నా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని నిలదీశారు. అలాగే, కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన భారీ అవినీతిపై సీబీఐకి ఫిర్యాదు చేసినా కేంద్రం ఉదాసీనంగా వ్యవహరించడం వెనుక ఉన్న మర్మమేమిటని అడిగారు. బీఆర్ఎస్ నాయకులను కాపాడేందుకే బీజేపీ ఈ కేసులను అటకెక్కించిందని రేవంత్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. తెలంగాణ ప్రజల హక్కుల కోసం తన ప్రభుత్వం పోరాటం కొనసాగిస్తుందని, కేంద్రం నుంచి రావాల్సిన ప్రతి పైసాను సాధించుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో త్రిముఖ పోరు నెలకొందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భవిష్యత్తును ఆలోచించుకొని ఓటు వేయాలని ప్రజలను కోరారు. 12 ఏళ్లుగా కేంద్రంలో ఉన్న భాజపా.. తెలంగాణకు ఏమైనా ప్రాజెక్టులు మంజూరు చేసిందా? అని ప్రశ్నించారు.పాలమూరు-రంగారెడ్డిని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటిస్తామని ప్రధాని మోదీనే స్వయంగా హామీ ఇచ్చారు. వాటి గురించి చెప్పట్లేదు.. కానీ, మోదీని చూసి ఓటేయాలని భాజపా నేతలు అడుగుతున్నారు. వరదల్లో నీటమునిగిన వస్తువులన్నీ కేంద్రం నుంచి నిధులు తెచ్చి తిరిగిస్తామని గత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బండి సంజయ్ హామీ ఇచ్చారు. ఆ హామీని నమ్మి ఆ పార్టీకి చెందిన 50 మందిని కార్పొరేటర్లుగా గెలిపించారు. ఎన్నికలయ్యాక అడిగితే.. వస్తువులకు బీమా ఉంటుందని బండి సంజయ్ మాటమార్చారు. తెలంగాణకు రూ.లక్షల కోట్లు ఇచ్చామని భాజపా నేతలు చెబుతున్నారు. దీనిపై సీఎస్‌ను వివరణ అడిగితే.. మనం రూపాయి చెల్లిస్తే.. కేంద్రం 42 పైసలు ఇస్తోందని చెప్పారు. కేంద్రానికి వచ్చే పన్నుల్లో దక్షిణాది రాష్ట్రాలే 40 శాతానికి పైగా చెల్లిస్తున్నాయి. తెలంగాణకు వచ్చిన ఐటీఐఆర్ ప్రాజెక్టును రద్దు చేశారు. హైదరాబాద్‌కు వచ్చిన సెమీకండక్టర్ ప్రాజెక్టును మోదీ ఒత్తిడి చేసి.. ఏపీకి తరలించారు. ఇప్పుడు మోదీని చూసి ఓటేయాలని భాజపా నేతలు అడుగుతున్నారు. అసలు మున్సిపల్ ఎన్నికలకు మోదీకి ఏం సంబంధం? భాజపా నేతలకు దేవుడు అసదుద్దీన్ ఒవైసీ. ఆయన పేరు లేకుండా ఆ నేతల ప్రచారం ఉండదు. మత రాజకీయాల ద్వారా భాజపా రాజకీయ మనుగడ సాగిస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇకపోతే తెలంగాణ కోరిన మూసీ రివర్ ఫ్రంట్, ట్రిపుల్ ఆర్, మెట్రో విస్తరణ వంటి పథకాలపై ఎలాంటి కదలిక లేదన్నారు. అయితే తెలంగాణ అభివృద్ధికి తాము రెండేళ్లలో అనేక పనులు చేపట్టామని అన్నారు.

# ముగిసిన మున్సిపల్ ఎన్నికల ప్రచారపర్వం

**హైదరాబాద్,ఫిబ్రవరి9 వెలుతురు:**
తెలంగాణ రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రచార పర్వం ముగిసింది. చివరిరోజు ఉధృతంగా ప్రచారం సాగింది. కాంగ్రెస్ నుంచి మంత్రులు తమ ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. బిజెపి, బిఆర్ఎస్ నేతలు కూడా ప్రచారంలో దూసుకుపోయారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 116 మున్సిపాలిటీలు , 7 మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో ఎన్నికల ప్రచారానికి తెరపడింది. అధికార , ప్రతిపక్ష పార్టీలు తమ సత్తా నిరూపించుకునేందుకు ఈ ఎన్నికలను సెమీ ఫైనల్స్‌గా భావిస్తున్నాయి. అగ్రనేతల పర్యటనలు, రోడ్ షోలు, ఇంటింటి ప్రచారంతో ఇన్నాళ్లూ మార్మోగిన వీధులన్నీ ఇప్పుడు నిశ్శబ్దంగా మారాయి. ఫిబ్రవరి 11న జరగనున్న పోలింగ్‌లో ఓటర్లు ఎవరికి పట్టం కడతారనేది
ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఈ ఎన్నికల్లో ఓటర్ల బలం గణనీయంగా ఉంది. మొత్తం 123 పట్టణ స్థానిక సంస్థల పరిధిలో 2,996 వార్డులు, డివిజన్లకు ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించు కోవడానికి మొత్తం 52,43,023 మంది ఓటర్లు సిద్ధంగా ఉన్నారు. ఇందులో పురుష ఓటర్ల సంఖ్య 25,62,639 కాగా, 26,80,014 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. పురుషుల కంటే మహిళా ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉండటం ఈ ఎన్నికల్లో కీలక పరిణామంగా కనిపిస్తోంది. వీరితో పాటు మరో 640 మంది ఇతర ఓటర్లు కూడా తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం పటిష్టమైన ఏర్పాట్లు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 8,195 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. బ్యాలెట్ పద్ధతిలో జరిగే ఈ ఎన్నికల కోసం 16,031 బ్యాలెట్ బాక్స్‌లను సిద్ధం చేశారు. పోలింగ్ పక్రియను పర్యవేక్షించేందుకు 1,379 మంది రిటర్నింగ్ ఆఫీసర్లు (ఖీక్ష), 1,547 మంది సహాయ రిటర్నింగ్ ఆఫీసర్లను నియమించారు. క్షేత్రస్థాయిలో 9,560 మంది ప్రిసైడింగ్ ఆఫీసర్లు (ఖక్ష), 31,428 మంది ఇతర సిబ్బంది విధుల్లో పాల్గొంటున్నారు. ఎన్నికల అనంతరం బ్యాలెట్ బాక్స్‌లను భద్రపరచడానికి 137 స్టాం÷-రగ్ రూమ్‌లు, ఫలితాల లెక్కింపు కోసం 136 కౌంటింగ్ కేంద్రాలను సిద్ధం చేశారు.ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రభుత్వం భారీ భద్రతను ఏర్పాటు చేసింది. సుమారు 25,000 మంది పోలీసు సిబ్బందితో రాష్ట్రవ్యాప్తంగా నిఘా పెంచారు. ముఖ్యంగా సమస్యాత్మక ప్రాంతాలుగా గుర్తించిన పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరించారు. ఎన్నికల పక్రియలో పూర్తి పారదర్శకతను పాటించేందుకు ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద వెబ్ కాస్టింగ్ సదుపాయాన్ని కల్పించారు. దీని ద్వారా ఎన్నికల సంఘం అధికారులు నేరుగా పోలింగ్ సరళిని పర్యవేక్షించవచ్చు. మొత్తం 12,993 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్న ఈ ఎన్నికల్లో గెలుపు ఎవరిని వరిస్తుందో చూడాలి. ఫిబ్రవరి 11న పోలింగ్ ముగిసిన తర్వాత, ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటిస్తారు. ఆ తర్వాత ఫిబ్రవరి 14న మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్లతో పాటు మున్సిపల్ చైర్మన్ , డిప్యూటీ చైర్మన్ల ఎన్నిక పక్రియ జరుగుతుంది. చివరగా ఫిబ్రవరి 16న కొత్తగా ఎన్నికైన వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం, ప్రత్యేక సమావేశంతో ఈ ఎన్నికల పక్రియ పూర్తి కానుంది.

# మున్సిపల్ ప్రచారంలో చెమటోడ్చిన నేతలు

మాజీ ప్రజాప్రతినిధులు సైతం ప్రచారంలో
బిజీగా గడిపారు. సోమవారం సాయంత్రం ప్రచారం ముగియనుండడంతో ప్రచారాన్ని ఉరుకులు పెట్టించారు. ఆయాచోట్ల కాంగ్రెస్ , బిజెపి, బిఆర్ఎస్ నేతలు తమ నియోజకవర్గాల పరిధిలోని మున్సపల్ కేంద్రాల్లో ప్రతిష్మాత్మక ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. అభ్యర్థులు పట్టణ ఓటర్లను ప్రసన్నం చేసుకొనేందుకు తమదైన శైలిలో ప్రచారం చేపట్టారు. మరోవైపు అమలుకాని కాంగ్రెస్ హామీలను ఎండగడుతూ బిఆర్ఎస్ నేతలు ముందుకు సాగారు. అన్ని పార్టీల వాళ్లు ర్యాలీలతో హోరెత్తించారు..గడపగడపకూ తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. ముఖ్యంగా మహిళలకు బొట్టుపెట్టి తమ పార్టీ విధానాలను వివరిస్తూ ఓట్లు అడగడం విశేషం. బిఆర్ఎస్ అగ్రనేతలైన కేటీఆర్, హరీశ్‌రావు ప్రచారపర్వాన్ని తమ భుజాన వేసుకున్నారు. కారుకు ఓటేసి మోసపూరిత కాంగ్రెస్‌ను తరిమికొట్టాలని పిలుపునిస్తూ ముందుకుసాగారు. సిఎం రేవంత్ సహా మంత్రులు పలు చోట్ల ప్రచారంలో కనిపించారు. బిజెపిలో ఇద్దరు కేంద్రమంత్రులు బండి సంజయ్, కిష్ రెడ్డి, అధ్యక్షుడు రాంచంద్రరావు సహా ఎంపిలు, ఎమ్మెల్యేలు ప్రచారం చేపట్టారు. గతంలో ఎప్పుడూ లేనంతగా బిజెపి కూడా ప్రచారంలో దూకుడు ప్రదర్శించింది. బల్దియాల్లో జరిగిన ప్రచార సభల్లో పాల్గొన్నారు. కార్నర్ మీటింగ్‌లు నిర్వహించి ఓటర్లతో మమేకమయ్యారు. మహిళలు, యువతతో ముచ్చటించి సమస్యలను తెలుసుకున్నారు. ప్రచార ర్యాలీల్లో పాల్గొని క్యాడర్‌లో జోష్ నింపారు. అన్ని పార్టీలు మున్సిపాలిటీల వారీగా ఇన్‌చార్జిలను నియమించి పక్కా ప్రణాళికతో క్యాంపెయిన్‌ను హోరెత్తించారు. ÷ూష్ట్రవ్యాప్తంగా సీఎం రేవంత్‌రెడ్డి నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల సభలకు జనం నుంచి మంచి స్పందన కనిపించింది. ఇప్పటికే అన్ని ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్ సహా బీజేపీ, కాంగ్రెస్ అగ్రనేతలు తమ అభ్యర్థుల తరఫున జోరుగా ప్రచారం చేపట్టారు. సోమవారం పలు జిల్లాల్లోని బల్దియాల్లో సుడిగాలి పర్యటనలు చేశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా కాంగ్రెస్ నుంచి సీఎం రేవంత్‌రెడ్డి పలు జిల్లాల్లోని మున్సిపాలిటీలను చుట్టేశారు. అలాగే మెజార్టీ మంత్రులు తమ నియోజకవర్గాల పరిధిలోని బల్దియాల్లోనే మకాంవేసి ఓట్లు అభ్యర్థించారు. పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ సైతం పలు మున్సిపాలిటీల్లో ప్రచారం సాగించారు. మున్సిపల్ ప్రచారపర్వంలో బీజేపీ కూడా ముందంజలో ఉంది.ఆ పార్టీ అభ్యర్థుల తరఫున కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్‌రెడ్డి విస్తృతంగా ప్రచారం చేశారు. ఆ పార్టీ ఎంపీలు అర్వింద్, ఈటల రాజేందర్, రఘునందన్‌రావు, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, డీకే అరుణ తమ నియోజకవర్గాల పరిధిలోని మున్సిపాలిటీలను చుట్టేశారు. సంకల్ప యాత్రల పేరిట ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్, పార్టీ మహామహులు ప్రచారం సాగించారు.

# ఎం-ప్యానల్ మెంట్ లేకుండా అక్రిడేషన్ నోటిఫికేషన్ సాధ్యమా?

ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనగదొక్కబడుతున్నారా.? అంటే కాంగ్రెస్ ప్రభుత్వం రిపోర్టర్లను పూర్తిగా పక్కన పెట్టేయడం జరుగుతుందన్నారు.

### ఎం-ప్యానల్ మెంట్ లేకుండా అక్రిడేషన్ అంటే ఎవరికీ లాభం.?

ఎం-ప్యానల్ మెంట్ అనేది కేవలం ఒక అధికారిక ప్రక్రియ కాదు. పత్రిక నిజమైనదా.? క్రమం తప్పకుండా ప్రచురణ జరుగుతుందా.? ఫీల్డ్‌లో పని చేసే రిపోర్టర్లు ఉన్నారా.? ప్రజా సమస్యలపై కథనాలు వస్తున్నాయా.? ఈ విషయాలన్నిటిని డిపిఆర్వోలు ఐ అండ్ పి ఆర్ పర్యవేక్షించాలి. కానీ వాళ్ళ పర్యవేక్షణ ఎక్కడ.? జిల్లా డిపిఆర్ఓ ల వద్ద జిల్లాలో పనిచేసే రిపోర్టర్ల సమాచారం ఉందా.? ఎం పానెల్ చేయకుండా అక్రిడేషన్ ఇస్తే పేపర్ మీద మాత్రమే ఉన్న పత్రికలు, అధికార పార్టీకి అనుకూలంగా పనిచేసే బినామీ మీడియా సంస్థలకే దారితీయదా.? దీని వల్ల నిజంగా రోడ్డెక్కి వార్తలు తెచ్చే గ్రౌండ్ రిపోర్టర్లు తీవ్రంగా నష్టపోతారు. ఈ విషయం సమాచార శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ఎందుకు గుర్తించడం లేదు.

### చిన్న పత్రికలు అంటే సీఎం రేవంత్ రెడ్డికి గిట్టదా.?

గత కెసిఆర్ ప్రభుత్వంలో చిన్న పత్రికలకు తీవ్ర అన్యాయం జరిగిందని ప్రతిపక్షంలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలుమార్లు మీడియా ముఖంగా ప్రశ్నించారు. ప్రస్తుతం రేవంత్ సర్కార్ అధికారంలో ఉంది మరి చిన్న పత్రికలకు మీడియాకు ఎందుకు అన్యాయం చేస్తున్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చెప్పిన మాటలు అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరిచిపోయారా.? పెద్ద పత్రికలకు ఒక్కరోజు ఇచ్చే అడ్వర్టైజ్మెంట్ ఖర్చులలో దాదాపు చిన్న పత్రికలు అన్ని బతికి బట్ట కడతాయి. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి ఎందుకు అర్థం చేసుకోవడం లేదు అధికారంలోనికి రావడానికి చిన్న పత్రికల సహాయం కావాలి వచ్చిన తర్వాత తొక్కి వేయాలి ఇదేనా.? ఈ నిర్ణయంతో ఒక ప్రశ్న స్పష్టంగా వినిపిస్తోంది, "చిన్న పత్రికలు అంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గిట్టదు అని" పెద్ద పత్రికలకు కోట్ల రూపాయల ప్రకటనలు, చిన్న పత్రికలకు మాత్రం ఎం-ప్యానల్ మెంట్ లేదు. భరోసా లేదు. గుర్తింపు లేదు, ఇదేనా ప్రజా పాలన.? ఇదేనా కాంగ్రెస్ ప్రభుత్వం మీడియాకు ఇచ్చిన గౌరవం.? జర్నలిస్టులతోనే అధికారంలోకి వచ్చి, మీడియా స్వేచ్ఛ గురించి మాట్లాడిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఈరోజు అదే మీడియాను నియంత్రించే ప్రయత్నం చేస్తోందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### నచ్చినవారికి అక్రిడేషన్, ప్రశ్నించేవారికి నిరాకరణ..

జర్నలిస్టుల విషయంలో సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నిర్ణయాలు ప్రజాస్వామ్యానికి ప్రమాదకర సంకేతం కాదా.? మొదటగా అర్హత ఉన్న చిన్న పత్రికలకు ఎం-ప్యానల్ మెంట్ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్న పట్టించుకోకపోవడం బాధాకరంగా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ముందుగా అర్హత ఉన్న పత్రికలను వెంటనే ఎం-ప్యానల్ చేయాలి. ఆ తర్వాతే అక్రిడేషన్ ప్రక్రియ చేపట్టాలి.చిన్న పత్రికలు, నిజమైన రిపోర్టర్లకు న్యాయం చేయాలి. లేకపోతే ఇది మీడియాపై దాడిగా, స్వేచ్ఛను హరించే చర్యగా చరిత్రలో మిగిలిపోతుందని ఎం-ప్యానల్ మెంట్ సాధన సమితి పేర్కొంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జర్నలిస్టులను చిన్నచూపు చూడడం ద్వారా కాదు వారికి గౌరవం ఇవ్వడం ద్వారా మాత్రమే ప్రభుత్వం బలపడుతుందని ఎం- ప్యానల్ మెంట్ సాధన సమితి సూచించింది.

## ఎన్నికల్లో సమన్వయంతో ముందుకు సాగాలి

**- ప్రతి ఒక్కరూ ఓటేసాలా చూసుకోవాలి**

**- పార్టీ నేతలకు సిఎం రేవంత్ దిశానిర్దేశం**

**హైదరాబాద్,ఫిబ్రవరి9 వెలుతురు:**
మున్సిపల్ ఎన్నికల్లో నేతలు సమన్వయంతో ముందుకెళ్లాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఎన్నికల ప్రచారం, ఇతర అంశాలపై కాంగ్రెస్ ముఖ్యనేతలు, మంత్రులతో సీఎం జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, డీసీసీ అధ్యక్షులు పాల్గొన్నారు. పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా పార్టీ స్థితిగతులపై సీఎం రేవంత్ ఆరా తీశారు. బలహీనంగా ఉన్న మున్సిపాలిటీల్లో పోలింగ్ వ్యూహంపై చర్చించారు. స్థానిక నేతల నేతృత్వంలో పోల్ మేనేజ్‌మెంట్ జరిగేలా చూడాలని మంత్రులకు సూచించారు. ప్రతి ఓటరూ పోలింగ్ కేంద్రానికి వచ్చేలా చూడాలన్నారు. ఇవాళ, రేపు ఓటర్లకు నేతలు అందుబాటులో ఉండాలని రేవంత్‌రెడ్డి దిశానిర్దేశర చేశారు. ప్రతి ఓటరు బూత్ దగ్గరకు చేరుకునేలా చూడాలన్నారు. ఏమరుపాటు పనికిరాదన్నారు. ప్రతి ఒక్కరూ ఓటేసాల చూడాలన్నారు.



## తెలంగాణ రాష్ట్రంలో రేపు జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధిస్తుంది

**- రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రసన్న కుమార్ శర్మ**



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 09:** తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధిస్తుందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రసన్న కుమార్ శర్మ తెలిపారు. ఆయన విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజాపాలన సాగుతోందని, రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మరియు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ గారి నాయకత్వాన్ని బలపరుస్తూ ప్రజలు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో విస్తృతంగా పాల్గొంటున్నారని చెప్పారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పూర్తి మద్దతు తెలుపుతున్నారని, ఫలితంగా అత్యధిక మున్సిపాలిటీలు మరియు కార్పొరేషన్లు కాంగ్రెస్ పార్టీ ఆధీనంలోకి వస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఉపాధి, విద్య, ఉద్యోగాలు, గృహ నిర్మాణం, పెన్షన్లు, మహాలక్ష్మి పథకం వంటి సంక్షేమ కార్యక్రమాలు విజయవంతంగా అమలవుతున్నాయని, తెలంగాణ రాష్ట్రాన్ని ఐటీ హబ్‌గా మాత్రమే కాకుండా దేశంలో అగ్రగామి అభివృద్ధి రాష్ట్రంగా నిలిపేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనతో పాటు కేంద్రంలో బీజేపీ పాలనపై ప్రజలు విసిగిపోయారని, బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు గణనీయమైన సహాయం చేయలేదని ఆయన విమర్శించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలతో పాటు మండల ప్రజా పరిషత్, జిల్లా ప్రజా పరిషత్ మరియు మేయర్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ అఖండ విజయాన్ని సాధిస్తుందని ఆయన పేర్కొన్నారు. చివరగా, రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి కాంగ్రెస్ పార్టీని మరింత బలపరచాలని శ్రీ ప్రసన్న కుమార్ శర్మ విజ్ఞప్తి చేశారు

## హోలీ పండుగపై చంద్రగ్రహణం ప్రభావం..!



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 09:** హోలీ 2026 తేదీపై దేశవ్యాప్తంగా గందరగోళం నెలకొంది. దీనికి ప్రధాన కారణం మార్చి 3న చంద్రగ్రహణం కారణంగా, కామ దహనం, హోలీ తేదీల విషయంలో భిన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. చంద్రగ్రహణం మరియు సూతక కాలం కారణంగా మార్చి 3న రంగుల పండుగ నిర్వహించడం శాస్త్రపరంగా సముచితం కాదని పండితులు చెబుతున్నారు. అందుకే దేశవ్యాప్తంగా మార్చి 4, 2026 (చైత్ర కృష్ణ పక్ష ప్రతిపద)న హోలీ జరుపుకోవాలని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ప్రభుత్వం ఇంకా ఏలాంటి నిర్ణయం తీసుకోలేదు.

## సీఎం రేవంత్ రెడ్డిపై దూషణలు ప్రజాస్వామ్య విరుద్ధం

**- డా. రేఖ బోయలపల్లి ఉపాధ్యక్షురాలు, తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్**




**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 09:** గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డిపై నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ చేసిన వ్యాఖ్యలు అత్యంత అసభ్యకరమైనవని తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు డా. రేఖ బోయలపల్లి తీవ్రంగా ఖండించారు. బీజేపీ అనుసరిస్తున్న విష రాజకీయ సంస్కృతికి ఇవి ప్రత్యక్ష నిదర్శనమని ఆమె మండిపడ్డారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై మాట్లాడలేని బీజేపీ నేతలు వ్యక్తిత్వ హననాన్ని రాజకీయ ఆయుధంగా మార్చుకున్నారని విమర్శించారు. "రాజ్యాంగ పదవిలో ఉన్న ముఖ్యమంత్రిపై దిగజారుడు భాష వాడటం తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని అవమానించడమే. ఇది కేవలం వ్యక్తిపై దాడి కాదు ప్రజాస్వామ్యంపై దాడి," అని డా. రేఖ స్పష్టం చేశారు. ఇలాంటి దూషణ రాజకీయాలకు తెలంగాణ సమాజం తగిన గుణపాఠం చెబుతుందని హెచ్చరించారు. అదే విధంగా, అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మ ఎంపీ గౌరవ్ గోగోయ్‌పై చేసిన వ్యాఖ్యలు కూడా బాధ్యతారాహిత్యానికి పరాకాష్ట అని ఆమె పేర్కొన్నారు. నిరుద్యోగం, ధరల పెరుగుదల, ఆర్థిక సంక్షోభం వంటి అసలు సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకే బీజేపీ ద్వేష రాజకీయాలను రెచ్చగొడుతోందని ఆరోపించారు. హిమంత బిశ్వ శర్మ తక్షణం బహిరంగ క్షమాపణ చెప్పాలని, ద్వేష ప్రసంగాలపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని డా. రేఖ డిమాండ్ చేశారు. "తెలంగాణలో విష రాజకీయాలకు చోటు లేదు. గౌరవభరితమైన ప్రజాస్వామ్యమే మా మార్గం" అని ఆమె తేల్చి చెప్పారు.


## చిన్నజీయర్ వ్యాఖ్యలపై దుమారం

**వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్**

**పీ. ప్రసన్నకుమార్ శర్మ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి**



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 09:** చిన్నజీయర్ వ్యాఖ్యలపై దుమారం వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్, సనాతన ధర్మ పరిరక్షణ పేరుతో కొందరు వ్యక్తులు వైష్ణవశైవ సంప్రదాయాల మధ్య అనవసర విభేదాలను సృష్టిస్తూ భక్తుల భావోద్వేగాలతో ఆటలాడటం అత్యంత దురదృష్టకరమని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పీ.ప్రసన్నకుమార్ శర్మ తీవ్రంగా ఆక్షేపించారు. సనాతన సంప్రదాయాలను కాపాడే పీఠాధిపతులు, ఆధ్యాత్మిక గురువులు మరియు పురాతన ఆచారాలపై అసంబద్ధ వ్యాఖ్యలు చేయడం ద్వారా భక్తుల మధ్య విభేదాలను పెంచడం సమాజానికి హానికరమని ఆయన పేర్కొన్నారు. ధర్మం పేరుతో వ్యక్తిగత ప్రాచుర్యం, ఆర్థిక ప్రయోజనాలు మరియు రాజకీయ అనుబంధాలను పెంచుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయనే అనుమానాలపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. ఆశ్రమాల కార్యకలాపాలు, ఆర్థిక లావాదేవీలు మరియు భక్తుల నమ్మకాన్ని దెబ్బతీసే అంశాలపై పూర్తి స్థాయి దర్యాప్తు జరిపించి అవసరమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి లేఖ ద్వారా విజ్ఞప్తి చేసినట్లు ఆయన తెలిపారు. భక్తుల మధ్య ఐక్యతను దెబ్బతీసే చర్యలను ప్రభుత్వం కఠినంగా అరికట్టాలని ఆయన కోరారు.


శంకరాచార్యులవారు శుద్ధ వైష్ణవుడు

## ఎన్నికలు జరిగే అన్ని మున్సిపాలిటీలలో

# కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం




**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 9:** ఎన్నికలు జరిగే మున్సిపల్ కార్పోరేషన్లలో అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని, ఎన్నికలు జరిగే అన్ని మున్సిపాలిటీలలో కాంగ్రెస్ జెండా ఎగరాలని అందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ పిలుపునిచ్చారు. సోమవారం నాడు పత్రికా సమావేశంలో మాట్లాడుతూ. రెండున్నర సంవత్సరాల నుండి ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న కొంతమంది కళ్ళు ఉంది చూడలేని కబోదులకు కనిపించడం లేదని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హయాంలో చేసిన అభివృద్ధి లిస్టు చేంతాడంత ఉందని అన్నారు. రెండు సంవత్సరాలలో 70 వేల ఉద్యోగాలు కల్పించడం, హాస్టల్ గురుకుల విద్యార్థుల మెస్ చార్జీలు 40% పెంచడం కాస్మోటిక్ చార్జీలలో 200% పెంచడం లాంటివి కాకుండా 25వేల కోట్లతో 100 ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మాణం కొనసాగుతుందని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి విద్యార్థులకు అల్పాహారం అందించాలని ముఖ్యమంత్రి సంకల్పంగా తీసుకున్నారని 25.3 లక్షలమంది రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని తొమ్మిది రోజుల్లో 9000 కోట్లు రైతు భరోసా నిధులు ప్రభుత్వం ఇచ్చిందని వ్యవసాయ రంగానికి1.15 లక్షల కోట్లు ఖర్చు చేశారని వ్యవసాయాన్ని పండుగ చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తరువాత మహిళల చేతిలో 27 వేల కోట్లు నిధులు పెట్టిన ఘనత కూడా కాంగ్రెస్ దేనిని ప్రస్తుతం మహిళలకు పెట్రోల్ బంకులు నిర్వహించుకునే సదవకాశాన్ని కల్పించిన ఘనత కూడా కాంగ్రెస్ కే దక్కుతుందని నూతి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. రాష్ట్రంలో మున్సిపాలిటీల అభివృద్ధి కోసం 17,442 కోట్లు ఖర్చు చేశామని భారత రాష్ట్ర సమితికి, భారతీయ జనతా పార్టీకి ఓట్లు వేస్తే చెత్తబుట్టలో వేసినట్లేనని అభివృద్ధి సంక్షేమం అందిస్తున్న కాంగ్రెస్ కు పట్టం కట్టాలని అభిప్రాయానికి ఓటర్లు వచ్చారని, ఆదిలాబాద్ నుండి గద్వాల, పరిగి నుంచి కోదాడ వరకు కాంగ్రెస్ ను గెలిచి తీరుతుందని స్పష్టత ఓటర్లలో ఉంది అన్నారు. ఒక పది సంవత్సరాలు కుటుంబ పాలనలో నలిగిన ప్రజలు ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో ప్రజాపాలన నడుస్తుందన్న దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రజలు ఉన్నారని గత ప్రభుత్వ హయాంలో అర్హులకు రేషన్ కార్డులు అందలేదని అర్హులైన కుటుంబ సభ్యులకు రేషన్ కార్డులో నమోదు చేసే అవకాశం కూడా ఉండేది కాదని గత ప్రభుత్వం ఏడాదికి 12,000 కోట్లు ఖర్చు చేసి 2.8 కోట్ల మందికి దొడ్డు బియ్యం ఇచ్చే వారని ఆ దొడ్డు బియ్యం తినలేక 90 శాతం మంది లబ్ధిదారులు కిలో ఐదు రూపాయల చొప్పున విక్రయించే వారని దీనితో దొడ్డు బియ్యం పక్కదోవ పట్టి రైస్ మిల్లులకు, బీర్ల కంపెనీలకు, పౌల్ట్రీ ఫాంలకు వెళ్లిపోయేవని తెలిపారు. గత ప్రభుత్వం ఇలాంటి అక్రమ వ్యాపారాలకు తెగబడిందని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఉచిత బియ్యం పక్కదోవ పట్టవద్దన్న ఉద్దేశంతో సన్నబియ్యం ఇస్తున్నట్లు తెలిపారు. సన్న బియ్యం అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని దేశంలో 29 రాష్ట్రాలలో ఎక్కడా సన్న బియ్యం ఇస్తున్న దాఖలాలు లేవని అన్నారు 13,600 కోట్లతో 3.15 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నట్లు పార్టీలతో ప్రమేయం లేకుండా అర్హులైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డు అందించామని పార్టీలతో ప్రమేయం లేకుండా ప్రతి పేదవాడికి రేషన్ కార్డు అందించే బాధ్యత మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి 100% శాతం తన భుజస్కందాలపై వేసుకుని విజయవంతం చేశారని అన్నారు. అంతేకాకుండా రైతులకు బోనస్ ఇవ్వడం, సన్నధాన్యం కొనుగోలు చేస్తూ రైతులకు ఎక్కడ కష్టం కలగకుండా ప్రజా పాలన సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అన్ని మున్సిపాలిటీలలో, గెలిపించి రాష్ట్ర ముఖ్యమంత్రి కే కానుకగా అందజేయాలని నూతి శ్రీకాంత్ గౌడ్ కోరారు.

***దేశంలో కులగణన చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్***

దేశంలోనే మొట్టమొదటిసారి కులగణన చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని, తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకొని కేంద్ర ప్రభుత్వం కూడా తలవంచి కుల గణన చేపట్టబోతుందని, ఎస్సీ బిడ్డల జీవితకాల కోరిక అయినా ఏ.బి.సి.డి ల వర్గీకరణ చేసి చూపించామని 13వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి సన్న బియ్యం ఇస్తున్న ప్రభుత్వం ఏకైక తెలంగాణ ప్రభుత్వమేనని రాష్ట్రంలో ప్రజల సంతోషాన్ని ప్రతిపక్ష నాయకులు ఓర్వ లేకపోతున్నారని అక్కసుతో, అసూయతో, అసత్యాలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. కంటోన్మెంట్, జూబ్లీహిల్స్, ఉప ఎన్నికలలో పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ పని అయిపోయింది అని ప్రచారం చేశారని కానీ ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించారని ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లో కూడా వారు "కారు" కూతలు కూస్తున్నారని మునిసిపల్ ఎన్నికల్లో 100కు 100% కాంగ్రెస్ పార్టీ గెలవబోతుందని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యంగా తాను ఇన్చార్జిగా ఉన్న హుజూర్ నగర్ ప్రాంతం మున్సిపల్ చైర్మన్ స్థానాన్ని దక్కించుకోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం పని చేసే ప్రభుత్వమని గత ప్రభుత్వం చేసిన నిర్వాకంతోనే 10 ఏళ్ల రాష్ట్రం ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అయ్యిందని ప్రజాపాలన ప్రభుత్వంలో రైతాంగం పేద ప్రజలు నిరుద్యోగులు సంతోషంగా ఉంటే బిఆర్ఎస్ నాయకులు ఓర్వలేక పోతున్నారని ఎవరు ఎన్ని విమర్శలు చేసిన కాంగ్రెస్ పార్టీ అదరదు, బెదరదు, అన్నారు, కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధిలో సహకరించక పోయిన తల తాకట్టు పెట్టి అయినా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తున్న ఘనత మా ముఖ్యమంత్రి కే దక్కుతుందని అందుకే ప్రజలంతా విజ్ఞతతో ఆలోచించి "హస్తాని"కి సమస్త సహకారం అందించాలని నూతి శ్రీకాంత్ గౌడ్ కోరారు.

## ముగిసిన పీఐబీ హైదరాబాద్ మీడియా ప్రతినిధుల బృందం అయిదు రోజుల ఒడిశా పర్యటన

**- ఒడిశా అభివృద్ధి పథకాలను పరిశీలించిన మీడియా బృందం**

**- గవర్నర్‌తో భేటీ అయిన మీడియా ప్రతినిధులు**







**హైదరాబాద్, వెలుతురు 2026 ఫిబ్రవరి 09:** హైదరాబాద్ పత్రికా సమాచార కార్యాలయం (పీఐబీ) నేతృత్వంలో తెలంగాణకు చెందిన ఆరుగురు సభ్యుల మీడియా ప్రతినిధుల బృందం ఒడిశాలోని భువనేశ్వర్‌లో అయిదు రోజుల అధికారిక పర్యటనను ముగించుకుంది. (భువనేశ్వర్‌లోని లోక్ భవన్‌లో ఒడిశా గవర్నర్ డాక్టర్ హరిబాబు కంభంపాటితో జరిగిన మర్యాదపూర్వక భేటీతో ఈ పర్యటన శుక్రవారం నాడు ముగిసింది. కేంద్ర ప్రభుత్వ కీలక అభివృద్ధి కార్యక్రమాలపై మీడియా ప్రతినిధులకు ప్రత్యక్ష అవగాహన కల్పించడంతో పాటు ఒడిశా సాంస్కృతిక వారసత్వం, మౌలిక సదుపాయాల వృద్ధి, పరిశోధనా సంస్థలను గురించి తెలియజేయాలనే లక్ష్యంతో పీఐబీ-హైదరాబాద్ ఈ పర్యటనను ఏర్పాటు చేసింది. మీడియా ప్రతినిధి బృందానికి భువనేశ్వర్ పీఐబీ, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ అదనపు డైరెక్టర్ జనరల్ శ్రీ అఖిల్ కుమార్ మిశ్రా స్వాగతం పలికారు. ఆయన రాష్ట్ర మీడియా రంగం, ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాల గురించి వివరించారు. అయిదు రోజుల పర్యటనలో భాగంగా సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫ్రెష్ వాటర్ ఆక్వాకల్చర్ (సీఐఎఫ్ఏ), ఇనిస్టిట్యూట్ ఆఫ్ మినరల్స్ అండ్ మెటీరియల్స్ టెక్నాలజీ (ఐఎంఎంటీ) వంటి ప్రముఖ సంస్థలను మీడియా ప్రతినిధుల బృందం సందర్శించింది. వీటితో పాటు కళాభూమి ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ మ్యూజియం, లింగరాజ దేవాలయం, ధౌలి శాంతి స్తూపం, యునెస్కో ప్రపంచ వారసత్వ సంపద అయిన కోణార్క్ సూర్య దేవాలయం, రఘురాజ్‌పూర్ సాంస్కృతిక కళల గ్రామం, పూరీలోని జగన్నాథ ఆలయంతో సహా ప్రధాన వారసత్వ, సాంస్కృతిక ప్రాంతాలను సందర్శించిన ప్రతినిధులు.. ఒడిశాకు ఉన్న గొప్ప వాస్తు శిల్ప కళలు, మతపరమైన-సాంస్కృతిక సంప్రదాయాలపై అవగాహన పెంచుకున్నారు. అయిదు రోజుల పర్యటన లోక్ భవన్‌లో ఒడిశా గవర్నర్ డాక్టర్ హరిబాబు కంభంపాటితో జరిగిన మర్యాదపూర్వక భేటీతో ముగిసింది. ఇక్కడ ఉన్నతాధికారులతో సంభాషించిన మీడియా ప్రతినిధులు.. క్షేత్రస్థాయి పర్యటన అనుభవాలను పంచుకున్నారు. ఒడిశా సాధిస్తోన్న స్థిరమైన ఆర్థిక వృద్ధిని, 1.30 లక్షల కోట్ల రూపాయలకు మించిన ప్రధాన మౌలిక సదుపాయాల పెట్టుబడులను, అన్ని జిల్లాలకు రైల్వే అనుసంధానాన్ని కల్పించటం, ఓడరేవులు, రహదారులు, పారిశ్రామిక కారిడార్ల అభివృద్ధి గురించి గవర్నర్ ప్రముఖంగా ప్రస్తావించారు. చిరుధాన్యాల ఉత్పత్తి, ఖనిజ ఆధారిత పరిశ్రమల విషయంలో రాష్ట్రం చూపిస్తున్న నాయకత్వాన్ని ప్రధానంగా పేర్కొన్న ఆయన.. ఐఐటీ, ఎయిమ్స్, నైజర్, వరల్డ్ స్కిల్ సెంటర్ వంటి విద్యా, నైపుణ్యాభివృద్ధి సంస్థల వృద్ధి గురించి చెప్పారు.

# 11వ తేదీ తర్వాత మీ సంగతి తేలుస్తా!

**- చందాలు.. దందాలు చేస్తే.. కింద పడుద్ది జాగ్రత్త!**

**- కారుకూతలు కూస్తే బొక్కలోకి పంపడం ఖాయం**

**- ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల ప్రచార ముగింపు సభలో మంత్రి పొంగులేటి స్ట్రాంగ్ వార్నింగ్**

**ఏదులాపురం వెలుతురు ఫిబ్రవరి 09:** "రాజకీయాల ముసుగులో అరాచకాలు చేస్తామన్నా... ఫోన్లలో బెదిరింపులకు దిగినా సహించేది లేదు. 11వ తేదీ ఎన్నికలు ముగియనివ్వండి.. హద్దులు దాటిన ప్రతి ఒక్కరి లెక్క తేలుస్తా. చందాలు, దందాలు చేస్తే కింద పడుద్ది జాగ్రత్త! తింగరి వేషాలు వేస్తే ఊరుకోం.. చట్టప్రకారం మీ అందరినీ బొక్కలో వేయించడం ఖాయం" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రత్యర్థులను హెచ్చరించారు. ఏదులాపురం మున్సిపాలిటీ ఎన్నికల ప్రచార ముగింపు సందర్భంగా వరంగల్ క్రాస్ రోడ్డు వద్ద సోమవారం నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఆయన పాల్గొని ప్రసంగించారు.

### దందాలకు కాలం చెల్లింది..

ప్రచార పర్వంలో ప్రత్యర్థుల తీరుపై మంత్రి నిప్పులు చెరిగారు. "ఎవరైనా కారుకూతలు కూస్తే చట్టరీత్యా ఉక్కుపాదం మోపుతాం. మీ బెదిరింపులకు ఇక్కడ ఎవరూ భయపడరు. మీ దందాలకు, దౌర్జన్యాలకు ప్రజలు ఈ ఎన్నికలతో ఫుల్ స్టాప్ పెట్టబోతున్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరగాలి.. అశాంతి సృష్టించాలని చూస్తే ఉక్కుపాదం మోపుతాం" అని స్పష్టం చేశారు.

### అధికారం లేని మీరు అభివృద్ధి ఎలా చేస్తారు?

రంగురంగుల కండువాలు వేసుకుని వస్తున్న నాయకులను మంత్రి సూటిగా నిలదీశారు. "అభివృద్ధి చేయాలంటే ప్రభుత్వ సాయం ఉండాలి. అధికారంలో ఉన్న మేమే పనులు చేయగలం. ఏ అధికారం ఉందని మీరు మేలు చేస్తామంటూ ప్రజల వద్దకు వస్తున్నారు? పదేళ్లు అధికారంలో ఉన్న ఆ 'దొర'లకు పేదలకు ఇల్లు ఇవ్వాలనే జ్ఞానం లేదు" అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలోనే కొత్త రేషన్ కార్డులు, హాస్టల్ విద్యార్థులకు డైట్ చార్జీల పెంపు వంటి ఎన్నో సంక్షేమ ఫలాలను అందించామని గుర్తుచేశారు.





### ఏప్రిల్‌లో 'ఇందిరమ్మ' ఇళ్లు..

వచ్చే ఏప్రిల్ నెలలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ చేపడతామని మంత్రి ప్రకటించారు. "ప్రభుత్వ భూముల్లో ఇళ్లు వేసుకున్న పేదలకు పట్టాలు ఇచ్చే బాధ్యత నాదే. ఏదులాపురాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా" అని హామీ ఇచ్చారు. మున్నేరు వరద బాధితులకు అండగా ఉన్నామని, వచ్చే వర్షాకాలం నాటికి రిటైనింగ్ వాల్ పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు.

సభ అనంతరం వరంగల్ క్రాస్ రోడ్డు నుంచి నాయుడు పేట సర్కిల్ వరకు వేలాది మందితో జరిగిన భారీ ర్యాలీలో మంత్రి పొంగులేటి పాల్గొన్నారు. ఈ ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.

# సంపాదకీయం.. తిరుమలలో సొంత డెయిరీపై ఆలోచించాలి !

తిరుమల పవిత్రతను కాపాడేందుకు తీసుకునే చర్యలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెడితే బాగుంటుంది. ఎందుకంటే దాదపు ఏడాదిన్నరగా తిరుమల లడ్డూ కల్తీ చుట్టూనే రాజకీయాలు నడుస్తున్నాయి. ఈ విషయంలో సిట్ దర్యాప్తు సాగుతోంది. ప్రత్యేక విచారణలు చేపట్టారు. మరో ఏకసభ్య కమిటీ వేస్తున్నట్లు సిఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఇక తిరుమల పవిత్రత దెబ్బతినకుండా, రాజకీయాలకు తావు లేకుండా కఠిన చర్యలకు అసవరమైన నిర్ణయాలు తీసుకోవడంలో దృష్టి పెడితే మంచిది. తిరుమలలో తీసుకునే నిర్ణయాలను ఇప్పుడు ఎవ్వరూ ప్రశ్నించరు. భక్తులకు వసతి పెంచడం, సౌకర్యాలు పెంచడం, శీఘ్రగతిన దర్శనాలు కల్పించడంలో ప్రధాన నిర్ణయాలు జరగాలి. తిరుమలలో సామాన్యులకు సత్వర దర్శనం అన్నది కలగా మారింది. విఐపిల తాకిడి పెరుగుతోంది. స్వామిని దర్శించుకున్న వారే ఇంకా దర్శించుకుంటున్నారు. అలాగే తిరుమలలో ప్లాస్టిక్ నిషేధం జరగాల్సి ఉంది. లడ్డూలను తాటాకు బుట్టల్లో సరఫరా చేస్తామని గతంలో ప్రకటించినా అమల్లోకి రాలేదు. మంచినీటి సమస్యలు రాకుండా చూడాలి. తిరుమలలో సొంత డెయిరీ ఏర్పాటుపై ఆలోచన చేయడం లేదు. ఇకపోతే తెలంగాణ నేతల సిఫార్సులపై విక్ష ఇంకా కొనసాగుతోంది. ఈ విక్ష తొలగిపోవాలి. తెలంగాణ నేతలను చిన్నచూపు చూడడం ద్వారా ప్రభుత్వం ఈ ప్రాంతా ప్రజలను అవమానపరుస్తోంది. తిరుమల కొండల్లో పచ్చదనం పెంచాల్సి ఉంది. అడువుల్లో సామాజిక వనాలు పెరగాలి. ఇవన్నీ వదిలేసి ఇంకా కల్తీ నెయ్యి వ్యవహారంతో టిడిపి కూటమి ఒకవైపు, వైకాపా




నేతలు మరో వైపు అన్నట్లుగా విమర్శలు, ప్రతివిమర్శలు చేయడం సరికాదు. గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో సాగుతున్న రాజకీయ ఘటనలు దిగజారుతున్న రాజకీయ విలువలకు పరాకాష్టగా మారాయి. తిరుపతి లడ్డూ కల్తీపై సుప్రీంకోర్టు జోక్యంతో సిబిఐ ఏర్పాటు చేసిన సిట్ నివేదిక బహిరంగ పరచకుండానే అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీలు తమ స్వంత వ్యాఖ్యానాలతో రాజకీయంగా లబ్ది పొందే చర్యలకు దిగారు. లడ్డూ ప్రసాదంలో కొవ్వు అంటూ అధికార కూటమి చేసిన ప్రచారానికి ప్రాయశ్చితంగా యజ్ఞాలు, యాగాలు, పూజలకు వైసిపి నాయకులు తెరతీసారు. దీనికి పోటీగా లడ్డు కల్తీ చేసిన వైసిపి నేతలంటూ అనేక జిల్లాల్లో పేరు, ఊరు లేని బ్యానర్లు వెలిశాయి. పరస్పర విమర్శలతో మొదలై, హద్దులు దాటిన వ్యక్తిగత విమర్శలకు చేరి, దాడులకు, గృహ దహనాల వరకు ఆ వివాదం విస్తరించింది. తిరుపతి లడ్డు కోట్ల మంది ప్రజల విశ్వాసంతో ముడిపడిన సున్నితమైన అంశం. తమ విశ్వాసానికి తగ్గట్టుగా ప్రసాదం పవిత్రంగా వుండాలని కోరుకుంటారు. అలాంటి లడ్డూలో ఆవు కొవ్వు, ఇతర జంతువుల కొవ్వుల లాంటివి కలిశాయని ముఖ్యమంత్రి చెప్పడంతో తక్షణం నిజానిజాలు తేల్చి దోషులకు శిక్ష వేసివుంటే ఇంత రచ్చ జరిగి ఉండేది కాదు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హిందూ మతానికి అపచారం జరిగిందంటూ కనకదుర్గమ్మ గుడి మెట్లు కడిగారు. ఇలా కాకుండా నిజాలు నిగ్గుతేల్చి దోషులను కోర్టు ముందు నిలబెట్టి ఉంటే బాగుండేది. అన్నింటికి మించి తిరుమల శ్రీవారు కోట్లకు పడగలెత్తారు. ఆయనకు వందలాది గోవులు కూడా ఉన్నాయి. నిజానికి చిత్తశుద్ధి ఉంటే గోశాలలను విస్తరించి, సొంత డెయిరీ ఏర్పాటు చేసివుంటే పేచీ వచ్చేది కాదు. గోశాలలను పెంచి, డెయిరీ ఏర్పాటు చేస్తే నిరుద్యోగ సమస్యా కొంత తీరుతుంది. నెయ్యి కల్తీ సమస్య ఉత్పన్నం కాదు. కల్తీ తీవ్రమైన ఆరోపణ కాబట్టి సంబంధిత అధికార సంస్థల ద్వారా నేరాన్ని నిరూపించి నిందితులకు శిక్షపడేలా చేయడం ప్రభుత్వ బాధ్యత. అందుకోసం నియమించిన సిట్ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవాలి. నివేదికలో ఏముందో ప్రకటించకుండానే మరో కమిటీ వేయడంలో అర్థం లేదు. నిజానికి కల్తీ నెయ్యి వ్యవహారం తిరుమల ప్రతిష్టను దెబ్బ తీసేందుకు జరిగిన కుట్ర అనడంలో సందేహం లేదు. హిందూ మతంపై దాడి అని అనడంలోనూ సందేహం లేదు. గతంలో జరిగిన రామతీర్థం, అంతర్వేది, దుర్గ గుడి విగ్రహాల విధ్వంసం, రథాలు కాలిపోవడం లాంటి విషయాలను ప్రస్తావించి ఇదంతా హిందూ మతాన్ని దెబ్బతీసి నిర్వీర్యం చేసేందుకు జరుగుతున్న కుట్ర అని పవన్ కళ్యాణ్ ఇప్పటికే ఆరోపించారు. అధికార, ప్రతిపక్ష పార్టీల చర్యలు అంతిమంగా తమ రాజకీయ పబ్బం గడుపుకునేలా తయారయ్యాయి. ఈ సమస్యలనే ఇక ఇంతటితో ముగించాలి.

తిరుమల శ్రీవారికి అవసరమైన ఆవునెయ్యిని పొందేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలి. తిరుమలలో డెయిరీ ఏర్పాటు చేస్తే మరీమంచిది. శాశ్వతంగా సమస్యకు పరిష్కారం దక్కగలదు. వేలకోట్లు వృథా చేసే బదులు శ్రీవారికి అవసరమైన నెయ్యి, పాలు, వెన్న, మీగడలను పొందేందుకు ఇదే సరైన సమయం. డబ్బులకు కొదవ లేదు. గోవులకు కొదవ లేదు. చంద్రబాబు హెరిటేజ్ నడిపిన అనుభవంతో తిరులమ శ్రీవారి కోసం ఓ మంచి డెయినీ ఏర్పాటు చేస్తే మంచిది. సుగంధ ద్రవ్యాలను కూడా కొండపై పండించే అవకాశలను పరిశీలించాలి. పూదోటలను విస్తరించాలి. ఆ దిశగా కూటమి నేతలు ఆలోచనలు చేయాలి. సమర్థులైన అధికారులు, బోర్డు ఛైర్మన్, సభ్యులు, ఉన్నప్పుడే ఇది సాధ్యం అవుతుంది. రాజకీయ తాబేదార్లకు బోర్డును అప్పగించినంతకాలం ఇది ఇది సాధ్యం కాదు. ఇకపోతే తిరుమల కల్తీ వ్యవహారాన్ని కోర్టుల తుది తీర్పుకు వదిలేయాలి. అప్పటి వరకు రాజకీయ విమర్శలకు దిగకపోవడం మంచిది.

## క్షేత్రస్థాయిలో ఉదాసీనత పనికిరాదు

- ఎవరి బాధ్యతలు వారు సక్రమంగా నిర్వహించాలి
- అప్పడే ఆశించిన ఫలితాలను సాధిస్తాం
- అధికారులకు డిప్యూటి సిఎం పవన్ కీలక సూచనలు



**అమరావతి, ఫిబ్రవరి9 వెలుతురు:**
క్షేత్రస్థాయిలో అధికారులు ఉదాసీనంగా వ్యవహరించవద్దని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయి నుంచి పైస్థాయి అధికారి వరకు ఎవరికి వారు సక్రమంగా బాధ్యతలు నిర్వర్తించాల్సిందేనని చెప్పారు. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన వివిధ శాఖల కార్యదర్శులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పవన్ పాల్గొని మాట్లాడారు. తాము నాలుగు గోడల మధ్య కూర్చునే వ్యక్తులం కాదని పవన్ అన్నారు. అంతా అద్భుతంగా ఉందని చెబుతున్నా.. కొన్నిచోట్ల గ్యాప్స్ ఉన్నాయని వ్యాఖ్యానించారు. అనుకున్న లక్ష్యాలను నిర్దేశించుకున్న సమయానికి పూర్తిచేయాలని తేల్చిచెప్పారు. పాలసీలను అమలు చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నా మన్నారు. పల్లెపండుగకు రూ.2,500 కోట్లు, అడవితల్లి బాటకు రూ.1,005 కోట్లు మంజూరు చేశామని చెప్పారు. వివిధ పథకాలకు రూ.11,328 కోట్లు మంజూరు అయ్యాయని వివరించారు. జల్‌జీవన్ మిషన్‌కు రూ.25వేల కోట్ల మొబిలైజేషన్ చేశామన్నారు. ఇప్పటికే దాదాపు రూ.10వేల కోట్ల పనులు ప్రారంభ మయ్యాయని పవన్ తెలిపారు. ఉన్న తక్కవ వనరులను ఉపయోగించుకొని ఎక్కవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రధాని సహాయ సహకారాలు, ముఖ్యమంత్రి అనుభవం ఎంతో ఉపయోగ పడుతుందని వెల్లడించారు. ప్రతి రూపాయి క్షేత్రస్థాయిలో కనిపించాలని... ప్రాజెక్టులు పారదర్శకంగా చేపట్టాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో ఉదాసీనత ఉంటుందన్నారు డిప్యూటీ సీఎం. ముఖ్యమంత్రి ఇచ్చిన టార్గెట్‌లు రీచ్ కావలంటే చాలా వరకూ ఎక్స్యూజెస్ కనిపిస్తున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి, తాను అకౌంటబిలిటీ ఫిక్స్ చేసుకుంటున్నామని.. అందుకే క్షేత్ర స్థాయిలో ఫలితాలు రావాలని కోరుతున్నామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరుగుతున్న ఈ సమావేశంలో జీఎస్డీపీ వృద్ధి రేటు, స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాల సాధన కోసం పది సూత్రాల అమలు, ఆదాయార్జన శాఖల పురోగతిపై సమీక్షించారు. 2026-27లో కేంద్ర ప్రాయోజిత పథకాల కార్యాచరణపై దిశానిర్దేశర చేసారు.

## “కాంగ్రెస్ కలలు రాహుల్ ప్రధాని! వాస్తవాలు మాత్రం ప్రజా పాలనలో... ప్రజల కన్నీళ్లు”.!?



**మన్నారం నాగరాజు.**
సామాజిక రాజకీయ విశ్లేషకులు.

*తెలంగాణ ప్రజలు ఓటు వేస్తే అది కేవలం ఒక రాజకీయ పార్టీకి ఇచ్చే మద్దతు కాదు. అది తమ భవిష్యత్తుపై, తమ పిల్లల రేపటి జీవితాలపై, తమ రాష్ట్ర ఆత్మగౌరవంపై పెట్టే విశ్వాసం. ఆ విశ్వాసాన్ని ఎన్నికల వేళ వాగ్దానాల మాలలతో అలంకరించి, అధికారం వచ్చిన తర్వాత చేతులు ఎత్తేయడం ప్రజాస్వామ్యానికి చేసే అత్యంత తీవ్రమైన అన్యాయం. ఈ రోజు తెలంగాణ రాజకీయ వాతావరణం అంతా ఇదే ప్రశ్న చుట్టూ తిరుగుతోంది. ప్రజలు కోపంతో కాదు, అవగాహనతో, ఆవేశంతో కాదు, ఆత్మగౌరవంతో ప్రశ్నిస్తున్నారు. ఎన్నికల ముందు చెప్పిన మాటలు, అధికారంలోకి వచ్చిన తర్వాత చూపిస్తున్న వైఖరి మధ్య ఉన్న విరోధం తెలంగాణ సమాజానికి అసహనంగా మారింది.*
*తెలంగాణ ప్రజల రాజకీయ చైతన్యం కొత్తది కాదు. ఉద్యమాల ద్వారా రాష్ట్రాన్ని సాధించిన సమాజం అందుకే ఎన్నికల సమయంలో వినిపించిన ప్రతి హామీని కూడా వారు భావోద్వేగంతో కాదు, ఆశతో స్వీకరించారు. ఆ ఆశే కాంగ్రెస్ పార్టీకి ప్రజల ఆశీస్సులతో అధికారాన్ని అందించింది.*

ఎన్నికల వేళ దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ 'రేపటి ప్రధాని' అన్న ఆత్మవిశ్వాసంతో కాంగ్రెస్ నాయకులు మాట్లాడారు. అది వ్యక్తిగత ఆకాంక్ష మాత్రమే కాదు, కాంగ్రెస్ పార్టీ దేశాన్ని నడిపించే స్థాయిలో ఉందన్న సందేశం కాంగ్రెస్ నాయకులు మాట్లాడారు, ఇక ప్రియాంక గాంధీ మహిళలకు ఒక కొత్త దిశ చూపిస్తామని వేదికల మీద వేదికల్లో హామీ ఇచ్చారు. మహిళా సాధికారత, సమానత్వం, భద్రత అనే అంశాలను రాజకీయ అజెండాగా ముందుకు తెచ్చారు. తెలంగాణలో సరూర్‌నగర్ స్టేడియంలో జరిగిన భారీ బహిరంగ సభలో మహిళలు, విద్యార్థులకు ఎలక్ట్రిక్ స్కూటీలు ఇస్తామని ప్రకటించారు. అది కేవలం ఒక వాహనం హామీ కాదు, మహిళల స్వతంత్రతకు, విద్యార్థుల అవకాశాలకు ప్రతీకగా ప్రచారం చేశారు.
రేవంత్ రెడ్డి కళ్యాణలక్ష్మితో పాటు కొన్ని వర్గాలకు తులం బంగారం, ఒంటరి మహిళలకు, వృద్ధులకు నెలకు రూ.2500 నుంచి రూ.4000 వరకు ఆర్థిక సహాయం చేస్తామని చెప్పారు. దివ్యాంగులకు పెన్షన్ నెలకు రూ.6000,హామీ,బీడీ కార్మికులకు వృద్ధులకు పెన్షన్నెలకు రూ.4000/- కల్యాణ లక్ష్మి / షాదీ ముబారక్ ఆడ బిడ్డల పెళ్లిళ్లకుసహాయం చేస్తామని చెప్పి పంగనామాలు పెట్టారు, అలాగేగ్రామీణ తెలంగాణలో, పట్టణ కాలనీల్లో, నిరుద్యోగ యువత మధ్య జాబ్ క్యాలెండర్ 2 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని అశోక్ నగర్ చౌరస్తాలో రాహుల్ గాంధీ మాట్లాడారు, అలాగే ఆటో డ్రైవర్లకు చేయూతనిస్తాం అంటూ ఆటో డ్రైవర్ గా అవతారమెత్తిన రాహుల్ గాంధీ ఇచ్చిన వాగ్దానం తుంగలో తొక్కారు వారి మరణాలకు కారణమయ్యారు.ఇక కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు సుమారు 420 అంశాలతో పాటు 'వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు' అనే మాట కాంగ్రెస్ ప్రచారానికి ప్రాణంగా మారింది. ఆ మాటలే ప్రజలను ఓటింగ్ బూత్ వరకు నడిపించాయి. 'ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మాట నిలబెడుతుంది' అన్న నమ్మకమే కాంగ్రెస్‌కు అధికారాన్ని తెలంగాణ ప్రజలు అందించారు.కానీ అధికారం వచ్చిన తర్వాత రాజకీయ భాష ఒక్కసారిగా మారిపోయింది. ఎన్నికల సమయంలో వినిపించిన ధైర్యం, అధికారంలోకి వచ్చాక వినిపించని స్థితికి చేరింది. ఖజానా ఖాళీగా ఉందని, గత ప్రభుత్వం అప్పులు చేసి వెళ్లిందని, మేము వాటిని తీరుస్తున్నామని ప్రభుత్వ పెద్దలు చెబుతున్నారు. ఇవి పూర్తిగా అసత్యాలా? కావచ్చు. కానీ అసలు ప్రశ్న అది కాదు. గత ప్రభుత్వం అప్పులు చేసిందని ఎన్నికల ముందు కాంగ్రెస్‌కు తెలియదా? రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏంటో తెలియకుండానే ఇంత భారీ వాగ్దానాలు చేశారా? లేక తెలిసినా ప్రజలను ఆకట్టుకోవడానికి మాటల మోత మోగించారా? ఈ ప్రశ్నలకు ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి స్పష్టమైన, నిజాయితీ గల సమాధానం రాలేదు.ప్రజలు అడుగుతున్నది అసాధ్యమైన అద్భుతాలు కాదు. చెప్పిన మాటకు నిలబడే నిజాయితీ. సాధ్యం కాకపోతే ముందే చెప్పే ధైర్యం. కాని అధికారంలోకి వచ్చాక 'ముందువాళ్ల తప్పు' అని చెప్పడం ప్రజలకు జవాబుగా ఉండదు. ప్రజలు ఓటు వేసింది గత ప్రభుత్వాన్ని కాదు, ప్రస్తుత ప్రభుత్వాన్ని. అధికార బాధ్యత తీసుకున్న రోజు నుంచే ప్రతి సమస్యకు పరిష్కారం చూపాల్సిన బాధ్యత కూడా తీసుకున్నట్లే.తెలంగాణ ప్రజలు ఎవరి దగ్గరా అడుక్కోవడానికి వినతిపత్రాలు ఇవ్వలేదు. వారు ఓటు వేశారు. ఓటు అంటే హక్కు. ఆ హక్కుకు ప్రతిఫలం పాలన. ప్రజలు ప్రశ్నిస్తే అది వ్యతిరేకత కాదు, వారి ఆత్మగౌరవ స్వరం. ముఖ్యమంత్రి నోట 'నన్ను కోసినా నా దగ్గర డబ్బులు లేవు' అనే మాటలు వినిపిస్తే, అది ఒక సామాన్య పౌరుడి వ్యక్తిగత వేదనగా ఉండవచ్చు కానీ రాష్ట్ర ముఖ్యమంత్రి బాధ్యతాయుత ప్రకటనగా ప్రజలు అంగీకరించలేరు. ఆ మాటల్లో పరిష్కారం లేదు, దిశ లేదు. అసహాయతను వ్యక్తం చేయడం పాలన కాదు. ఆర్థిక ఇబ్బందులు ఉంటే నిజాన్ని సంపూర్ణంగా చెప్పాలి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలి. అప్పుల భారం ఎంత? నెలవారీ ఆదాయం ఎంత? ఖర్చులు ఎంత? కేంద్రం నుంచి రావాల్సిన నిధులు ఎంత? సంక్షేమ పథకాలకు అవసరమైన మొత్తం ఎంత? ఇవన్నీ ప్రజల ముందుకు రావాలి. ఏ పథకం ఎప్పుడు అమలవుతుంది, ఏది దశలవారీగా జరుగుతుంది అన్న స్పష్టమైన కాలపట్టిక ఇవ్వాలి. ప్రజలు ఆలస్యం అర్థం చేసుకోగలరు, కానీ మౌనాన్ని కాదు.ఈ విమర్శ కేవలం కాంగ్రెస్ పార్టీకే పరిమితం కాదు. గతంలో టీఆర్ఎస్ కూడా వాగ్దానాలు చేసి అన్నింటిని లో కొన్ని మిగిలిపోయి ఉండవచ్చు , తెలంగాణ ప్రజలు వారిని ఆశీర్వదించలేదు ప్రతిపక్షంలో ఉన్నా వారు ప్రజల కోసం పనిచేస్తున్నారు దాంట్లో తప్పేంటి అని ప్రజలు అడుగుతున్నారు, ఇక బీజేపీ కూడా దేశవ్యాప్తంగా అభివృద్ధి పేరుతో ఆశలు రేపి అనేక చోట్ల ప్రజలను నిరాశపరిచింది. ఈ రెండు పార్టీల పాలనలూ ఒకే పాఠాన్ని చెబుతున్నాయివాగ్దానాలు చెప్పడం సులువు, వాటిని అమలు చేయడం కష్టం. కానీ ఈ నిజం కొత్త ప్రభుత్వానికి కవచం కాదు.మహిళలకు దిశ చూపుతామన్న ప్రియాంక గాంధీ మాటలు అమలులో కనిపించకపోతే, ఆ మాటల విలువ సహజంగానే ప్రశ్నార్థకమవుతుంది. మహిళలు దిశ కోరడం లేదు, భరోసా కోరుతున్నారు. ఒంటరి మహిళలు, వృద్ధ మహిళలు నెలనెలా వచ్చే సహాయంపై ఆశ పెట్టుకున్నారు. ఆ ఆశ నెరవేరకపోతే అది కేవలం ఆర్థిక సమస్య కాదు, సామాజిక నిరాశగా మారుతుంది.విద్యార్థులు హామీలు కోరడం లేదు, ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించమని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని భవిష్యత్తు కోరుతున్నారు. నిరుద్యోగ యువత ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు ఆశిస్తున్నారు. ఎలక్ట్రిక్ స్కూటీ హామీ ఒక చిహ్నం మాత్రమే. ఆ చిహ్నం వెనుక ఉన్న సందేశంస్వావలంబన, అవకాశాలు, గౌరవం. ఆ సందేశం అమలులో కనిపించకపోతే, మాటల రాజకీయాలపై నమ్మకం పూర్తిగా కూలిపోతుంది. భవిష్యత్తు ప్రధాని అని చెప్పుకునే రాహుల్ గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ ఒక రాష్ట్రంలోనే తాము ఇచ్చిన హామీలను సక్రమంగా అమలు చేయలేకపోతే, దేశవ్యాప్తంగా ప్రజలు ఆ పార్టీని ఎలా నమ్మగలరు అన్న ప్రశ్న ఈ రోజు తెలంగాణలో గట్టిగా వినిపిస్తోంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు పాలన ప్రారంభమైన రెండు సంవత్సరాలు గడుస్తున్న కూడా నెరవేర్చలేకపోవడం కేవలం పరిపాలనా వైఫల్యం మాత్రమే కాదు, అది ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసే అంశం కూడా. ఈ పరిస్థితుల్లో జాతీయ నాయకత్వం మౌనంగా ఉండటం ప్రజల్లో అనుమానాలను మరింత పెంచుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బందుల్లో ఉందా? ఆర్థిక సంక్షోభమా? పరిపాలనా అడ్డంకులా? ఏదైనా సరేజాతీయ నాయకత్వం స్పష్టత ఇవ్వాలి, దారిచూపాలి. కాని మౌనం ఎప్పటికీ నాయకత్వ లక్షణం కాదు. తెలంగాణ ప్రజల చరిత్రను పరిశీలిస్తే, వారు ఎప్పుడూ అశక్తులు కాదు. తమ హక్కుల కోసం ఉద్యమాలు చేసి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్న ప్రజలు వీరు. అన్యాయం జరిగితే ప్రశ్నించడం, అవసరమైతే రోడ్లపైకి రావడం వారికి కొత్త కాదు. అందుకే ఈ రోజు వారు అడుగుతున్న ప్రశ్నలు కూడా సహజమైనవే. “మేము అడిగింది దానం కాదు, మీరు చెప్పిన మాటకు నిలబడటం” అనే భావన ప్రతి చర్చలో, ప్రతి వేదికపై వినిపిస్తోంది. ఇది ఆగ్రహం కాదు, ఆత్మగౌరవం. ఇది రాజకీయ వ్యతిరేకత కాదు, ప్రజాస్వామ్య హక్కు. పాలకుల్ని ప్రశ్నించడం ప్రజల హక్కు మాత్రమే కాదు, ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువు కూడా. రాజకీయాలు ప్రజల కోసం చేయాలి, ప్రజలను బానిసలుగా మార్చడానికి కాదు. ఎన్నికల సమయంలో వాగ్దానాలు చేయడం తప్పు కాదు. కానీ వాటిని ఆలోచన లేకుండా, అమలు చేయగల సామర్థ్యం లేకుండా చేయడమే అసలైన తప్పు. చేసిన తప్పును ఒప్పుకుని, దాన్ని సరిదిద్దే ప్రయత్నం చేయడమే నిజమైన నాయకత్వం. మాట తప్పితే దానికి బాధ్యత తీసుకోవడమే పాలనకు అర్థం. అబద్ధాలను కారణాలతో కప్పిపుచ్చడం కాదు, సమస్యలను ఎదుర్కొని పరిష్కార మార్గాలు చూపించడమే ప్రజలు కోరుకునే పాలన. ఈ రోజు కాంగ్రెస్, రేపు ఏ పార్టీ అయినాతెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని తాకే వాగ్దానాల విషయంలో అప్రమత్తంగా ఉండాల్సిందే. మాటల రాజకీయాల నుంచి విధానాల రాజకీయాలకు మారాల్సిన అవసరం ఇప్పుడు మరింత స్పష్టంగా కనిపిస్తోంది. ప్రజలు ఇక ఖాళీ హామీలను నమ్మే స్థితిలో లేరు. వారు లెక్క అడుగుతున్నారు, కాలపట్టిక కోరుతున్నారు, జవాబుదారీతనాన్ని కోరుతున్నారు. ఒక పథకం అమలు చేయలేకపోతే ఎందుకు చేయలేకపోతున్నామో చెప్పాలి. ఎప్పుడు చేస్తామో స్పష్టంగా చెప్పాలి. ఈ పారదర్శకత లేకపోతే అనుమానాలు పెరగడం సహజం. ప్రజాస్వామ్యంలో ఓటు ఒకరోజు ఉంటే, బాధ్యత ఐదేళ్లు ఉంటుంది. ఆ సత్యాన్ని గుర్తించని ఏ ప్రభుత్వమైనా చివరకు ప్రజల తీర్పును తప్పించుకోలేరు. ప్రజలు ప్రశ్నలు అడుగుతున్నారా లేదా అన్నది సమస్య కాదు. అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం లేకపోవడమే అసలైన ప్రమాదం. ప్రశ్నలు వినిపించకపోతే ప్రజాస్వామ్యం నిశ్శబ్దంగా చచ్చిపోతుంది. కానీ ప్రశ్నలు వినిపిస్తున్నప్పుడు వాటిని పట్టించుకోకపోతే ప్రజల ఆగ్రహం ఒక ఉద్యమంగా మారుతుంది. తెలంగాణ ప్రజలు అద్భుతాలు కోరడం లేదు. అసాధ్యమైన హామీలు కూడా అడగడం లేదు. చెప్పిన మాటకు నిలబడే పాలనను మాత్రమే కోరుతున్నారు. నిజాయితీ గల నాయకత్వాన్ని మాత్రమే ఆశిస్తున్నారు. పాలకులు ఈ నిజాన్ని ఎంత త్వరగా అర్థం చేసుకుంటే, అంత త్వరగా ప్రజల విశ్వాసాన్ని తిరిగి సంపాదించగలరు. లేకపోతే ఇప్పుడు వచ్చే మున్సిపాలిటీ ఎన్నికలలో ఓటు ద్వారా తమ సత్తా చాటుతారు అనేది సత్యం. ఇక ప్రజాస్వామ్యంలో చివరి మాట ఎప్పటికీ ప్రజలదే అన్న సత్యం మళ్లీ ఒకసారి రుజువు అవుతుందని కాంగ్రెస్ పార్టీ తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది .

## ఆడుకుంటూ పతంగి కోసం వెళ్లి ప్రాణాలు పోగొట్టుకున్న బాలుడు



**మైలర్ దేవ్ పల్లి వెలుతురు ఫిబ్రవరి 09:** మైలర్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధి లోని సాయిబాబా నగర్ లో బిల్డింగ్ పైన నుండి పడి హేమంత్ (10) మృతి మంచిర్యాల జిల్లా బెల్లం పల్లి కి చెందిన మహేందర్ సుజాత దంపతులకు కుమారుడు పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రి కి తరలింపు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్న మైలర్ దేవ్ పల్లి పోలీసులు

## ఆరుట్ల గ్రామంలో మహిళా సంఘం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సర్పంచ్ మానిపాటి శోభాకుమార్



**మంచాల వెలుతురు ఫిబ్రవరి 9:**
మంచాల మండలంఆరుట్ల గ్రామం లో సుందరయ్యనగర్ కాలనీలోఎన్ ఆర్ జివిస్ నిధుల ద్వా రా డ్వాక్రా సంఘంమహిళా భవనానికి గ్రామసర్పంచ్ మానిపాటి శోభకుమార్ శంకుస్థాపన చేశారు ఈసందర్భంగా సర్పంచ్ శోభకుమార్ మాట్లాడుతూ మహిళా సంఘాలద్వారా రుణాలుపొంది మహిళలు మరింత వృద్ధిసాధించి సంఘాల అభివృద్ధికి పాటుపడాలని కోరారుఈకార్యక్రమంలో ఏ ఈ మల్లారెడ్డి ఏపీఎంశేఖర్ గౌడ్ సిసి యాదగిరి గ్రామపంచాయతీకార్యదర్శి చిలుకల వెంకటే ష్ వార్డు సభ్యులు లాలగారిమనేమ్మ సాతిరి సత్యం పున్నం రాము అనంగళ్ల జగన్నాథంమొర్రి పద్మ ఐలయ్య కొండిగారి శ్రవణ్ మాడుగులబాలమణి కృష్ణగౌడ్ మంకుమమత వినోద్ మొహ మ్మద్ ఇమ్రాన్ ఖాన్ ఎండి షాకీర్ మహిళ సంఘాల వివో సాతిరి కవిత సంతోష మంజుల వివిధ వివో డ్వాక్రాసంఘాలమహిళలు తదితరులుపాల్గొన్నారుద

## దాద్ పల్లి వెంకటేశ్వర తండాలో రోడ్డు ప్రమాదంలో మరణించిన జాటోత్ హిర్యా నాయక్ కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన మాజీ వైస్ ఎంపీపీ నర్సింగ్ వెంకటేష్ గౌడ్



**మంచాల వెలుతురు ఫిబ్రవరి 9:**
మంచాల మండలందాద్ పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని వెంకటేశ్వర తండాకు చెందిన జా టోత్ హిర్యానాయక్ ఆదివారం రోజు రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయంతెలుసుకున్న గ్రా మ సర్పంచ్ నేనావత్ శాంతి రాజునాయక్ ఉపసర్పంచ్ నర్సింగ్ రావు మంచాలమండలం మా జీ వైస్ ఎంపీపీనర్సింగ్ వెంకటేష్ గౌడ్ హిర్యానాయక్ కుటుంబ సభ్యులనుఓదార్చిఆర్థిక సహా యంగా నర్సింగ్ వెంకటేష్ గౌడ్ 7000 రూపాయలు జాటోత్ హాథిరామ్ 25 కిలోలబియ్యం5కిలో ల నూనె వంటసామగ్రి నిఅందజేశారు ఈసందర్భంగా మాజీ వైస్ ఎంపీపీ నర్సింగ్ వెంకటేష్ గౌడ్ గ్రామ సర్పంచ్ నేనావత్ శాంతిరాజు ఉపసర్పంచ్ నర్సింగ్ రావు మాట్లాడుతూ హిర్యానాయక్ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటాంఅని అన్నారు ఈకార్యక్రమంలో పి.లక్ష్మన్ గ్రామపం చాయతీ వార్డు సభ్యుడు అంజి రాజు,లక్పతి,జగన్ హనుమంతుకాలురామ్ రాము లాలూ భురో సక్కుగ్రామ పెద్దలు తదితరులుపాల్గొన్నారు.

## ఘనంగా పి ఆర్ టి యు టి ఎస్ సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**శంకర్ పల్లి వెలుతురు ఫిబ్రవరి 09:**
స్థానిక ఎం ఆర్ సి ఆవరణలో పి ఆర్ టి యు టి ఎస్ సంఘం వ్యవస్థాపకులు కీర్తిశేషులు సామల యాదగిరి జన్మదిన సందర్భంగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 9న పి ఆర్ టి యు సంఘం ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుంది ఈ సందర్భంగా గతంలో పిఆర్టియు సంఘానికి వివిధ హోదాలలో సేవలను అందించి ఉద్యోగ విరమణ పొందిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ఎల్ ఎఫ్ ఎల్ హెడ్మాస్టర్ గా పదవీ విరమణ పొందిన సత్తయ్య, పాండు, తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శోభారాణి, జన్వాడ హెడ్మాస్టర్ నరేందర్, ఆనందం మోకిలా తండా హెడ్మాస్టర్ రాములు, ఎంఆర్సి సిబ్బంది లక్ష్మి మరియు శ్రీహరి లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల శాఖ అధ్యక్షుడు మాణిక్యం మాట్లాడుతూ పి ఆర్ టి యు టి ఎస్ సంఘం ఉపాధ్యాయుల సమస్యలను సాధించుటలో ఎల్లవేళలా సంఘం ముందుంటుందని ప్రస్తుతం ఉపాధ్యాయ సమస్యలపై ప్రభుత్వం చే పోరాడే సంఘం అని ఈ సందర్భంగా పెండింగ్ లో ఉన్న బకాయిలను, ఉద్యోగ ఉపాధ్యాయులకు ఆరోగ్య భీమా పథకాన్ని పి ఆర్ సి ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది అదేవిధంగా ప్రభుత్వం సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నిబంధన తొలగించాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల శాఖ ప్రధాన కార్యదర్శి కే బాలరాజ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బి రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లికార్జున్, మండల కార్యవర్గ సభ్యులు శాంతి, జయ రాములు, ఉదయ్ కిరణ్, సింహాచలం, మల్లేశం, గాయత్రి, సప్న ప్రియ, జ్యోతి, శివాని, నర్సింగ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ 7వవార్డు సీతారాంపేట్ కౌన్సిలర్ అభ్యర్థి టేకుల కమలాకర్ రెడ్డి కి మద్దతుగా మాజీ జెడ్పిటిసి మర్రి నిత్య నిరంజన్ రెడ్డి ప్రచారం

**యువకుడు విద్యావంతుడు ప్రజాసేవకుడు టేకుల కమలాకర్ రెడ్డిని 7వ వార్డు కౌన్సిలర్ గా భారీ మెజార్టీతో గెలిపించాలి**

**మాజీ జెడ్పిటిసి మర్రి నిత్య నిరంజన్ రెడ్డి**



ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ 7వ వార్డు సీతారాంపేట్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి టేకుల కమలాకర్ రెడ్డికి మద్దతుగా ప్రచారం చేస్తున్న మాజీ జెడ్పిటిసి నిత్య నిరంజన్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం వెలుతురు ఫిబ్రవరి 9:**
ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ మున్సిపల్ ఎన్నికలసందర్భంగా ఆదివారం రాత్రి 7వ వార్డు సీతా రాంపేట్ కౌన్సిలర్ అభ్యర్థి టేకుల కమలాకర్ రెడ్డికి మద్దతుగా మాజీజెడ్పిటిసి మర్రినిత్య నిరం జన్ రెడ్డి ప్రచారం నిర్వహించారు ఈసందర్భంగా నిత్యానిరంజన్ రెడ్డి మాట్లాడుతూకాంగ్రెస్ పా ర్టీ ప్రభుత్వం ఎన్నోసంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అర్హులైన ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తుంది అనిఅన్నారు.ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డురైతులకు 2 లకలలోపురుణ మాఫీ ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యేమల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో ఇప్పటికే అభివృద్ధి పనుల్లో దూసుకు పోతుంది అని అన్నారు విద్యావంతుడు ప్రజాసేవకుడు అప్పుడు ప్రజల మధ్యనే ఉంటూప్రజల సమస్యల పరిష్కారంకోసం నేను ఉన్నాను అంటూ అం డగా నిలిచే యువకుడు కాంగ్రెస్ పార్టీ 7వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి టేకులకమలాకర్ రెడ్డిగుర్తు హస్తంగుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని సీతారాంపేటప్రజలను కోరారు ఏ రా ష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది టేకుల కమలాకర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపి స్తేఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి గారి సహకారంతో సీతారాంపేట్ ను అన్నిరకాల మౌలిక వసతులతో పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయటానికి కృషి చేస్తాడు అనిఅన్నారు కార్యక్ర మంలో మాజీ సర్పంచ్ మల్లంనర సింహగౌడ్ మాజీఎంపిటిసి పల్నాటి మల్లయ్య మాజీ సర్పంచ్ పల్నాటి యాదయ్య సీనియర్ నాయకులు యాదిరెడ్డిభూపాల్ శ్రీనివాస్ రెడ్డి ఆల్వాల్ రెడ్డిదాన య్యగౌడ్ బాలరాజ్ గౌడ్ యువజనకాంగ్రెస్ నాయకులురాజేష్ మనోజ్ రెడ్డినాని కే శివ కాంగ్రెస్ పార్టీనాయకులుకార్యకర్తలుతదితరు లుపాల్గొన్నారు

### నన్నుఆదరించి అవకాశంఇవ్వండి

**సీతారాంపేట్ ను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తాను7వార్డు అభ్యర్థి టేకుల కమలాకర్ రెడ్డి**

ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ 7వ వార్డు సీతారాం పేట్ కౌన్సిలర్ అభ్యర్థి టేకుల కమ లాకర్ రెడ్డి సీతారాంపేట్ లో గడపగడపకు వెళ్లి ప్రతి ఓటర్ ని కలిసి నమస్కరిస్తూ ప్రచారం జోరుగా నిర్వ హించాడుఈ సందర్భంగా టేకుల కమలాకర్ రెడ్డి మాట్లాడుతూనన్ను ఆదరించి నాగుర్తుహస్తం గుర్తుపై ఓటువేసి నన్ను భారీమెజార్టీతో గెలిపించాలని కోరారునన్ను గెలిపిస్తే 7వ వార్డు సీతారాం పేట్ ను ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి గారి సహకారంతో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తాను ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటూ ప్రజలసమస్యల పరిష్కారం కోసం పనిచేస్తాను సీ తారాంపేట్ కు ఒక సేవకుడల ఉంటూ ప్రజలకు సేవచేస్తాను అనిఅన్నారు ఈకార్యక్రమంలో కాంగ్రె స్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ 7వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్య ర్థి టేకుల కమలాకర్ రెడ్డి

## హైదరాబాద్‌లో భారత్ ఎండీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

### డ్యూషెన్ మస్క్యులర్ డిస్ట్రోఫీ పరిశోధనకు దోహదం



**కాప్రా, ఫిబ్రవరి 09 వెలుతురు:**
డ్యూషెన్ మస్క్యులర్ డిస్ట్రోఫీ (డిఎండి)పై పరిశోధనను ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో భారత్ ఎండీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ కాప్రాలో వైద్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ శిబిరాన్ని మైసూరు జె.ఎస్.ఎస్ ఆసుపత్రి, జె.ఎస్.ఎస్ మెడికల్ కాలేజ్, జె.ఎస్.ఎస్ ఉన్నత విద్యా పరిశోధనా అకాడమీ సహకారంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డ్యూషెన్ మస్క్యులర్ డిస్ట్రోఫీగా నిర్ధారణ అయిన పిల్లలు, వారి తల్లులు పాల్గొన్నారు. పరిశోధనలో భాగంగా రక్త నమూనాలను సేకరించి, డీఎండీకి సంబంధించిన జీవ సూచికల గుర్తింపు ప్రాజెక్ట్‌కు వినియోగించారు. ఈ నమూనాలను జె.ఎస్.ఎస్ వైద్య బృందం పరిశీలిస్తూ, వ్యాధిపై అవగాహన పెంపొందించడం, మెరుగైన నిర్వహణ విధానాలు అభివృద్ధి చేయడం లక్ష్యంగా పనిచేస్తోంది. వైద్య పరిశోధనతో పాటు ఈ శిబిరం బాధిత కుటుంబాలకు పరస్పరం కలుసుకునే వేదికగా నిలిచింది. అనుభవం గల తల్లిదండ్రులు కొత్తగా ఈ సమస్యను ఎదుర్కొంటున్న కుటుంబాలకు మార్గనిర్దేశం చేసి ధైర్యం నింపారు. దీంతో డ్యూషెన్ మస్క్యులర్ డిస్ట్రోఫీతో బాధపడుతున్న కుటుంబాల మధ్య ఐక్యత, పరస్పర సహకారం మరింత బలపడింది. ఈ కార్యక్రమంలో పాల్గొని తమ అనుభవాలను పంచుకున్న రోగులు, తల్లిదండ్రులకు భారత్ ఎండీ ఫౌండేషన్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది. తమ కార్యక్రమాలకు అసలైన బలం తాము నిర్మిస్తున్న సమాజమేనని సంస్థ పేర్కొంది. శిబిరం విజయవంతానికి అంకితభావంతో పనిచేసిన స్వచ్ఛంద సేవకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సువేత, రితికా చోర్డియా, తన్మయి, చరణ్, సాయి అనురాగ్, సుప్రజ నమాల, రమేష్ యాదవ్, ఆశ్రిత గంటి, మహేశ్రీ అయ్యగారి, సహితి వడ్లమాని, ప్రణతి కర్ర, పల్లవి నాగలక్ష్మి ఆలూరి, నవ్య ఈగా, వెంకట్ రెడ్డి, నదీర్ అమాన్, మహేశ్ ఈగా తదితరులు పాల్గొన్నారు.

## జిట్టా సునీల్ కుమార్ యాదవ్ చొరవతో బాలాజీ నగర్‌లో డ్రైనేజ్ సమస్యకు తక్షణ పరిష్కారం...



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 9 వెలుతురు :** బాలాజీ నగర్ కాలనీలోని శ్రీ సంజీవని హనుమాన్ మందిరం సమీపంలో గత రెండు రోజులుగా డ్రైనేజ్ పొంగిపొర్లడంతో భక్తులు, కాలనీవాసులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. ఆలయానికి వచ్చే భక్తులకు రాకపోకలు కష్టతరంగా మారడంతో పాటు దుర్వాసన, అనారోగ్య భయాలు నెలకొన్నాయి. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జిట్టా సునీల్ కుమార్ యాదవ్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. డ్రైనేజ్ వ్యవస్థ సక్రమంగా పనిచేయకపోవడం వల్లే సమస్య తలెత్తిందని గుర్తించిన ఆయన, సంబంధిత మున్సిపల్ అధికారులతో తక్షణం మాట్లాడి సమస్యను అత్యవసరంగా పరిష్కరించాలని ఆదేశించారు. ఆయన జోక్యంతో అధికారులు వెంటనే స్పందించి శుభ్రపరిచే పనులు చేపట్టి డ్రైనేజ్ నిల్వను తొలగించారు. సమస్య పూర్తిగా పరిష్కారమవడంతో స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు. సమస్యను త్వరితగతిన పరిష్కరించినందుకు కాలనీవాసులు జిట్టా సునీల్ కుమార్ యాదవ్‌కు, మున్సిపల్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్ర పోషించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు.

## అల్విన్ కాలనీ డివిజన్ సమస్యలపై కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ పాదయాత్ర

### - పెండింగ్ పనులకు త్వరలో శ్రీకారం..



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 9 వెలుతురు:**
అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శంషిగూడ, ఆదర్శ నగర్, సాయి చరణ్ కాలనీ, ఇంద్ర నగర్ ప్రాంతాల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులపై డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ సోమవారం పాదయాత్ర నిర్వహించారు. జీహెచ్‌ఎంసీ అధికారులతో పాటు స్థానిక కాలనీ వాసులతో కలిసి ఆయన వివిధ కాలనీల్లో పర్యటించి సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. పాదయాత్ర సందర్భంగా కొన్ని ప్రాంతాల్లో డ్రైనేజీ లైన్లు, సీసీ రోడ్లకు సంబంధించిన పనులు పెండింగ్‌లో ఉన్నట్లు గుర్తించారు. ఈ పనులను శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పి.ఎ.సి చైర్మన్ అరేకపూడి గాంధీ దృష్టికి తీసుకెళ్లి, అవసరమైన అనుమతులు సాధించి త్వరలోనే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ హామీ ఇచ్చారు. అలాగే పలు చోట్ల డ్యామేజ్ అయిన మన్‌హోల్ మూతలను తక్షణమే మార్చాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. స్ట్రీట్ లైట్స్, డ్రైనేజీ ఓవర్‌ఫ్లో, పారిశుధ్య సమస్యలు ఉన్నాయని కాలనీవాసులు తెలియజేయగా వాటిని అత్యవసరంగా పరిష్కరించాలని అధికారులతో సమన్వయం చేసుకున్నారు. డివిజన్ సమగ్ర అభివృద్ధే తమ లక్ష్యమని, దశలవారీగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు, జీహెచ్‌ఎంసీ అధికారులు ఎస్.ఆర్.పి నాగేశ్వర నాయక్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవి కుమార్, యూబీడీ నాగరాణి, ఎంటమాలజీ సూపర్వైజర్ డి. నరసింహులు, వాటర్ వర్క్స్ సూపర్వైజర్లు శ్రీనివాస్, శివ, స్ట్రీట్ లైట్స్ సూపర్వైజర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నమయ్య జిల్లాలో బర్డ్ ఫ్లూ కలకలం

**అన్నమయ్య,ఫిబ్రవరి9( వెలుతురు):**
అన్నమయ్య జిల్లాలో బర్డ్ ఫ్లూ కలకలం రేపుతోంది. సదుం మండలంలో బర్డ్ ఫ్లూ ఉన్నట్టు నిర్ధారణ కావడంతో ఫామ్‌లలోని కోళ్లను అధికారులు చంపి పూడ్చేస్తున్నారు. బర్డ్ ఫ్లూ సోకిన ప్రాంతాల్లో అధికారులు పర్యటిస్తున్నారు. సదుం, అమ్మగారిపల్లి, కంభంవారిపల్లి, పుట్టావాండ్లపల్లిలో అధికారులు శానిటేషన్ చేపట్టారు. మరోవైపు ?. చిత్తూరు జిల్లా కార్వేటి నగరంలోనూ బర్డ్ ఫ్లూ కలకలం రేగింది. ఓ ఫామ్‌లో రూ.17 లక్షల విలువైన కోళ్లు మృతి చెందాయి.

## ఘనంగా మహా బోధి ఫ్రీ స్కూల్ తృతీయ వార్షికోత్సవ వేడుకలు....





**కూకట్ పల్లి, ఫిబ్రవరి 9 వెలుతురు:**
వెస్ట్ సాయి నగర్‌లోని మహా బోధి ఫ్రీ స్కూల్ తృతీయ వార్షికోత్సవ వేడుకలు వివేకానంద నగర్‌లోని వివేకానంద అపార్ట్‌మెంట్స్ కమ్యూనిటీ హాల్లో స్కూల్ డైరెక్టర్ గుండడి రవీందర్ కుమార్, ప్రిన్సిపల్ లావణ్య ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి, వెస్ట్ సాయి నగర్ అధ్యక్షులు జి. ప్రభాకర్, ఫౌండర్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు దశమంతరావు లు హాజరయ్యారు. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా జనంపల్లి పురంధర్ రెడ్డి మాట్లాడుతూ మహా బోధి ఫ్రీ స్కూల్‌లో చిన్నారులకు పటిష్టమైన విద్యా పునాది వేయడంలో యాజమాన్యం, ఉపాధ్యాయులు చూపుతున్న కృషి అభినందనీయమన్నారు. పిల్లలను క్రమశిక్షణతో పాటు ఆటపాటల ద్వారా ఉత్సాహంగా తీర్చిదిద్దుతున్న విధానం ప్రశంసనీయం అని పేర్కొన్నారు. స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ సంస్థ దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం రవీందర్ కుమార్ మాట్లాడుతూ చిన్నారులను కంటికి రెప్పలా కాపాడుతూ, పటిష్టమైన ఫౌండేషన్‌తో విద్యాబోధన చేస్తున్నామని తెలిపారు. విద్యతో పాటు ఆటపాటల ద్వారా పిల్లల్లో మానసిక ఉల్లాసం, ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భక్త మార్కండేయునికి ప్రత్యేక అభిషేకం





**వెలుతురు నారాయణఖేడ్ ఫిబ్రవరి 09 :**

సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ పట్టణ శివారులోని శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో స్వప్న అభిషేక్ షెట్కార్ లు, భక్తులు పాల్గొని చంద్రమౌళీశ్వరునికి అభిషేకం నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం వారు మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో చక్కటి మార్కండేయ, చంద్రమౌళీశ్వరుని ఆలయం నిర్మించారని ఆలయ సభ్యులను కొనియాడారు. అనంతరం భక్తులకు స్వప్న అభిషేక్ షెట్కార్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. కాగా స్వప్న అభిషేక్ షెట్కార్ లను ఆలయ కమిటీ పెద్దలు, పద్మశాలి సంఘం బాధ్యులు శాలువా పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు,ఆలయ కమిటీ సభ్యులు, బాధ్యులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను తీర్చడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ





**వెలుతురు నారాయణఖేడ్ ఫిబ్రవరి 09 :**

సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ మున్సిపల్ ఎన్నికల్లో గౌరవ ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి నారాయణఖేడ్ మున్సిపల్ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి గజ్జెల కాంతం ఈరోజు మున్సిపల్ పట్టణంలోని 14వ వార్డులలో అభ్యర్థి సుబర్ తరుణ్ణం గారికి మద్దతుగా గడప గడపకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. ప్రజలతో సమీపంగా మాట్లాడుతూ, వారి సమస్యలను విని, మున్సిపల్ అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. మున్సిపల్ ప్రజలతో గౌరవ ఎమ్మెల్యే ప్రతి ఇంటికీ వెళ్లి, ప్రజల సమస్యలకు వెంటనే పరిష్కారాలు చెప్పారు.పారదర్శకత, జవాబుదారీతనంతో పాలన ప్రజలకు అందించాలని ప్రతిపాదించారు; ఇది ప్రజలలో ఆనందాన్ని రేకెత్తించింది.పట్టణ అభివృద్ధి వివరాలుమున్సిపల్ ఎన్నికల ద్వారా 14వ వార్డులో రోడ్లు, నీటి సరఫరా, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలు మెరుగుపరచబడతాయని వివరించారు.పేదలకు ఇళ్లు, ఆరోగ్య శ్రీ, సంక్షేమం కార్యక్రమాలు అమలుకు ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు; ఇది పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుందనీ ఎమ్మెల్యే అన్నారు గత 10 సంవత్సరాలుగా డ్రైనేజీ నీరు త్రాగునీరు కలుస్తూ స్థానిక ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు ఈ సమస్యల పై స్పందించి సమస్యల పరిష్కారం చూపుతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో వారితోపాటు మున్సిపల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రత్యేక ఆకర్షణగా సీతమ్మ జడకొప్పు



**వెలుతురు నారాయణఖేడ్ ఫిబ్రవరి 09 :**

సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ పట్టణ శివార్లోని శ్రీ భక్త మార్కండేయ వార్షికోత్సవ సందర్భంగా ఫిబ్రవరి 23 తేదీన వైభవంగా నిర్వహించనున్న ఆలయ వార్షికోత్సవంలో భాగంగా పద్మశాలి సంఘం మహిళా విభాగం మహిళలు ఆలయ ప్రాంగణంలో కోలాటం ప్రాక్టీస్ తుర్కపల్లి శ్రీకాంత్ మాస్టర్ ఆధ్వర్యంలో కొనసాగుతుంది. కాగా మన ఆచార సాంప్రదాయాలలో,సనాతన హిందూ ధర్మం, భక్తిశ్రద్ధలతో మమేకమైన సీతమ్మ వారి జడ కొప్పు కోలాటం కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. కోలాటం ప్రాక్టీస్ లో పద్మశాలి సంఘం మహిళలు పాల్గొన్నారు.

# ఉచిత కంటి పరీక్ష శిబిరం



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 09:**

పెన్షనర్స్ అసోసియేషన్ రామన్నపేట ఆధ్వర్యంలో మ్యాక్స్ విషన్ సూపర్ స్పెషాలిటీ కంటి హాస్పిటల్ ద్వారా కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో కంటి పరీక్షలు జరిగినాయి. ఈ కార్యక్రమం లో సర్పంచ్ గరిక సత్య నారాయణ రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారని పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రాంరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎం.డీ.జమీరొద్దీన్,అశోక్ పెన్షనర్ అసోసియేషన్ కార్యదర్శి గోదాసు అంజయ్య,సూర్యనారాయణ కోశాధికారి,గోవర్ధనాచారి ఉపాధ్యక్షులు,బొడ్డు వెంకటేష్ జిల్లా కార్యదర్శి,ఎస్.నరసింహ టి పి సభ్యులు, బి బి ఎస్ రావు,తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ మున్సిపల్ ఎన్నికల్లో బీసీలు ఎక్కువ సంఖ్యలో కౌన్సిలర్ లుగా గెలవాలి

## రాజకీయ పార్టీలను చూడొద్దు బీసీనా కాదా అని చూసి ఓటేయ్యండి

## బీసీల ఓట్లు బీసీలకే వేయాలి అనే గోడ పత్రికలను పూలే విగ్రహం వద్ద విడుదల చేసిన బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్

**మిర్యాలగూడ వెలుతురు ఫిబ్రవరి 09:**

ఈ నెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో రాజకీయ పార్టీలకు అతీతంగా జనరల్ స్థానాలలో బరిలో నిలబడిన బీసీలను గెలిపించాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ వెల్లడించారు. బీసీల ఓట్లు బీసీలకే వేయాలి అనే గోడ పత్రికను స్థానిక పూలే విగ్రహం వద్ద విడుదల చేసిన అనంతరం లింగంగౌడ్ మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలో 50 శాతం పైగా బీసీలు ఉన్నారని జనరల్ స్థానాల్లో నిలబడ్డ బీసీలందరిని పార్టీలు చూడకుండా బీసీల కాదా అని చూడాలని అన్నారు. మిర్యాలగూడ మున్సిపాలిటీలో ఎక్కువ సంఖ్యలో బీసీలు కౌన్సిలర్ గా గెలిచి బీసీల ఆత్మ గౌరవాన్ని చాటాలని అన్నారు. ఇంకా ఎన్ని సంవత్సర్సరాలు బానిసలుగా బతుకుదామని అన్నారు.మాజీ, ప్రస్తుత మంత్రులు, ఎంపీ లు ఎమ్మెల్యేలు అంతా అగ్రికులాల వారేనని కనీసం మనం బీసీలం కౌన్సిలర్లుగా కూడా కాలేమా



అని ప్రతి ఒక్క బీసీ ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. అగ్రకులాలకు లేని పార్టీల పట్టింపులు బీసీలకు ఎందుకు అని మనకు మనం ప్రశ్నించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో,:బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యర్రబెల్లి దుర్గయ్య రజక, బీసీ యువజన సంఘం పట్టణ కార్యదర్శి దోనేటి శేఖర్ ముదిరాజ్, బీసీ మహిళా సంఘం జిల్లా కార్యదర్శి బంటు కవిత, బీసీ యువజన నాయకులు ఎస్సి నాయుడు, దాసరాజు శ్రీనివాస్ కే.కోటయ్య, శాంతిబాబు, గోవింద్, సాగర్, బాలునాయక్, జహంగీర్, కొండల్, సామియిల్, సతీష్, ఎల్లేష్, జావీద్ తదితరులు పాల్గొన్నారు

# ఖేడ్ లో బిఆర్ఎస్ జోరుగా ప్రచారం





**వెలుతురు నారాయణఖేడ్ ఫిబ్రవరి 09 :**

సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ మున్సిపల్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మరియు మాజీ జడ్పీ చైర్మన్ మంజుశ్రీ జయపాల్ రెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా నారాయణఖేడ్ మున్సిపాలిటీలో 11,14వ వార్డులలో ఇంటింటి ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరిన గౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి మరియు మాజీ జడ్పీ చైర్మన్ మంజుశ్రీ జయపాల్ రెడ్డి 11వ వార్డు అభ్యర్థిగా వర్ష నగేష్ కారు గుర్తుకు. 14వ వార్డు అభ్యర్థిగా అమ్రిన్ ముజామిల్ గారి గుర్తుకు. ఓట్లను వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ... నారాయణఖేడ్ పట్టణంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ ఆయాంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు గల్లి గల్లికి సిసి రోడ్లను, ప్రతి ఇంటికి తాగడానికి నల్ల కలెక్షన్లు ఇచ్చి నీటిని అందించిన ఘనత మాకే దక్కుతుందని తెలిపారు. నారాయణఖేడ్ పట్టణంలో 100 పడకల ఆసుపత్రి, ఆక్సిజన్ పార్క్, ఏర్పాటు చేశామని తెలిపారు.



# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికి హామీ

## పెండింగ్ వేతనాలు, ID కార్డులు వారంలో ఇస్తామని డీఎల్పీఓ స్పష్టం...

**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 09:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ డివిజన్ పరిధిలోని గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ సమస్యలపై డీఎల్పిఓతో సిఐటియు నాయకులు కీలక చర్చలు జరిపారు. గ్రామపంచాయతీ కార్మికులకు మూడు నెలల నుంచి ఏడు నెలల వరకు వేతనాలు పెండింగ్‌లో ఉండటంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో, ఈ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో గత కొంతకాలంగా పలుమార్లు అధికారులకు వినతులు సమర్పించారు. ఈ క్రమంలో ఈరోజు డీఎల్పిఓ తో సిఐటియు బృందం చర్చలు జరిపిన సందర్భంగా, పెండింగ్‌లో ఉన్న వేతనాలు మరియు గుర్తింపు



కార్డులు ఈ వారంలోనే అందజేస్తామని డీఎల్పిఓ స్పష్టమైన హామీ ఇచ్చారు. అంతేకాకుండా గ్రామపంచాయతీ కార్మికులకు అవసరమైన బెల్లం, సబ్బులు, నూనెలు, గ్లౌజులు, షూస్ తదితర రక్షణ సామగ్రిని కూడా ఈ నెలలోనే అందించి సమస్యలను పూర్తిగా పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. మహిపాల్ మాట్లాడుతూ, నెలల తరబడి వేతనాలు ఇవ్వకుండా కార్మికులు ఎలా జీవనం కొనసాగిస్తారని ప్రశ్నించారు. డీఎల్పిఓ ఇచ్చిన హామీ మేరకు వెంటనే పెండింగ్ వేతనాలు విడుదల చేసి, భవిష్యత్తులో ప్రతి నెలా సమయానికి వేతనాలు వచ్చేలా శాశ్వత చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తక్కువ జీతాలతో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులను ఇబ్బంది పెట్టకుండా, అన్ని గ్రామాల్లో కార్మికులకు ఒకే విధంగా వేతనాలు చెల్లించాలని కోరారు. ప్రస్తుతం ప్రతినెల వేతనాలు రాకపోవడం వల్ల పెద్ద ఎత్తున కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గ్రామాల మధ్య వేతనాల్లో అసమానతలు ఉండటం మరింత సమస్యగా మారిందని సిఐటియు నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సిఐటియు గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఆనంద్ నర్సింలు, జయరాజు, యేసు తదితరులు పాల్గొన్నారు.

# గతంలో నేను ఎమ్మెల్యే గా ఉండి 45కోట్ల తో చిట్యాల మున్సిపాలిటీని అభివృద్ధి చేసిన

## - ఇప్పుడున్న ఎమ్మెల్యే వేముల వీరేశం 25 నెలల కాలంలో ఎన్ని నిధులు తెచ్చిరో చిట్యాల ప్రజలకు చెప్పాలి

**నార్కట్ పల్లి వెలుతురు ఫిబ్రవరి 09:**

చిట్యాల మున్సిపాలిటీలో విలేఖరుల సమావేశం నిర్వహించిన నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు, గ్యారెంటీలను ప్రజల ముందుకు తీసుకెళ్లి ఎండగట్టాము. బిఆర్ఎస్ పార్టీ పై ప్రజల్లో మంచి స్పందన, విశేష ఆదరణ లభిస్తోంది. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలు, 6 గ్యారంటీలపై ప్రభుత్వాన్ని స్థానిక ఎమ్మెల్యేను ప్రశ్నించగా సరైన సమాధానం చెప్పకుండా ఇన్ని రోజులు తప్పించుకున్నారు. ప్రజల పక్షాన నిలబడి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు బిఆర్ఎస్ పార్టీగా ప్రశ్నిస్తూనే ఉంటాం. చిట్యాల మున్సిపాలిటీకి కేసీఆర్ హయంలో తాము చేసిన అభివృద్ధి పనులు ప్రజల కళ్లముందే కనిపిస్తుంది. మేము మంజూరు చేసిన పనులను శంకుస్థాపనలు చేయడం, మేము తెచ్చిన నిధులను వారు



తెచ్చాం అని గప్పాలు కొట్టడం తప్ప స్థానిక ఎమ్మెల్యే చేసిందేమీ లేదు. నేను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో అమృత్ స్కీమ్ కింద 29-09-2023 నాడు రూ.12.5 కోట్లు మంజూరు చేశాం. అయితే కాంగ్రెస్ ఎమ్మెల్యే మాత్రం తానే మంజూరు చేశానని అబద్ధాలు చెబుతూ ప్రజలను మోసం చేస్తున్నారు.. అభివృద్ధి, నిధుల విషయంలో స్థానిక ఎమ్మెల్యే ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారు.. కేసీఆర్ హయాంలో చిట్యాల మున్సిపాలిటీకి మొత్తం రూ.45 కోట్లు మంజూరు చేశాం. ఆ నిధులతోనే చిట్యాల మున్సిపాలిటీని రాష్ట్రంలో అన్నిరంగాలలో అభివృద్ధి చేశాం. కాంగ్రెస్ ఎమ్మెల్యే గెలిచి రెండేళ్లు దాటినా ఉన్న నిధులను ఆ నిధులను సక్రమంగా వినియోగించుకోలేదు. ఎన్నికలు వస్తేనే బతుకమ్మ చీరలు, రేషన్ కార్డులు అంటూ ప్రజలను మోసం చేస్తున్నారు. అభివృద్ధి విషయాలు మాట్లాడలేక వ్యక్తిగత జీవితాలపై దూషణలకు దిగుతున్నారు. గత ఐదేళ్లలో చిట్యాల మున్సిపాలిటీలో తాము చేసిన పనులన్నీ ప్రజలకు తెలుసు. చిట్యాల మున్సిపాలిటీకి మీరు ఏం చేశారో చెప్పమని విసిరిన సవాల్‌ను ఇప్పటికీ స్వీకరించలేదు. చేసిన పనులు చూపించలేక మాటలు మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ మాయమాటలకు మోసపోకుండా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను.

# మిర్యాలగూడ నియోజకవర్గ సర్వసభ్య సమావేశానికి శాలివాహన సంఘము కరపత్ర ఆవిష్కరణ

**మిర్యాలగూడ ఫిబ్రవరి 09 వెలుతురు:**

మిర్యాలగూడ నియోజకవర్గంలో మొత్తం 5 మండలాలు,మిర్యాలగూడ టౌన్ పరిధిలో 48 వార్డులు కలవు.నియోజకవర్గంలోని మండలాలలో గ్రామ కమిటీలను ఏర్పాటు చేసి, మండల కమిటీలతో పాటు టౌన్ కమిటీని ఎన్నుకునే ఉద్దేశ్యంతో మిర్యాలగూడ నియోజకవర్గ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ సమావేశం తేదీ : 22-02-2026 (ఆదివారం) సమయం : ఉదయం 10.00 గంటలకు వేదిక,మాత్మ జ్యోతిరావు పూలే బీసీ భవన్,చీఫ్రా క్యాంప్,మిర్యాలగూడ,నల్గొండ జిల్లా నందు జరగనుంది.ఈ సందర్భంగా వేములపల్లి గ్రామంలో సమావేశానికి సంబంధించిన కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం,మిర్యాలగూడ నియోజకవర్గ ఇన్‌చార్జి జమ్మిశెట్టి వేణుగోపాల్,కామిశెట్టి శ్రీనివాస్,ధూపాటి హరికృష్ణ,నియోజకవర్గ నాయకులు కుందనపెల్లి బాలకృష్ణ,గ్రామ నాయకులు మల్లి కట్టిన గణేష్,



లచ్చయ్య,ఆంజనేయులు,నగేష్,రమేష్, నవీన,తోట సాంబయ్య, తోట అశోక్,ధూపాటి రామకృష్ణ,మల్లికశీటి గణేష్ మరియు గ్రామంలోని కులస్తులు పాల్గొన్నారు.తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ నడికూడ జయంత్ రావు గారి నాయకత్వంలో,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్కాజిగిరి దయానంద్,రాష్ట్ర కోశాధికారి ఆమంచి రాజలింగం,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం,రాజకీయ విభాగం రాష్ట్ర అధ్యక్షులు రాచకొండ కృష్ణయ్య,యువత విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఏరుకొండ శ్రీనివాస్,విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఖమ్మంపాటి సత్యనారాయణ,రాష్ట్ర కమిటీ సూచనల మేరకు నల్గొండ జిల్లా కన్వీనర్ రాధారపు బిక్షపతి,గంగాధర వెంకటేశ్వర్లు మరియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మిర్యాలగూడ నియోజకవర్గంలోని 5 మండలాలు, గ్రామ కమిటీలు,మిర్యాలగూడ టౌన్ కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని కులస్తులందరూ సహకరించి విజయవంతం చేయగలరని వారు మనవి చేశారు.

# కామారెడ్డి మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఖాయం

## ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ శారద



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు)9**

పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీషబ్బీర్ మహిళ కమిషన్ చైర్పర్సన్ నేరెళ్ల శారద విలేకరుల సమావేశం సోమవారం నిర్వహించారు ఈ సందర్భంగా షబ్బీర్ అలీ గారు మాట్లాడుతూ కామారెడ్డి, నిజామాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ క్లీన్ స్వీప్ చేస్తుందన్నారు. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ప్రచారం ముగిసిన సందర్భంగా, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వం, పాలనపై ప్రజల్లో ఉన్న భారీ సానుకూలతతో కామారెడ్డి, నిజామాబాద్‌లలో కాంగ్రెస్ స్పష్టమైన మెజారిటీ సాధిస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పడిన కేవలం రెండేళ్లలోనే చూపిన అభివృద్ధి, పాలనా రికార్డు వల్ల కాంగ్రెస్ పార్టీకి అఖండ మద్దతు లభిస్తోందని అన్నారు. క్షేత్రస్థాయిలో స్పందన అద్భుతంగా ఉంది. దాదాపు రెండు వంతుల మెజారిటీ దిశగా మేము వెళ్తున్నాం అని ఆయన ప్రకటించారు. కామారెడ్డిలోని 49 వార్డులకు గాను 45 వార్డుల్లో పర్యటించి, ప్రతిరోజూ 12 వార్డుల్లో ముమ్మరంగా సమావేశాలు నిర్వహించాము 10 ఏళ్ల పాలనలో ఏమీ చేయని వారిని, ఎన్నికైన తర్వాత కనిపించకుండా పోయిన వారిని ప్రజలు తిరస్కరిస్తున్నారని ఆయన అన్నారు. రూ. 500లకే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, పాత రేషన్ కార్డుల పునరుద్ధరణ వంటి హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిందని గుర్తు చేశారు. కామారెడ్డి అభివృద్ధి కోసం రూ. 200 కోట్ల ప్రతిపాదనలు పంపగా, చాలా వరకు మంజూరయ్యాయని తెలిపారు. ఇందులో ఇందిరా గాంధీ స్టేడియంలో ఇండోర్ స్టేడియం (రూ. 8 కోట్లు), అండర్ గ్రౌండ్ విద్యుత్ సబ్ స్టేషన్లు, గోదావరి తాగునీటి సరఫరా పెంపు (మార్చి చివరి నాటికి 10 మీణ) "వరదల్లో ప్రజలు చనిపోతుంటే.. 'వరదలు వస్తుంటాయి, ప్రజలు చనిపోతుంటారు' అని మాట్లాడటం బాధ్యతారాహిత్యం. బాధ్యత గల నాయకులు మాట్లాడే తీరు ఇది కాదు. అలాగే, అభివృద్ధి పనులపై బీజేపీ ఎమ్మెల్యే ఆసక్తి చూపడం లేదని, సర్వేల పేరుతో కాలయాపన చేస్తున్నారని ఆయన ఆరోపించారు. పదేళ్ల కాలంలో ఒక్క ప్రభుత్వ ఉద్యోగం కూడా ఇవ్వకుండా నిరుద్యోగులను బీఆర్ఎస్ మోసం చేసిందని మండిపడ్డారు. అంతర్గత అంచనాల ప్రకారం.. కామారెడ్డిలో కాంగ్రెస్ 32 నుండి 35 వార్డులను గెలుచుకుని, సొంతంగా మున్సిపాలిటీని కైవసం చేసుకుంటుందని షబ్బీర్ అలీ జోస్యం చెప్పారు. కులమతాల రాజకీయాలకు తావు లేకుండా, నిజమైన అభివృద్ధిని కాంక్షించి కాంగ్రెస్‌కు ఓటు వేయాలని ఆయన ఓటర్లను కోరారు.

## 31 వ వార్డులో జోరుగా ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థిని పాక జ్ఞానేశ్వరి రవిప్రసాద్





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు)9**

కామారెడ్డి పట్టణంలోని 31 వ వార్డులో కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థిని పాక జ్ఞానేశ్వరి రవిప్రసాద్ సోమవారం నాడు ఇంటింటికి తిరుగుతూ జోరుగా ప్రచారం నిర్వహించారు.గతంలో కౌన్సిలర్ గా ఉన్నపుడు ఇదే 31 వార్డు లో అభివృద్ధి చేశానన్నారు.గత 5 సంవత్సరాలలో 68 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు చేశామన్నారు.రాబోయే 5 ఏళ్లలో కోటి ఇరవై లక్షలతో 3 కొత్త వాటర్ ట్యాంకులు నిర్మిస్తామని,అవసరమైన చోట్ల 8 గల్లి లలో సి సి రోడ్లు,మురికి కాల్వలు, కొత్త రోడ్లు, పైప్ లైన్ విస్తరణ పనులు చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు,31 వ వార్డు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సమ్మె నోటీసు అందజేసిన అంగన్వాడీలు.

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 09:**



ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో అంగన్వాడీ ఆయాలు టీచర్లు అధిక సంఖ్యలో పాల్గొనాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు నకిరేకంటి రాము అంగన్వాడీ టీచర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు గట్టు లలిత తెలిపారు. సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె నోటీసులు స్థానిక సిడిపిఓ కార్యాలయంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ కనీస పనికి కనీస వేతనం చెల్లించాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని, స్కీం వర్కర్లకు ఆరోగ్య భద్రత ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో అంగన్వాడి టీచర్లు హెల్పర్లు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వర్కాల రేణుక, బోళ్ల కవిత వంగాల మారయ్య తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్స్ కార్మికుల మెడకు ఉరితాళ్ళు

### - 12న జరిగే సమ్మెలో కార్మికులంతా పాల్గొనాలి.

### - సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం.

రామన్నపేట వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 09: కార్మికుల మెడలకు ఉరితాడులా మారిన లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని ఈ నెల 12న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మిక లోకమంతా పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లూరి మల్లేశం పిలుపునిచ్చారు. సమ్మె జయప్రదం కోరుతూ రామన్నపేట సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో మండల స్థాయి సదస్సు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మల్లేశం మాట్లాడుతూ దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాస్తూ మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కార్డులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తక్కువ వేగతనంతో ఎక్కువ పని చేయించుకుని వారానికి 72 గంటల పనిని ముందుకు తీసుకొస్తూ హక్కులు అణిచివేయబడుతున్నాయాన్నారు. కార్మికులు హక్కుల పరిరక్షణ కోసం యాజమాన్యాల వేధింపులను అరికట్టడం కోసం యూనియన్ గా ఏర్పడే పరిస్థితి లేకుండా నూతన లేబర్ కోడ్స్ ఉన్నాయని. కార్మికుల హక్కుల్ని కళ రాస్తూ కార్పొరేట్లకు ఎర్రతి వాచీ పరిచే విధంగా బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తుందని. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక నియంతృత్వ పోకడపై సంఘటిత అసంఘటిత కార్మికులు మిలితమై పోరాటానికి సన్నద్ధం కావాలని అన్నారు. అన్ని రంగాల కార్మికులు 12న జరిగే సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు బొడ్డుపల్లి వెంకటేశం అధ్యక్షుడు



జరిగిన ఈ సదస్సులో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నకిరేకంటి రాము, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బందెల బిక్షం, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు వంగాల మారయ్య, ట్రాన్స్ పోర్ట్ యూనియన్ మండల గౌరవ అధ్యక్షుడు పల్లె సత్యం,జినుక లింగయ్య,గోగు మహేష్, చిత్ర కంటి శోభ, పుట్టల నాగరాజు,నల్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కుష్ఠ వ్యాధి నిర్మూలన కార్యక్రమం లో భాగంగా కుష్ఠ వ్యాధి పైన అవగాహన, ప్రతిజ్ఞ

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 09:**



గ్రామం కొమ్మాయిగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్ ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. తదినంతారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కుష్ఠి వ్యాధి పైన అవగాహన ప్రతిజ్ఞ చేయించినారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ గోపాల్ మాట్లాడుతూ వ్యాధి లక్షణాలు, ట్రీట్మెంట్, నివారణ చర్యల గురించి తెలియజేసినారు. ఈ కార్యక్రమం లో వార్డ్ సభ్యులు, సెక్రటరీ, రామన్నపేట వైద్యధికారి డాక్టర్ అనిత ఏఎన్ఎం సాదియా, హెడ్ మాస్టర్ మురళీధర్ ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆశ వర్కర్ కళావతి, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.ు

## కీసరగుట్ట బ్రహ్మోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా యంత్రాంగం

### వివిధ శాఖలకి జిల్లా కలెక్టర్ మనూ చౌదరి ఆదేశం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి (వెలుతురు న్యూస్):**

కీసర శ్రీరామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో విఐపి దర్శనాలతో సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆదేశించారు. కీసర శ్రీ రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 13 వ తేదీ నుంచి 18వ తేదీ వరకు జరగనున్న నేపథ్యంలో సోమవారం కీసర గుట్టకు వెళ్ళిన కలెక్టర్ మన చౌదరి, మల్కాజ్గిరి డిసిపి శ్రీధర్ , ట్రాఫిక్ డిసిపి రాహుల్ రెడ్డి ఐపీఎస్, ఆర్డీఓ రాజేష్, ఆలయ కమిటీ చైర్మన్ తటాకం వెంకటేష్, ఆలయ ఈవో సుధాకర్ రెడ్డి లతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ పండితులు పూర్ణ కుంభంతో కలెక్టర్ కు స్వాగతం పలికారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో గల సమావేశ మందిరంలో కలెక్టర్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు సౌకర్యవంతంగా ఉండేందుకు క్యూలైన్ లను పెంచాలన్నారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున ఆర్టీసీ బస్సులు పెంచాలన్నారు. భద్రతా లోపం తలెత్తకుండా పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు నిర్వహించాలన్నారు. భక్తులకు అత్యవసర చికిత్సకై



అవసరమైన వైద్య సిబ్బంది, మందులు అందుబాటులో ఉండాలన్నారు. బ్యారికేడ్, దర్శనం క్యూ లైన్, పార్కింగ్కు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, ప్రస్తుతం ఎండలు పెరుగుతున్నాయని అందుకు జాతరలో భక్తులకు అందుబాటులో అవసరమైన అన్ని చోట్ల త్రాగునీటిని అందుబాటులో ఉంచాలని వాటర్ వర్క్స్ వారికీ తెలిపారు. జాతరలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొంటారు ఎవరికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. దర్శనార్థం వచ్చే వృద్ధులు దివ్యాంగులకు ప్రత్యేక వాహన సదుపాయం కల్పించాలని ట్రాఫిక్ పోలీస్ అధికారులకు సూచించారు. జాతరలో పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా చూడాలని అందుకు సంబంధించి ఎప్పటికప్పుడు శానిటేషన్ చేయాలని ఈ విషయంలో అవసరమైన ప్రత్యేక ఏర్పాట్లు చేయాల్సిందిగా కలెక్టర్ తెలిపారు. కీసర గుట్ట బ్రహ్మోత్సవాల జాతరలో పూజ సామాగ్రి , ఆహార పదార్థాల నుంచి



మొదలుకొని అన్ని రకాల వస్తువుల విక్రయానికి సంబంధించి ధరలు భక్తులకు అందుబాటులో ఉండేలా చూడాలని, ఎక్కువ ధరలకు విక్రయించకుండా అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత శాఖ అధికారులు వ్యాపారులకు తెలపాలన్నారు. జాతర రోజుల్లో ఆలయ పరిసరాల్లో అగ్నిమాపక సిబ్బందితో పాటు ఫైరింజన్ను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కీసర ఆలయంకు సంబంధించి ఏమైనా ఇబ్బందులు, సమస్యలు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురావాలని ఆలయ ఈవో, ఛైర్మన్ కు తెలిపారు. మహాశివరాత్రికి కీసరగుట్టలో రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి విజయవంతం చేయాలని కలెక్టర్ సమావేశంలో స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన విహార యాత్రలు విద్యార్థులకు ఆనందంతో పాటు ప్రత్యక్ష అనుభవాలను కల్గిస్తాయి

### - జిల్లా పరిషత్ దండుమైలారం పాఠశాల జిహెచ్ఎం గోవర్ధన్

**ఇబ్రహీంపట్నం వెలుతురు ఫిబ్రవరి 9:**



ఇబ్రహీంపట్నం మండలం లోని జిల్లా పరిషత్ పాఠశాలదండు మైలారం రాజస్వప్రధానో పాధ్యా యు లు వి.గోవర్ధన్ సార్ ఆధ్వర్యంలోపాఠశాల ఉపాధ్యా య బృందం మరియు 10 వ తరగతి విద్యార్థులు ఆదివా రం నాడు విజ్ఞాన విహార యాత్రకు నాగార్జున సాగర్ కు వెళ్ళడం జరి గింది ఈ యాత్రలో భాగంగా పాఠశాల బృందం నాగార్జునసాగర్. డ్యాంనాగార్జున సాగర్ పవర్ హౌస్, బుద్ధవనం మరియుఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నాగార్జున కొండను లాంచిలోవెళ్ళి సందర్శించా రుఈ సందర్భంగా పాఠశాల జిహెచ్ఎం గోవర్ధన్ సార్ మాట్లాడుతూ విజ్ఞాన విహార యాత్రలు విద్యార్థులకు ఆ నం దంతో పాటుప్రత్యక్ష అనుభవాలను కలిగించడం మరియు విద్యా పట్ల ఉ త్సాహాన్ని నింపుటలో చాల బాగా ఉపయోగపడతాయని అన్నారు.ఈయాత్రలో రంగారెడ్డి జిల్లా సీఎంఓ వెంకటేష్ సార్, టీచర్ లు శ్రీనివాస్ శ్రీదేవిరామకృష్ణ వెంకటరమణలింగమయ్యరామేశ్వ రీపూజరి రమేశ మరియు పాఠశాల విద్యార్థులుపాల్గొన్నారు.

## మడకశిరలో చిరుత సంచారం

**శ్రీసత్యసాయి,ఫిబ్రవరి9( వెలుతురు):**

శ్రీసత్యసాయి జిల్లాలో చిరుత కలకలం సృష్టిస్తోంది. మడకశిర మండలం ఎల్లోటి గ్రామ పరిసరాల్లో చిరుత సంచారంతో గ్రామస్థులు, రైతులు భయాందోళన చెందుతున్నారు. ఓ పొలం వద్ద చిరుత వేటాడిన జింక కళేబరం కనిపించింది. వెంటనే ఓ రైతు.. అటవీ శాఖ అధికారులకు ఈమేరకు సమాచారం అందించారు.దీంతో వారు ఆ ప్రదేశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి చిరుత ఆనవాళ్లు ఉన్నట్లు గుర్తించారు. అనంతరం జింక కళేబరాన్ని దహనం చేశారు. ఎల్లోటి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి మధ్యలోని అటవీ ప్రాంతంలో కొన్ని రోజుల క్రితం మేక, కుక్కపై చిరుత దాడి చేసి చంపింది. ఇప్పుడు జింక కళేబరం లభ్యం కావడం ఆందోళన కలిగిస్తోందని స్థానికులు తెలిపారు. ప్రజలకు ఎలాంటి హాని జరగకుండా అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# వికాసమే లక్ష్యం.. సేవే సంకల్పం

### 4వ వార్డులో బీజేపీ అభ్యర్థి మంజుల నర్సింహా రెడ్డి విస్తృత ప్రచారం...



**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 09:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని 4వ వార్డును అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యంగా బీజేపీ బలపరిచిన అభ్యర్థి బసంత్‌పూర్ మంజుల నర్సింహా రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని మరింత ఉద్ధృతం చేశారు. మున్సిపల్ ఎన్నికల చివరి రోజైన సోమవారం జహీరాబాద్ పట్టణ2 బీజేపీ అధ్యక్షులు రమేష్ రెడ్డి బసంత్‌పూర్‌తో కలిసి వార్డులో ఇంటింటి ప్రచారం, రోడ్ షోలతో ప్రజలను నేరుగా కలిశారు. ఈ సందర్భంగా మంజుల నర్సింహా రెడ్డి మాట్లాడుతూ, 4వ వార్డులో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత క్రమంలో పెద్దపీట వేస్తానని స్పష్టం చేశారు. పట్టణంలోనే మురికి, చెత్త రహిత వార్డుగా తీర్చిదిద్దేందుకు మూడంచెల ప్రణాళికతో పని చేస్తానని తెలిపారు. తాగునీరు, డ్రైనేజీ, సీసీ రోడ్లు, వీధి దీపాలు వంటి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించి, వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన ధ్యేయమని చెప్పారు. కులమతాలకు అతీతంగా నిస్వార్థంగా సేవలందిస్తానని, ప్రజలు ఎప్పుడు అవసరమైనా తనను సంప్రదించవచ్చని హామీ ఇచ్చారు. ప్రజాస్వామ్యంలో ఓటే ప్రజలకు బలమైన ఆయుధమని, ఓటుతో ఇచ్చే తీర్పే అభివృద్ధికి దిశానిర్దేశం చేస్తుందని పేర్కొన్నారు. తన కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు 4వ వార్డు అభివృద్ధి కోసం పనిచేస్తానని, ఇచ్చిన ప్రతి హామీ అమలు కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఈ నెల 11న జరిగే జహీరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ కమలం గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని మద్దతు తెలిపారు.

## కల్తీ నెయ్యి వ్యవహారం

### - అలిపిరి వద్ద ధార్మిక సంఘాల ఆందోళన

**తిరుపతి,ఫిబ్రవరి9( వెలుతురు):**

అలిపిరి గరుడ సర్కిల్ వద్ద హిందూ ధార్మిక సంఘాలు సోమవారం నిరసనకు దిగాయి. వైసీపీ హయాంలో తిరుమలలో చేసిన పాపాలు ఒప్పుకోవాలంటూ నినాదాలు చేశాయి. టెంకాయలు కొట్టి క్షమించు దేవుడా అంటూ వేడుకున్నాయి. శ్రీవారి ప్రసాదాన్ని కల్తీ చేసిన హిందూ ద్రోహులను క్షమించకూడదని హెచ్చరించాయి. ఏడుకొండల స్వామి లడ్డూ ప్రసాదాన్ని కల్తీ చేసిన వైసీపీని ప్రజలు స్వచ్ఛందంగా బహిష్కరించాలని పిలుపునిచ్చాయి. స్వామివారి లడ్డూ ప్రసాదం కల్తీ పాపం కాదని.. మహా పాపమని హిందూ ధార్మిక సంఘాలు ఆందోళన వ్యక్తం చేశాయి. ప్రసాదం కల్తీ చేయడమంటే భక్తుల విశ్వాసంపై దాడి చేసినట్లేనని చెప్పుకొచ్చాయి. కుట్రపూరితంగా కల్తీ చేసిన గత వైసీపీ ప్రభుత్వానికి హిందువులే బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చాయి. తిరుమల క్షేత్రంపై జరిగిన కుట్రలపై విచారణ జరపాలని డిమాండ్ చేశాయి. తిరుమలపై దాడి జరిగితే హిందువులంతా గొంతెత్తాలని, వైసీపీ నేతలు వేంకటేశ్వరస్వామికి, శ్రీవారి భక్తులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశాయి. కల్తీ నెయ్యి వ్యవహారంపై త్వరలోనే రాష్ట్రపతిని కలుస్తామని హిందూ ధార్మిక సంఘాలు స్పష్టం చేశాయి.

# వికాసమే లక్ష్యం.. సేవే సంకల్పం

**- 4వ వార్డులో బీజేపీ అభ్యర్థి మంజుల నర్సింహా రెడ్డి విస్తృత ప్రచారం...**



**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 09:**



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని 4వ వార్డును అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యంగా బీజేపీ బలపరిచిన అభ్యర్థి బసంత్‌పూర్ మంజుల నర్సింహా రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని మరింత ఉధృతం చేశారు. మున్సిపల్ ఎన్నికల చివరి రోజైన సోమవారం జహీరాబాద్ పట్టణ2 బీజేపీ అధ్యక్షులు రమేష్ రెడ్డి బసంత్‌పూర్‌తో కలిసి వార్డులో ఇంటింటి ప్రచారం, రోడ్ షోలతో ప్రజలను నేరుగా కలిశారు. ఈ సందర్భంగా మంజుల నర్సింహా రెడ్డి మాట్లాడుతూ, 4వ వార్డులో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత క్రమంలో పెద్దపీట వేస్తానని స్పష్టం చేశారు. పట్టణంలోనే మురికి, చెత్త రహిత వార్డుగా తీర్చిదిద్దేందుకు మూడంచెల ప్రణాళికతో పని చేస్తానని తెలిపారు. తాగునీరు, డ్రైనేజీ, సీసీ రోడ్లు, వీధి దీపాలు వంటి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించి, వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన ధ్యేయమని చెప్పారు. కులమతాలకు అతీతంగా నిస్వార్థంగా సేవలందిస్తానని, ప్రజలు ఎప్పుడు అవసరమైనా తనను సంప్రదించవచ్చని హామీ ఇచ్చారు. ప్రజాస్వామ్యంలో ఓటే ప్రజలకు బలమైన ఆయుధమని, ఓటుతో ఇచ్చే తీర్పే అభివృద్ధికి దిశానిర్దేశం చేస్తుందని పేర్కొన్నారు. తన కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు 4వ వార్డు అభివృద్ధి కోసం పనిచేస్తానని, ఇచ్చిన ప్రతి హామీ అమలు కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఈ నెల 11న జరిగే జహీరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ కమలం గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని మద్దతు తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికలవేళ సెలవు దినాలు

**- మేడ్చల్ జిల్లాలో సెలవు దినాలు ప్రకటించిన జిల్లా కలెక్టర్**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి (వెలుతురు న్యూస్) :**

మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలోని మున్సిపాలిటీలు మున్సిపల్ కార్పొరేషన్లకు 2వ సాధారణ ఎన్నికల నిర్వహణ లో భాగంగా పోలింగ్‌కు ముందురోజు అనగా 10.02.2026న, పోలింగ్ రోజున అనగా 11.02.2026న, ఓట్ల లెక్కింపు రోజున అనగా 13.02.2026న మెడ్చల్‌మల్కాజ్‌గిరి జిల్లాలో ఎన్నికల నోటిఫై చేసిన ప్రాంతాల్లో ఉన్న అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్ మరియు ప్రైవేట్ పాఠశాలలు/జూనియర్ కళాశాలలకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి సెలవు ప్రకటించారు. పోలింగ్/కౌంటింగ్ కోసం గుర్తించబడిన విద్యా సంస్థల భవనాలు షెడ్యూల్ ప్రకారం ఎన్నికల అధికారుల వినియోగానికి అందుబాటులో ఉంచాలని, పైన పేర్కొన్న తేదీలలో పోలింగ్ సిబ్బందికి అప్పగించాల్సిందిగా ఆదేశించారు.

# రోజు రోజుకు పెరిగిపోతున్న హనుమంతుడు..

**- ఈ ఆలయ రహస్యం ఓ అద్భుతం..!**

**- ఒక్కసారి దర్శిస్తే..!!**

**నమక్కల్ వెలుతురు ఫిబ్రవరి 09:**

మన దేశంలో హనుమాన్ ఆలయాలకు కొరత లేదు. కానీ, తమిళనాడులోని నమక్కల్ జిల్లాలోని నమక్కల్ హనుమాన్ ఆలయం మాత్రం యావత్ దేశం దృష్టిని ఆకర్షిస్తోంది. దీనికి కారణం ఇక్కడి హనుమాన్ విగ్రహం రోజురోజుకూ పరిమాణంలో పెరుగుతుండటమేనని భక్తులు చెబుతున్నారు. అందుకు అనుకూలంగానే ఇక్కడ హనుమంతుడికి పై కప్పు, గోపురం లేకుండానే ఉన్నాడు. దాదాపు 20 అడుగుల పొడవున్న ఈ భారీ ఏకశిలా విగ్రహం బహిరంగ ఆకాశం కింద అంత ఎత్తున నిలబడి ఉంటాడు. విశేషం ఏంటంటే..ఇక్కడ వెలసిన హనుమంతుడి విగ్రహానికి పైకప్పు నిర్మించడానికి గతంలో చేసిన ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయని స్థానికులు చెబుతారు. విగ్రహం నిరంతరం పెరుగుతూ ఉండటం వల్ల దానిపై పైకప్పు వేయడం సాధ్యం కాదని ఇక్కడి పూజారులు, భక్తులు గట్టిగా నమ్ముతారు. హనుమంతుడికి ఎదురుగా ఉన్న లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి కూడా పైకప్పు లేకపోవడం మరో ఆశ్చర్యం. నరసింహుడి ముందు చేతులు జోడించి నిలబడి ఉన్న ఆంజనేయుడు దాదాపు 1500 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ ఆలయం నామక్కల్ కొండల దిగువన ఉంది. ఇక్కడ, ఆంజనేయుడు చేతులు ముడుచుకున్న భంగిమలో భక్తులకు దర్శనమిస్తాడు. పురాణాల ప్రకారం హిరణ్యకశిపుడి మరణం తర్వాత ఈ ప్రదేశంలో నరసింహుడు కనిపించినప్పుడు, ఆంజనేయుడు తన దర్శనం కోసం ఇక్కడకు వచ్చాడని చెబుతారు. అందుకే హనుమంతుడు నరసింహుడిని దర్శనం చేసుకోవడానికి వీలుగా విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఆలయాన్ని సందర్శించడం వల్ల ఆధ్యాత్మిక శాంతి లభించడమే కాకుండా వ్యక్తిగత జీవితంలోని అనేక సమస్యల నుండి ఉపశమనం లభిస్తుందని నమ్ముతారు. చెడు అలవాట్లు లేదా మానసిక బలహీనతతో బాధపడేవారు ఇక్కడ ప్రార్థిస్తే అవి త్వరలోనే తొలగిపోతాయని కూడా నమ్ముతారు. 16వ శతాబ్దంలో రామచంద్ర నాయక్ నిర్మించిన నామగిరి కోట, ఆలయానికి సమీపంలో ఉన్న పర్యాటక ఆకర్షణ. ఇక్కడి రాతి శిల్పాలు, కొండపై ఉన్న ఎనిమిది చెరువులు అందరినీ ఆకర్షిస్తాయి. హనుమాన్ జయంతి, శ్రీరామనవమి సమయంలో ఇక్కడ పండుగ ఘనంగా జరుగుతుంది. మీరు ఎప్పుడైనా తమిళనాడును సందర్శిస్తే, సేలం మార్గంలో ఉన్న ఈ అద్భుతమైన ఆలయాన్ని సందర్శించడం మర్చిపోవద్దు.

# నియోజకవర్గాలకు గ్రేడ్లు

**విజయవాడ పశ్చిమకు ప్రథమస్థానం**

**అమరావతి,ఫిబ్రవరి9( వెలుతురు):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వివిధ అంశాల్లో 175 నిజోజకవర్గాలకు గ్రేడ్లు కేటాయించారు. వివిధ ఇండికేటర్లను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఈ ర్యాంకులను ప్రకటించింది. మొత్తం 175 ఎమ్మెల్యే నియోజకవర్గాల్లో ఏ ప్లస్ గ్రేడ్‌లో 21 నియోజకవర్గాలు, ఏ గ్రేడ్‌లో 153 నియోజకవర్గాలు, బి గ్రేడ్‌లో ఒక నియోజకవర్గం ఉన్నాయి.. అలాగే, 90 శాతం కంటే ఎక్కువ మార్కులు సాధించి ఏ ప్లస్ గ్రేడ్ దక్కించుకున్నవి 13 నియోజకవర్గాలు ఉన్నాయి. అయితే, 93 శాతం మార్కులు సాధించి రాష్ట్రంలోనే నంబర్ వన్ నియోజకవర్గంగా ఎన్టీఆర్ జిల్లాలోని విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నిలిచింది. ఈ నియోజకవర్గాన్ని సుజనా చౌదరి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇక, 92 శాతం మార్కులు సాధించి రెండో ర్యాంకు విశాఖపట్నంలోని గాజువాక నియోజకవర్గంకు దక్కించుకుంది. అలాగే, మూడో ర్యాంకు- కాకినాడ నగర నియోజకవర్గం సాధించుకోగా, విజయవాడ తూర్పు నియోజకవర్గం నాలుగో ర్యాంకు దక్కించుకుంది.

# ఆదిలాబాద్ పట్టణంలో వార్డులు 19, 20, 42, 06, 47 లో బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థుల తరపున విస్తృతంగా ప్రచారం నిర్వహించిన ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్









**ఆదిలాబాద్ వెలుతురు ఫిబ్రవరి 09:**

ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదిలాబాద్ పట్టణంలో సోమవారం రోజున వార్డులు 19, 20, 42, 06, 47 లో బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థుల తరపున విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ముఖ్యంగా ఈ అంశాలను ప్రస్తావించారు: గాంధీ చౌక్, శివాజీ చౌక్ ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలను టోపుడు బండ్ల తొలగింపుతో శాశ్వతంగా పరిష్కరించామని తెలిపారు. INC, AIMIM, BRS పార్టీలు కలిసి MIM పార్టీని చైర్మన్ చేయడానికి కుట్ర చేస్తున్నాయని, AIMIM నాయకుడు అసదుద్దీన్ ఒవైసీ స్వయంగా చెప్పారని పేర్కొన్నారు.ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని వధశాల (Slaughter House)ను పట్టణానికి 15 కి.మీ. దూరానికి తరలించామని, ఇప్పుడు కొన్ని పార్టీలు మళ్లీ పట్టణంలోకి తీసుకురావాలని చూస్తున్నాయని విమర్శించారు. ఆదిలాబాద్‌లో ప్రతిపాదిత కొత్త విమానాశ్రయం వల్ల యువతకు ఉద్యోగ అవకాశాలు పెరిగి, ప్రాంత అభివృద్ధి వేగవంతమవుతుందని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుతం INC ప్రభుత్వం రైల్వే అండర్ బ్రిడ్జ్ (RUB), ఓవర్ బ్రిడ్జ్ (ROB) పనులకు ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని విమర్శించారు. తాను కృషి చేసి ఇటీవలే రూ.109 కోట్లు జిల్లా కలెక్టర్ ఖాతాలో జమ చేయించానని చెప్పారు. అర్హులైన పేదలందరికీ ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఇళ్లు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. విధవలు, వృద్ధులు తదితరులకు సంబంధించిన పెన్షన్ల పెంపు అంశాన్ని ప్రభుత్వ స్థాయిలో లేవనెత్తానని, వారి సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నానని తెలిపారు. ప్రస్తుతం ఆదిలాబాద్‌కు బిజెపి ఎమ్మెల్యే, బిజెపి ఎంపీ ఉన్నారని, ఇప్పుడు మున్సిపల్ చైర్మన్ పదవిని కూడా గెలుచుకునే చారిత్రాత్మక అవకాశం ఉందని అన్నారు. అందుకే ప్రజలు బీజేపీ కౌన్సిలర్లకు ఓటు వేసి అభివృద్ధికి బాట వేయాలని కోరారు. బీజేపీ నాయకత్వంలోనే ఆదిలాబాద్ పట్టణం అన్ని wards అభివృద్ధి చెందుతుందని, CC roads, drains & శాశ్వత పరిష్కారాలు లభిస్తాయని తెలిపారు. చివరగా, ఆదిలాబాద్ భవిష్యత్తు, యువత ఉద్యోగాలు, మహిళల భద్రత, పేదల సంక్షేమం కోసం బీజేపీకి సంపూర్ణ మద్దతు ఇవ్వాలని పాయల్ శంకర్ ప్రజలకు పిలుపునిచ్చారు.

# జహీరాబాద్‌కోహిర్ మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ జెండా ఎగురావేయడం ఖాయం

**- 6 గ్యారెంటీలు పేరుతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేసింది...**

**- 37 వార్డుల్లో బడుగు బలహీన వర్గాలకు టికెట్లు...**

**- ఎమ్మెల్యే మాణిక్ రావు, బిఆర్ఎస్ నాయకుల వెల్లడి...**



**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 09:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, డీసీఎంఎస్ చైర్మన్ శివ కుమార్, మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి దేవి ప్రసాద్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండప్ప, మాజీ ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ ఐ=ఖఐఐ మెంబర్ షేక్ ఫరీద్‌తో పాటు జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు తట్టు నారాయణ, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశం, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షుడు సంజీవ్ రెడ్డి, న్యాల్కల్ మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్, సీనియర్ నాయకులు నామ రవికిరణ్, ఆర్. సుభాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్ రావు మాట్లాడుతూ జహీరాబాద్, కోహిర్ మున్సిపాలిటీలలో బీఆర్ఎస్ జెండా తప్పకుండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా అభ్యర్థులను ఎంపిక చేశామని తెలిపారు. మొత్తం 37 వార్డుల్లో బడుగు, బలహీన వర్గాలకు చెందిన అభ్యర్థులకు బీఆర్ఎస్ టికెట్లు ఇచ్చి సామాజిక న్యాయానికి పెద్దపీట వేసినట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 6 గ్యారెంటీలు, 420 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని తీవ్రంగా విమర్శించారు. మహిళలకు, వృద్ధులకు ఇవ్వాల్సిన పెన్షన్లు నిలిపివేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ పరిస్థితుల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన కేసీఆర్ పాలనను ప్రజలు మళ్లీ ఆశగా చూస్తున్నారని తెలిపారు. రాబోయే ఈ నెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో జహీరాబాద్, కోహిర్ మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే మాణిక్ రావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# అంగడిపేట నుండి చండూరు పట్టణం సెంటర్ వరకు భారీ ర్యాలీ..

**- ర్యాలీకి బారీగా తరలివచిన మహిళలు ప్రజలు...**

**- చండూరులో చాలా సమస్యలున్నాయి వాటిని పరిష్కరించాల్సిన బాధ్యత నాది**

**- చండూరు మున్సిపాలిటీలో ఇంటి స్థలాలు లేని నిరుపేదలందరికీ త్వరలోనే ప్రభుత్వ భూమిని గుర్తించి ఇల్లులు కట్టిస్తా**

**- కాంగ్రెస్ పార్టీని గెలిపించండి మీ అభివృద్ధికి మీరు ఓటు వేసుకోండి**







**చండూరు వెలుతురు ఫిబ్రవరి 09:**

చండూరు మున్సిపాలిటి లో చండూరు సమర భేరి మున్సిపల్ ఎన్నికల కార్నర్ మీటింగ్ లో పాల్గొన్న గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అంగడిపేట నుండి చండూరు పట్టణం సెంటర్ వరకు భారీ ర్యాలీ..ర్యాలీకి బారీగా తరలివచిన మహిళలు ప్రజలు...

### కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారి కామెంట్స్...

చండూరులో చాలా సమస్యలున్నాయి వాటిని పరిష్కరించాల్సిన బాధ్యత నాది.. చండూరు పట్టణంలోని 10 వార్డుల కాంగ్రెస్ సిపిఐ మిత్రపక్ష సభ్యులను గెలిపించండి నేను అభివృద్ధి చేసి చూపిస్తా.. మునుగోడు ఉప ఎన్నిక తర్వాత ఇక్కడ ఓటు విలువ పెరిగింది. నా ఎమ్మెల్యే పదవి త్యాగం వల్ల నాకు అన్యాయం జరిగిన మునుగోడు ప్రజలకు న్యాయం జరిగింది. దోపిడీకి వ్యతిరేకంగా, అవినీతికి వ్యతిరేకంగా ప్రజల పక్షాన గొంతు వినిపించే పరిస్థితి వస్తే నేను ముందుంటా.. కాంగ్రెస్ ప్రజా పాలనలో రేషన్ కార్డులు ఇచ్చాము సన్న బియ్యం ఇస్తున్నాం.. చండూరు మున్సిపాలిటీలో ఇంటి స్థలాలు లేని నిరుపేదలందరికీ త్వరలోనే ప్రభుత్వ భూమిని గుర్తించి ఇల్లులు కట్టిస్తా.. రాజగోపాల్ రెడ్డి తెలంగాణ ప్రజలకు అన్యాయం జరుగుతుంటే కొట్లాడుతూనే ఉంటాడు.. పేద ప్రజల కోసం పోరాడుతూనే ఉంటా.. చండూరులో ఇప్పటివరకు 10% అభివృద్ధి మాత్రమే జరిగింది ఇంకో 90% అభివృద్ధి చేసుకోవాలి.. నా బలం బలగం మునుగోడు ప్రజలు మీరు నా వెంట ఉంటే ఎంత దూరమైనా వెళ్తా కొట్లాడుతా.. కాంగ్రెస్ పార్టీని గెలిపించండి మీ అభివృద్ధికి మీరు ఓటు వేసుకోండి..

### ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం గారి కామెంట్స్....

ఈ బహిరంగ సభ చూసిన తర్వాత ప్రత్యర్థి వాళ్లకి ఓటు అడిగే నైతిహక్కు కూడా ఉంటుందా..?.. రాష్ట్రంలో పెద్ద ప్రజాబలం కలిగిన నేత రాజగోపాల్ రెడ్డి.. ప్రజల కోసం తపన పడుతున్న నాయకుడు రాజగోపాల్ రెడ్డి.. తన శక్తి కొలది ప్రజల కోసం రాత్రి బవులు పనిచేస్తున్న వ్యక్తి.. ఈ ఎన్నికల్లో టిఆర్ఎస్ గల్లంతవ్వాలి.. మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు రాష్ట్రంలో ముఖ్యమంత్రి స్థాయిగా అధికారులతో మాట్లాడి పనులు చేయిస్తున్నారు.. కాంగ్రెస్ మద్దతుతోనే నేను శాసనమండలి సభ్యునిగా ఎన్నికయ్యాను.. నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా సాగు త్రాగునీరు ప్రాజెక్టులతో పాటు రోడ్ల అభివృద్ధి విద్యుత్తు ఆధునీకరణ కోసము కలిసి పని చేస్తాం



### సంధ్యా రెడ్డి కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు కామెంట్స్....

మహిళల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టి బెల్ట్ షాపుల్ని రద్దు చేసిన ఘనత రాజన్నది.. రాజగోపాల్ అన్న ప్రేమ మునుగోడు కు చాలా అవసరం .. రాజగోపాల్ అన్న సేవలను తెలంగాణ సమాజం కోరుకుంటుంది .. మహిళల ఆత్మగౌరవం కోసం రాజన్న అడుగు ముందుకేసి బెల్ట్ షాపులను నిర్మూలిస్తున్నాడు...

# పార్కింగ్ స్థలాన్ని కాపాడిన హైడ్రా

**- కబ్జాకు గురైన 1600 గజాలు స్వాధీనం**

**హైదరాబాద్,ఫిబ్రవరి9 వెలుతురు:**
హైదరాబాద్ శివార్లలోని నార్సింగి ప్రాంతంలో ప్రభుత్వ భూముల ఆక్రమణదారులపై హైడ్రా అధికారులు మరోసారి ఉక్కుపాదం మోపారు. ఒక ప్రజాప్రతినిధి అండతో కబ్జాకు గురైన అత్యంత విలువైన పార్క్ స్థలాన్ని అధికారులు విజయవంతంగా తిరిగి స్వాధీనం చేసుకున్నారు. ప్రజల సౌకర్యార్థం కేటాయించిన స్థలాలను అక్రమంగా ఆక్రమిస్తే ఊరుకునేది లేదని ఈ చర్య ద్వారా అధికారులు స్పష్టమైన హెచ్చరికలు పంపారు. నార్సింగిలోని అరుణోదయ హౌసింగ్ సొసైటీలో సుమారు 1,600 గజాల విస్తీర్ణం కలిగిన పార్క్ స్థలాన్ని ఒక ప్రజాప్రతినిధి అక్రమంగా తన ఆధీనంలోకి తీసుకున్నారు. ఆ స్థలం విలువ బహిరంగ మార్కెట్‌లో కోట్ల రూపాయలు ఉంటుందని అంచనా. ఆక్రమణదారులు ఆ స్థలం చుట్టూ భారీ ప్రహరీ గోడను నిర్మించి, దానిని తమ వ్యక్తిగత ఆస్తిగా మార్చుకునే ప్రయత్నం చేశారు.ఈ కబ్జాపై స్థానిక నివాసితులు ఫిర్యాదు చేయడంతో హైడ్రా అధికారులు తక్షణమే స్పందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న అధికారులు, అక్రమంగా నిర్మించిన ప్రహరీ గోడను జెసిబిలతో కూల్చివేసి ఆక్రమణలను తొలగించారు. అనంతరం ఆ 1,600 గజాల స్థలం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, దానిని తిరిగి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకున్నారు. ఈ అక్రమాలకు పాల్పడిన కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు కూడా అధికారులు సిద్ధమవుతున్నారు. కోట్ల రూపాయల విలువైన పార్క్ స్థలం కబ్జాకు గురవుతున్నా, స్థానిక మున్సిపల్ అధికారులు నోరు మెదపకపోవడంపై అరుణోదయ హౌసింగ్ సొసైటీ సభ్యులు , స్థానికులు తీవ్ర విమర్శలు గుప్పించారు. అధికారుల అండదండలు లేనిదే ఇంత పెద్ద మొత్తంలో స్థలం కబ్జాకు గురికాదని వారు ఆరోపించారు. ఏది ఏమైనప్పటికీ, హైడ్రా జోక్యంతో తమ పార్క్ స్థలం తిరిగి తమకు దక్కడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# రేవంత్ రెడ్డి జైలుకెళ్లడం ఖాయం

**- అందుకే ఓటుకునోటు ఫైలళ్లు దగ్ధం**

**- బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపణ**



**మెదక్,ఫిబ్రవరి9 వెలుతురు:**
ఓటుకు నోటు కేసులో సీఎం రేవంత్ రెడ్డి జైలుకు వెళ్లడం ఖాయమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి నిప్పులు చెరిగారు. సోమవారం మెదక్‌లో హరీశ్ రావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. ఓటుకు నోటు కేసులో సీఎం రేవంత్ రెడ్డి జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. అందుకే ఫోరెన్సిక్ ల్యాబ్‌ను దగ్ధం చేశారని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి డైరెక్షన్‌లోనే ఈ ప్రమాదం జరిగిందని ఆరోపించారు. ఈ కేసులో జైలుకు వెళ్లకుండా ఉండేందుకే సాక్ష్యాలను మాయం చేశారంటూ తెలంగాణ సీఎంపై ఆయన మండిపడ్డారు. ఈ ఫోరెన్సిక్ ల్యాబొరేటరిలో జరిగిన ఈ ప్రమాదం ప్రమాదవశాత్తు జరిగింది కాదన్నారు. ఇది సీఎం రేవంత్ డైరెక్షన్‌లో జరిగిందంటూ ఆయన బల్లగుద్ది చెప్పారు. ఈ ప్రమాదం వెనుక సీఎం రేవంత్ రెడ్డి హస్తం ఉందన్నారు. ఓటుకు నోటు కేసులో దొరికిపోయిన దొంగ అంటూ రేవంత్‌ని వ్యాఖ్యానించారు. జైలుకు పోయే సమయం ఆసన్నమైందని.. అందుకే సాక్ష్యాలు మాయం చేసేందుకు హైద్రాబాద్‌లోని ఫోరెన్సిక్ ల్యాబ్‌ను దగ్ధం చేశారంటూ రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. పోలీసుల సహకారంతోనే సీఎం ఈ కుట్రపన్నారని పేర్కొన్నారు. సీఎం రేవంత్ డైరెక్షన్‌లోనే పోలీసులు చేసిన దహనఖాండ ఇది అని అభివర్ణించారు. రెండున్నరేళ్ల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది గుండు సున్నా అని రేవంత్ పాలనపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రెండేళ్ల తరవాత మళ్లీ అధికారం మాదే

- **పాలన చేతకాక...హామీలను అటకెక్కించారు**
- **హామీల అమలుకు నిలదీస్తూనే ఉంటాం**
- **భూపాలపల్లి ప్రచారంలో బిఆర్ఎస్ నేత కెటిఆర్**



**జయశంకర్ భూపాలపల్లి,ఫిబ్రవరి9 వెలుతురు:**
రేవంత్ రెడ్డికి పాలన చేతకావడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు.రెండేళ్ల తర్వాత ఎగిరేది గులాబీ జెండానే అని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్‌ను తిట్టినోళ్లు ఎక్కడ దాక్కున్నా వదిలిపెట్టమని హెచ్చరించారు. మా కార్యకర్తల జోలికొస్తే ఊరుకోమని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారానికి చివరి రోజు భూపాలపల్లిలో కేటీఆర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్నర్ మీటింగ్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. హామీలు అమలు చేయాలని బరాబర్ అడుగుతామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసే వరకూ వెంటపడుతూనే ఉంటామని తెలిపారు. అబద్ధపు హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఎన్నికల్లో గెలిస్తే కల్యాణలక్ష్మి డబ్బులతో పాటు తులం బంగారం ఇస్తానని అబద్దాలు చెప్పిందని అన్నారు. కానీ ఇప్పుడు మొఖం బాగోలేక అద్దం పగులగొట్టినట్లుగా రేవంత్ రెడ్డి తీరు ఉందని వ్యాఖ్యానించారు. కేసీఆర్ ఉన్నప్పుడు డిసెంబర్‌లోనే రైతుబంధు పడేదని గుర్తుచేశారు. ఇప్పుడు ఫిబ్రవరి వచ్చినా రైతుబంధు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. భూపాలపల్లి జిల్లాను రద్దు చేయనని రేవంత్ రెడ్డి అంటున్నాడని కేటీఆర్ తెలిపారు. నువ్వు పెట్టినవా తీసేయడానికి.. రెండేళ్లలో ఈ పొట్టోడు ఏం పీకిండని ప్రశ్నించారు. జిల్లాను రద్దు చేస్తే నీ వీపు చింతపండు చేస్తారని హెచ్చరించారు. భూపాలపల్లి జిల్లాను తెచ్చింది అభివృద్ధి చేసింది కేసీఆర్ అని తెలిపారు. సింగరేణి కాంట్రాక్టులను రేవంత్ రెడ్డి తన బామ్మర్దికి కట్టబెట్టిండని పేర్కొన్నారు. బొగ్గు కుంభకోణం బయటపెట్టామని ఫేక్ నోటీసులు ఇచ్చారని తెలిపారు. ఓటుకు నోటు కేసులో ఆధారాలు ఉండకూడదని ఫోరెన్సిక్ ల్యాబ్‌లో నిప్పు పెట్టి తగులబెట్టారని మండిపడ్డారు. తెలంగాణను ఆగం చేసిందే కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. కాంగ్రెస్‌కు ఎందుకు ఓటేయాలని గల్లా పట్టుకుని అడగండని ఓటర్లకు పిలుపునిచ్చారు. తులం బంగారం ఎప్పుడిస్తావని అడగాలన్నారు. రేవంత్ రెడ్డికి ఓటుతోనే కర్రుకాల్చి వాత పెట్టాలన్నారు. బూతుల ముఖ్యమంత్రికి పోలింగ్ బూత్‌లోనే బుద్ధి చెప్పాలన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి అన్ని వార్డుల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. ఇదిలావుంటే అసలు కాంగ్రెస్ వాళ్లు మసకబడితే నకిలీ తెలుగుదేశపోడు ముఖ్యమంత్రి అయ్యిండని రేవంత్ రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి ఎద్దేవా చేశారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం జయశంకర్ భూపాలపల్లిలో కేటీఆర్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో అసలైన కార్యకర్తలు, నాయకులకు విలువ లేదన్నారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ వాళ్ల మీద పెత్తనం చేసుకో అంతే కానీ కేసీఆర్‌ను ఒక్క మాటంటే బిడ్డా ఖబడ్దార్ అంటూ హెచ్చరించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం సాధించడం ఖాయమన్నారు.

# విశాఖలో కార్మిక సంఘాల బైక్ ర్యాలీ

**విశాఖపట్టణం,ఫిబ్రవరి9( వెలుతురు):**
బ్రిటిష్ కాలంలోనే కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలలో 29 కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం 4 లేబర్ కోడ్స్ గా మార్పు చేయడాన్ని అఖిలపక్ష కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. తక్షణమే లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 12 న దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చిన సందర్భంగా, ఈ సమ్మెను విశాఖ జిల్లాలో జయప్రదం చేసేందుకు సోమవారం అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో విశాఖపట్నంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు ప్రారంభించారు.

# అభివృద్ధి.... ఆధ్యాత్మికం...

# ఆదర్శం అంశాలే ప్రధానంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రచారం

- అన్నీ తానై అభ్యర్థుల గెలుపు బాధ్యతలను భుజాన వేసుకుని చెమటోడ్చిన బండి సంజయ్
- అసెంబ్లీ, ఎంపీ ఎన్నికలకు మించి రాత్రింబవళ్లు కార్యకర్తలే గెలుపే లక్ష్యంగా పనిచేసిన కేంద్ర మంత్రి
- శభాష్.... సంజయన్న....అంటూ వేనోళ్ల పొగుడుతున్న కార్యకర్తలు
- బండి సంజయ్ కష్టపడుతున్న తీరును చూసి ప్రశంసల జల్లు కురిపిస్తున్న కరీంనగర్ ప్రజలు...
- ఈసారి మా ఓటు... బీజేపీకే అంటూ బహిరంగంగానే చెబుతూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్న వైనం...



**కరీంనగర్ వెలుతురు ఫిబ్రవరి 09:**
మున్సిపల్ ఎన్నికల ప్రచారం ముగిసింది. ప్రధాన రాజకీయ పార్టీల ప్రచార సరళి, ఎన్నికల ఎజెండా, అభ్యర్థుల గెలుపు కోసం వేసే ఎత్తుగడలు వంటి అంశాలను పరిశీలిస్తే....అన్నింట్లోనూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అగ్రభాగాన నిలిచారు. ఈ ఎన్నికల్లో బండి సంజయ్ ప్రధానంగా మూడు అంశాలను



ప్రస్తావిస్తూ ప్రజల్లో ఆలోచన రేకెత్తిస్తూ వారిని ఆకట్టుకునేందుకు ప్రయత్నించారు. మొదటిది అభివృద్ధి నినాదం... రెండోది ఆధ్యాత్మికం కాగా మూడో అంశం ఆదర్శవంతమైన పాలన. కరీంనగర్ కార్పొరేషన్ సహా జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలన్నింటిలోనూ భారతీయ జనతా పార్టీ ప్రచారంలోనూ ముందంజలో ఉంది. ముఖ్యంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నీ తానై ప్రచారంతోపాటు అభ్యర్థుల గెలుపు బాధ్యతలను పూర్తిగా తన భుజాన వేసుకుని పనిచేశారు. ఒకవైపు ప్రచారం..మరోవైపు పార్టీ కార్యక్రమాలు...ఇంకోవైపు పోల్ మేనేజ్ మెంట్ సహా అన్నీ పనులు ఒంటి చేత్తో నిర్వర్తిస్తూ... ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు పెద్దగా కష్టం లేకుండా చేయడంలోనూ బండి సంజయ్ అగ్రభాగాన నిలిచారు. ఎన్నికల ప్రచారంలో బండి సంజయ్ ఈసారి విభిన్న రీతిలో ప్రచారం నిర్వహించారు. హిందుత్వ నినాదాన్ని ప్రధానంగా ప్రస్తావిస్తారని ప్రత్యర్థ పార్టీలు భావించారు. అందుకు భిన్నంగా పూర్తిగా అభివృద్ధి నినాదంతోనే ప్రజల్లోకి వెళ్లారు. కరీంనగర్ కార్పొరేషన్ సహా జిల్లాలోని మున్సిపాలిటీల అభివృద్ధికి మోదీ ప్రభుత్వం ఇచ్చిన నిధులు... కేంద్రాన్ని ఒప్పించి మెప్పించి తాను తెచ్చిన నిధులతో జరిగిన అభివృద్ధి పనులను ప్రతి మీటింగ్ లోనూ వివరిస్తూ బండి సంజయ్ మాటలకే పరిమితం కాలేదు... చేతల్లో చూపుతున్న అభివృద్ధి కాముకుడు అనే భావనను ప్రజలకు కలిగించడంలో సక్సెస్ అయ్యారు. ఇకో రెండో విషయాన్ని బండి సంజయ్ లో స్వతహాగా దైవ భక్తి, అధ్యాత్మిక చింతన ఎక్కువ. ప్రజల్లో అధ్యాత్మిక చింతన పెంపొందించాలనే ఉద్దేశంతో ఎన్నికల ప్రచారంలో ప్రతి కాలనీ, డివిజన్ లో ఎక్కడ ఆలయాలు అభివృద్ధికి నోచుకోలేదో...వాటిని అభివృద్ధి చేస్తానని మాట ఇచ్చారు. అదే సమయంలో ప్రజలు ఎక్కడ ఆలయం కావాలని కోరితే... అక్కడ నూతన ఆలయాలను నిర్మిస్తానని కూడా హామీ ఇవ్వడం గమనార్హం. ఇక మూడో విషయానికొస్తే కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ తోపాటు ఆయా మున్సిపాలిటీల్లో ఛైర్మన్ పీఠాన్ని బీజేపీకి అప్పగిస్తే....అవినీతి, కబ్జాదారుల అంతు చూస్తానని, కరీంనగర్ ప్రజలకు రక్షణ కవచంగా నిలుస్తానని చెబుతూ వచ్చారు. అవినీతికి, భూకబ్జాలకు తావు లేకుండా కరీంనగర్ ను అన్ని విధాలా అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన పాలన అందించే బాధ్యత తీసుకుంటానంటూ భరోసా ఇచ్చే ప్రయత్నం చేశారు. మొత్తంగా బండి సంజయ్ ఎంచుకున్న ఈ మూడు అంశాలు ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లాయి. సంజయ్ ఎక్కడ స్ట్రీట్ కార్నర్ మీటింగ్ నిర్వహించినా తండోపతండాలుగా తరలివచ్చారు. మండు టెండలోనూ ఓపికగా సంజయ్ ప్రసంగాలను ఆసక్తితో వింటూ...చప్పట్లతో తమ ఆనందాన్ని వ్యక్తం చేయడం విశేషం. మరోవైపు సంజయ్ ప్రచార సరళి, ఎన్నికల ఎత్తుగడ దెబ్బకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పూర్తిగా ఆత్మరక్షణలో పడిపోయాయి. అటు ప్రచార సరళిలో, ఇటు ఎన్నికల ఎత్తుగడలో పూర్తిగా వెనుకబడిపోయారు. ప్రధాన పార్టీల ముఖ్య నేతలు సైతం ఏం చేయాలో తెలియక నిశ్చేష్టులైపోవడం గమనార్హం. ఇక అభ్యర్థుల విషయానికొస్తే వర్గ పోరుతో కాంగ్రెస్ అభ్యర్థుల విజయాలు పూర్తిగా దెబ్బతీసే ప్రమాదం ఏర్పడింది. ముఖ్య నేతలంతా తమ అనుచరుల గెలుపుకే పరిమితమవుతూ ఇతర డివిజన్లలో పోటీ చేస్తున్న అభ్యర్థులనూ పట్టించుకున్న దాఖలాల్లేవు. అధికారంలో ఉన్నంత కలం పార్టీ ఫిరాయింపులకు పెద్ద పీట వేసిన బీఆర్ఎస్ పార్టీకి ఇప్పుడు ఫిరాయింపులే తలనొప్పులుగా నిలిచాయి. మున్సిపల్ ఎన్నికలకు ముందే ఆ పార్టీ నుండి పలువురు మాజీ కార్పొరేటర్లు బీజేపీలో చేరారు. ప్రస్తుతం పోటీ చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థుల్లో చాలా ఎన్నికల ప్రచారంలో ఇంటింటికీ వెళుతూ... తమకు ఓటేయాలని, గెలిచిన తరువాత తాము కూడా బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరుతామంటూ ఓటర్లకు చెబుతూ ఓట్లను అభ్యర్థించడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఇక బీజేపీ విషయానికొస్తే... అభ్యర్థుల గెలుపు బాధ్యతలను పూర్తిగా తన భుజాన వేసుకుని ఎన్నికలను ఒంటి చేత్తో నడిపించారు. పార్టీ కండువాలు, టోపీలు, కరపత్రాలుసహా ప్రచార సామాగ్రి మొత్తాన్ని తానే అభ్యర్థులకు పంపించారు. పార్టీ కార్యక్రమాలకు అయ్యే ఖర్చునంతా తానే భరించారు. బీజేపీ పక్షాన పోటీ చేసిన అభ్యర్థుల్లో 90 శాతం మంది పేద, మధ్య తరగతి వారే. రాష్టంలో ఎన్నడూ అధికారంలో లేకపోవడం, పదవుల్లో కూడా లేకపోవడంతో వారి ఆర్ధిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంది. కుటుంబ నిర్వహణే కష్టంగా ఉన్న అభ్యర్థులు కుటుంబాలు చాలా ఉన్నాయి.

అలాంటి వారందరికీ ఎన్నికలకు అవసరమైన ఆర్థిక సాయాన్ని కూడా స్వయంగా బండి సంజయ్ అందించారు. కొంత మంది అభ్యర్థులకు నామినేషన్ పత్రాలకు అవసరమైన డిపాజిట్ సొమ్మును కూడా బండి సంజయ్ పంపించడం గమనార్హం. ఎన్నికల ప్రచార వ్యవధి తక్కువగా ఉండటంతో పొద్దున్నే 6 గంటలు మొదలు రాత్రి 10 గంటలదాకా వారి గెలుపు కోసం కాలికి బలపం కట్టుకుని గల్లీ గల్లీలోనూ తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తూ ఓట్లను అభ్యర్థించారు. ప్రచార సమయం ముగిసిన తరువాత సైతం పోల్ మేనేజ్ మెంట్, మరుసటి రోజు పార్టీ కార్యమాల నిర్వహణపై కసరత్తు చేస్తూ ప్రతి గడప గడపకూ బీజేపీని తీసుకెళ్లడంతోపాటు ఈసారి కరీంనగర్ కార్పొరేషన్ తోపాటు మున్సిపాలిటీల్లో బీజేపీ గెలుపు తథ్యం అనే వాతావరణం కల్పించడంలోనూ బండి సంజయ్ వందకు వంద శాతం సక్సెస్ అయ్యారని రాజకీయ విశ్లేషకులు, జర్నలిస్టు వర్గాలు చెప్పడం గమనార్హం. ఏ విధమైన బ్యాక్ గ్రౌండ్ లేని, రాజకీయ అనుభవం లేని, పార్టీ జెండా పట్టకుని పనిచేసిన కార్యకర్తలను పార్టీ అభ్యర్థులుగా బరిలో వారి గెలుపు కోసం బండి సంజయ్ పడుతున్న తపన, చెమటోడుస్తున్న తీరును చూసి కరీంనగర్ ప్రజలంతా "రాజకీయ నాయకులు సాధారణంగా తాము ఎంపీ, ఎమ్మెల్యేలుగా పోటీ చేసే సమయంలో మాత్రమే కార్యకర్తలను వాడుకుని ఎన్నికలయ్యాక పట్టించుకోరు. బండి సంజయ్ మాత్రం తన గెలుపు కోసం పనిచేసిన కార్యకర్తలందరినీ గుర్తు పెట్టుకుని వారికి ఒకవైపు ఆర్థిక సహకారం చేస్తూనే, మరోవైపు ఆ కార్యకర్తలను సర్పంచ్, కౌన్సలర్, కార్పొరేటర్ టిక్కెట్లు ఇవ్వడమే కాకుండా వారి గెలుపు బాధ్యతను సైతం తన భుజానా వేసుకుని రాత్రింబవళ్లు కష్టపడుతున్న తీరు అద్భుతం. కార్యకర్తలపట్ల ఇంతటి ప్రేమ, బాధ్యత కలిగిన లీడర్ ను మేము ఇంతకు ముందెన్నడూ చూడలేదు... ఇక భవిష్యత్తులోనూ చూస్తామనే నమ్మకం లేదు... శభాష్ సంజయ్"అంటూ వేనోళ్ల చర్చించుకోవడం గమనార్హం.

# స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాలు సాధించాలి

**అమరావతి,,ఫిబ్రవరి9 వెలుతురు:**
ప్రభుత్వ పథకాలను అట్టడుగు వర్గాలకు కూడా చేరవేయాలని ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశించారు. సచివాలయంలో మంత్రులు, వివిధ శాఖల కార్యదర్శులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు వర్చువల్‌గా పాల్గొన్నారు. జీఎస్‌డీపీ వృద్ధిరేటు, స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాలు, పది సూత్రాల అమలు, ఆదాయార్జన శాఖలు, రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులు, పీపీపీ ప్రాజెక్టుల పురోగతిపై సీఎం సమీక్షించారు. రియల్‌టైమ్ గవర్నెన్స్‌లో భాగంగా సాంకేతికతతో పాటు అవేర్, డేటా లీక్, పాలనలో ఏఐ టూల్స్ వినియోగం, కేంద్ర ప్రాయోజిత పథకాల యాక్షన్ ప్లాన్, యువతకు నైపుణ్యాభివృద్ధి, వన్ ఫ్యామిలీ–వన్ ఎంటర్‌ప్రెన్యూర్ విధానం అమలుపై చర్చించారు. విశాఖలో గూగుల్ తో పాటు ఇతర సంస్థలు కూడా డేటా సెంటర్లు ఏర్పాటు చేయబోతున్నాయి.. మొత్తం 5 గిగావాట్ల సామర్థ్యంతో డేటా సెంటర్లు రాబోతున్నాయి.. కాకినాడలో గ్రీన్ అమ్మోనియా తయారీకి కూడా కార్యాచరణ మొదలైందిఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ వివిధ అంశాలపై అధికారులకు దిశానిర్దేశర చేశారు. గతంలో జిల్లా కలెక్టర్ల సదస్సులు నిర్వహించేవారు కాదు.. ఇప్పుడు మూడునెలల కోసారి నిర్వహిస్తున్నాం. ప్రతినెలా రెండుసార్లు మంత్రివర్గ భేటీ జరుగుతోంది. నెలవారీగా అధికారులు సమీక్ష చేసుకోవాలి. జిల్లా స్థాయిలో కలెక్టర్లు, ఇన్‌ఛార్జ్ మంత్రులు సమర్థంగా పనిచేయాలి. ప్రపంచం గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ వైపు వెళ్తోంది. అమరావతి కేంద్రంగా క్వాంటం కంప్యూటింగ్‌కు శంకుస్థాపన చేశాం. రెండేళ్లలో ఇక్కడి నుంచి క్వాంటం కంప్యూటర్లు తయారవుతాయి. మనమే ప్రపంచానికి క్వాంటం కంప్యూటర్లు అందిస్తాం. ఏఐ, క్వాంటం కంప్యూటర్లు, డేటా సెంటర్లతో పెనుమార్పులు వస్తాయని సీఎం అన్నారు. వివిధ శాఖల వారీగా పురోగతిని అధికారులు సీఎంకు వివరించారు. సమావేశంలో స్త్రీ శక్తి పథకం విజయవంతమైన అమలుపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థను సీఎం ప్రత్యేకంగా అభినందించారు. సమావేశంలో ఏపీఎస్‌ఆర్టీసీ పనితీరుపై రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమక్షంలో ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రశంసలు కురిపించారు. ఈ ప్రశంసలపై సంతోషం వ్యక్తం చేసిన మంత్రి మండిపల్లి.. తమకు బాధ్యత మరింత పెరిగిందన్నారు.స్త్రీ శక్తి పథకం ద్వారా ఇప్పటివరకు 4 కోట్ల మంది మహిళా ప్రయాణికులకు ఉచిత బస్సు ప్రయాణ సేవలను ఏపీఎస్‌ఆర్టీసీ విజయవంతంగా అందించిందని తెలిపారు. మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. స్త్రీ శక్తి పథకాన్ని కేవలం బరువుగా కాకుండా బాధ్యతగా స్వీకరించి సేవలు అందిస్తామని తెలిపారు. భవిష్యత్తులో ఇంకా మెరుగైన సేవలను మహిళలకు అందిస్తామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. సమావేశంలో సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. వైఎస్ జగన్ ఇంటి దగ్గర ఉన్న హెలిప్యాడ్ భూమిపై ఆరా తీశారు. జగన్ ఇంటి పక్కన ఉన్న హెలిప్యాడ్ కోసం భూమిని బలవంతంగా లాక్కున్నారు.. ప్రైవేట్ వ్యక్తికి దగ్గర కొనుక్కున్న భూమిని హెలిప్యాడ్ కోసం ఇవ్వనంటే.. బెదిరించారు.. అయినా ఇవ్వకపోతే.. 22–ఎలో పెట్టారు.. ప్రైవేట్ ల్యాండ్ ను దుర్మార్గంగా లాక్కున్నారు.. చట్టాలు చేయాల్సిన ముఖ్యమంత్రి, చట్టాలను అమలు చేయాల్సిన వ్యక్తి ప్రైవేట్ వ్యక్తి భూమిని ఇల్లీగల్ గా 22–ఎలో పెట్టాడు.. ఇది పరాకాష్ట కాదా? అని ప్రశ్నించారు. ఐదేళ్లు అవుతున్న అతనికి విముక్తి కలగలేదని తెలిపారు. మొన్న కలిసి అన్ని వివరాలు ఇచ్చారు.. భూములపై అప్పటి పాలకులు ఎంత దుర్మార్గంగా వ్యవహరించారు అనే దానిపై అందరూ ఆలోచించాలని చంద్రబాబు పేర్కొన్నారు.ఇక, రెవెన్యూ సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ వస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను రాష్ట్రవ్యాప్తంగా ఇస్తున్నాం.. భూ వివాదాలు లేకుండా.. పకడ్బందీగా సర్వే పక్రియ చేపడుతున్నాం.. క్యూఆర్ కోడ్ సహా ఇతర భద్రతా ఫీచర్లతో పాస్ పుస్తకాలను అందజేస్తున్నాం.. సాగునీటి కోసం ఇప్పటి వరకూ రూ. 24 వేల కోట్లు ఖర్చు చేశాం.. అని చంద్రబాబు వెల్లడించారు. సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మంత్రులు, వివిధ శాఖల కార్యదర్శులతో కీలక సమీక్షా సమావేశం సోమవారం ప్రారంభమైంది. సీఎస్ కె.విజయానంద్ స్వాగతోపన్యాసం చేశారు.

# ఖమ్మంలో 5కోట్ల గంజాయి దగ్ధం

**ఖమ్మం,ఫిబ్రవరి9( వెలుతురు):**
మత్తు పదార్థాల నిర్మూలనలో భాగంగా ఖమ్మం జిల్లాలో ఎక్సైజ్ శాఖ అధికారులు కీలక అడుగు వేశారు. వివిధ కేసుల్లో పట్టుబడిన భారీ గంజాయి నిల్వలను అధికారులు ఇవాళ బహిరంగంగా కాల్చివేశారు. ఖమ్మం జిల్లా తల్లాడ మండలం గోపాలపేట గ్రామం సమీపంలో ఉన్న ఒక బయో వేస్టేజ్ కంపెనీ ఆవరణలో ఈ కాల్చివేత కార్యక్రమం జరిగింది. ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జనార్దన్ రెడ్డి ఆదేశాల మేరకు అధికారులు ఈ చర్య తీసుకున్నారు. బహిరంగ మార్కెట్‌లో దీని విలువ సుమారు 5 కోట్ల రూపాయలు ఉంటుందని అంచనా. జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన 47 కేసులకు సంబంధించి పట్టుబడిన గంజాయిని ఇక్కడకు తరలించారు ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ పర్యవేక్షణలో ఎక్సైజ్ సిబ్బంది అంతా కలిసి మంటల్లో వేసి గంజాయిని పూర్తిగా దగ్ధం చేశారు ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. జిల్లాలో గంజాయి



సాగు చేసినా, అక్రమంగా రవాణా చేసినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మత్తు పదార్థాల రహిత జిల్లాగా మార్చేందుకు తనిఖీలు మరింత ముమ్మరం చేస్తామని స్పష్టం చేశారు. గంజాయి అక్రమ రవాణాకు పాల్పడే వారిపై పీడీ యాక్ట్ వంటి కఠిన చట్టాలను ప్రయోగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది, స్థానిక రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో పెరిగిన అత్యాచారాలు ,హత్యలు

**- మున్సిపల్ ఎన్నికల తరవాత పన్నుపోటు**

**- సిఎం రేవంత్‌పై ఎంపి డికె ఆరుణ ఆరోపణలు**



**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి9 (వెలుతురు):** రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు, హత్యలు, దారుణాలు పెరిగిపోయాయని బీజేపీ మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ ధ్వజమెత్తారు. మున్సిపల్ ఎన్నికల తర్వాత ట్యాక్స్‌లు పెంచేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ సిద్ధమవుతోందని ఆరోపించారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డిపై ఎంపీ డీకే అరుణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ఖజానాలో చిల్లిగవ్వ లేదని చూపిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ప్రజలను మరోసారి మోసం చేసేందుకు సిద్ధమవుతోందని విమర్శించారు.మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గంతో పాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నానని అరుణ తెలిపారు. అన్ని మున్సిపాలిటీల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పార్టీ హైకమాండ్ ఆదేశాల మేరకు ప్రచారం నిర్వహించానని చెప్పుకొచ్చారు. మహబూబ్‌నగర్ కార్పొరేషన్, భూత్‌పూర్, జడ్చర్ల మున్సిపాలిటీల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ నిధులు అవసరముందని ఎంపీ అన్నారు.మహబూబ్‌నగర్ చుట్టుపక్కల గ్రామాలు విలీన గ్రామాలుగా కలిశాయని ఎంపీ అరుణ వివరించారు. కార్పొరేషన్ అభివృద్ధి కోసం మాస్టర్ ఎ÷-లాన్ కూడా అవసరం ఉందని చెప్పుకొచ్చారు. పట్టణాల్లో స్లమ్ ఏరియాలపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. బీజేపీ అభ్యర్థులు ఎన్నికల్లో గెలవగానే సీనియర్ సిటిజన్స్ కోసం ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేస్తామని తెలిపారు. అవినీతి రహిత, పారదర్శకమైన పాలన అందించడమే బీజేపీ లక్ష్యమని ఉద్ఘాటించారు. ప్రతి వార్డులో డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ తదితర అంశాలపై దృష్టి సారించి.. కేంద్ర ప్రభుత్వ నిధులతో అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. బీజేపీ మేనిఫెస్టోను ప్రజలకు అనుకూలంగా తయారుచేసి, అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నామని డీకే అరుణ పేర్కొన్నారు.

# ఓటకు నోటు సాక్ష్యాలు దగ్ధం

**- ఫోరెన్సిక్ అగ్నిప్రమాదం ఓ కుట్ర**

**- ప్రచారంలో సిఎం రేవంత్‌పై కెటిఆర్ ఆరోపణలు**



**జయశంకర్ భూపాలపల్లి ,ఫిబ్రవరి9(ఆ వెలుతురు):**


నాంపల్లి ఫోరెన్సిక్ ల్యాబ్‌లో జరిగిన అగ్నిప్రమాదం లో ఓటుకు నోటు కేసు సాక్ష్యాలను కాల్చేశారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆరోపించారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కేటీఆర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. అనుచిత వ్యాఖ్యలు చేసే సీఎం రేవంత్‌రెడ్డికి పోలింగ్ కేంద్రంలోనే బుద్ధి చెప్పాలని అన్నారు. 420 హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేశారని ధ్వజమెత్తారు. భూపాలపల్లి సింగరేణిని ఆగం చేసేందుకు చూస్తున్నారని ఆరోపణలు చేశారు. తులం బంగారం, రూ.4వేల పెన్షన్ వచ్చినోళ్లు కాంగ్రెస్‌కు ఓటేయాలని అన్నారు. కేసీఆర్ పథకాలు తీసుకుంటున్న వాళ్లు బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఇవ్వాళ, రేపు మద్యం, డబ్బులు పంచి ఓట్లు వేయించుకోవాలని చూస్తారని ఎద్దేవా చేశారు. మరోసారి మోసపోయి భస్మాసుర చేయి లాంటి కాంగ్రెస్‌కు ఓటు వేయొద్దని సూచించారు. బీజేపీ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధిని పట్టించుకోలేదని ఆగ్రహించారు. 12ఏళ్లలో తెలంగాణకు బీజేపీ నయాపైసా పనిచేయలేదని ÷ర్ అయ్యారు. జయశంకర్ భూపాలపల్లిలో మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి కేటీఆర్ వచ్చారు. ఆయన పర్యటనలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. కేటీఆర్ కార్నర్ మీటింగ్ సందర్భంగా సామాజిక కార్యకర్త, దివంగత రాజలింగమూర్తి ఫ్లెక్సీ తొలగించారు. కేటీఆర్ కార్నర్ మీటింగ్ నేపథ్యంలో రాజలింగమూర్తి ఫ్లెక్సీ తొలగింపుపై బంధువులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ తండ్రి ఫ్లెక్సీని కావాలనే బీఆర్ఎస్ నేతలు తొలగించారంటూ రాజలింగమూర్తి కుమార్తె ఆరోపించారు.

# 66 లక్షల హైరిస్క్ కేసుల హెల్త్ స్క్రీనింగ్

**- మాతాశిశు ఆరోగ్యానికి పెద్దపీట**

**- సమీక్షలో అధికారులకు సిఎం చంద్రబాబు సూచన**

**అమరావతి,ఫిబ్రవరి9( వెలుతురు):**



'సంజీవని' ద్వారా జులై నాటికి 66 లక్షల హైరిస్క్ కేసుల హెల్త్ స్క్రీనింగ్ చేయాలని ఏపీ సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. కేర్ అండ్ గ్రో ద్వారా మాతాశిశు ఆరోగ్యం, పెరుగుదల వివరాలు నమోదు చేయాలని చెప్పారు. జనాభా నిర్వహణ, సంజీవని ప్రాజెక్టు, పౌష్టికాహారంపై సోమవారం సీఎం చంద్రబాబు సంబంధిత శాఖల మంత్రులు, కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. మాతాశిశువులకు పౌష్టికాహారంతోపాటు సప్లిమెంట్స్ అందించేలా చర్యలు తీసుకోవాలి. మధ్యాహ్న భోజనం, అంగన్వాడీల్లో పౌష్టికాహారం అందేలా చూడాలి. సాధారణ ప్రసవాలు పెరిగేలా, సిజేరియన్లు తగ్గేలా చూడాలి. 60 ఏళ్లు దాటితే ఏ పనీ చేయలేమన్న సైకాలజీని ప్రజల్లో మార్చాలి. వివిధ వర్గాలతో అధికారులు మాట్లాడితే సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. ఫ్యామిలీ కార్డు బెనిఫిట్ సిస్టం ద్వారా జూన్ నాటికి సమగ్ర కార్డులు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలి. వచ్చే ఏడాది ఎయిడ్స్ ఫ్రీ ఏపీగా డిక్లేర్ చేస్తాం.జనాభా విషయంలో చాలా దేశాల్లో వృద్ధుల సంఖ్య పెరిగింది. యూరప్‌లోని 20 దేశాల్లో ఏజింగ్ సమస్యతో సామాజిక వేడుకలు లేవు. ఏపీలో మార్చి నాటికి పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ తీసుకొస్తాం. పదో తరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించేలా 100 రోజుల యాక్షన్ ఎ÷-లాన్ అమలు చేయాలి. పరీక్షలంటే విద్యార్థులకు ఎలాంటి ఒత్తిడి లేకుండా చూడాలని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు.

# దొడ్డు బియ్యానికి రాని టెండర్లు...

## గౌడన్లలో 24 లక్షల టన్నులు.. త్వరలో మరో 12 లక్షల టన్నులు..

**హైదరాబాద్,ఫిబ్రవరి9( వెలుతురు):**

దొడ్డుబియ్యం వదిలించుకునేందుకు పౌరసరఫరాల శాఖ మల్లగుల్లాలు పడుతోంది. ఇప్ప టికే మూడేండ్లుగా మూలుగుతున్న 1.5 లక్షల టన్నుల దొడ్డు బియ్యాన్ని ఎలాగైనా వదిలించుకుందామని చూసేంతలో.. మరో 24 లక్షల టన్నుల దొడ్డు బియ్యం క్యూలో ఉన్నాయి. ఇదీ కాకుండా.. వచ్చే ఏప్రిల్‌లో మరో 12 లక్ష ల టన్నుల దొడ్డు బియ్యం రానున్నాయి.. వీటన్నింటినీ పరిగణలోకి తీసుకుంటే.. నష్టం మా ట అటుంచితే.. అసలుకే మోసం వచ్చే పరిస్థితి కనపడుతోంది.దీంతో పౌర సరఫరాల విభా గం ఎలాగైనా ఈ దొడ్డురకం బియ్యం ఇబ్బందులను అధిగమించాలనే ప్రయత్నాలను ముమ్మరం చేస్తోంది. తక్కువ నష్టంతో అయినా ఫరవాలేదు.. పూర్తిగా నష్టపోకుండా చూసుకుంటే అదే పదివేలు అనే పరిస్థితి నెలకొంది. దీనిపైనే మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తీవ్ర ఆలోచన చేస్తున్నారు. అటు ప్రజాధనాన్ని నష్టపోకుండా.. ఇటు సర్కారుకు భారం కాకుం డా.. వీలైనంత తక్కువ నష్టంతో బయటపడే మార్గాలను మంత్రి ఉన్నతాధికారులతో సమాలోచనలు చేస్తున్నారు.గడిచిన మూడేండ్లుగా 1.5 లక్షల టన్నుల దొడ్డు రకం బియ్యం గోదాముల్లో మూలుగుతున్నాయి. ప్రజలకు పూర్తిగా సన్నరకం బియ్యం అందిస్తున్న నేపథ్యంలో.. రాష్ట్రంలోని రైతుల నుంచి సేకరించిన దొడ్డురకం ధాన్యా న్ని మిల్లింగు చేసిన తరువాత.. సెంట్రల్ కోటా కింద ఎఫ్‌సీఐకి బియ్యం ఇచ్చిన తరువాత కూడా 1.5 లక్షల టన్నుల దొడ్డు బియ్యం మిగిలాయి. వాస్తవానికి మొత్తం ఖర్చు చూసుకుం టే.. కిలో రూ. 36.50 పైసలు పడింది.అయితే, మూడేండ్ల నుంచి కిరాయి చెల్లించి.. వీటిని గోదాముల్లో రక్షిస్తున్నారు. కొంత మొ త్తం రేషన్ డీలర్ల వద్ద, ఎంఎల్ఎస్ పాయింట్ల వద్ద ఉన్నాయి. మూడేండ్లుగా అలాగే ఉండటంతో ఇందులో సుమారు 15 నుంచి 20 వేల టన్నుల బియ్యం ఇప్పటికే ఎలుకలు, పందికొక్కులు బారినపడి, అలాగే ముక్కిపోయినట్టుగా అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో మిగతావికూడా ఎందుకూ పనికిరానివిగా మారకముందే.. ఏదో ఒక ధర కు విక్రయిస్తే.. తక్కువ నష్టంతో బయటపడవచ్చనే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం కిలో రూ. 24 చొప్పున టెండర్ పిలిచింది.అయితే దీనికి కూడా ప్రైవేటు వ్యాపారస్తులు స్పందించలేదు. అంత ధర తాము పెట్టలేమని ముందుకు రాలేదు. దీనితో ఇప్పుడు మరో రూ. 2 తగ్గిం చి.. కిలోకు రూ. 22తో టెండర్లు పిలవడానికి



ప్రయత్నాలు మొదలెట్టింది. మొత్తంగా చూసుకుంటే.. 1.5 లక్షల టన్నుల బియ్యంను రూ. 22 తో అమ్మివేస్తే (రూ. 36.50 పైసలకు కిలో చొప్పున కొనుగోలు చేశారు) ఎంత లేదన్నా సుమారు రూ. 180 నుంచి రూ. 200 కోట్ల వరకు ప్రభుత్వానికి నష్టం వాటిల్లుతుంది.అయితే, ఈ నష్టం గురించి ఆలోచిస్తూ.. మరిం త జాప్యం చేస్తే.. మొత్తం బియ్యమే పనికిరాకుండాపోయే ప్రమాదం ఉంది. అలా జరిగితే మొత్తం బియ్యాన్ని సముద్రంలో పారబోయాల్సిందే గానీ.. ఎవరు రూపాయికి కూడా కొన రు. దానికంటే.. రూ. 200 కోట్ల నష్టంతోనైనా ఈ బియ్యాన్ని అమ్మివేయడమే లాభదాయకమని ప్రభుత్వం భావిస్తోంది. మూడేండ్ల కిందటి దొడ్డు బియ్యం పరిస్థితి ఇలా ఉంటే.. మరో ప్రమాదం సివిల్ సప్ల శాఖను వేధిస్తోంది. గడిచిన రెండు సీజన్లలోనూ రైతుల పండించిన దొడ్డురకం ధాన్యా న్ని కొనుగోలు చేసిన సివిల్ సప్ల విభాగం.. కేంద్రం కోటా కింద ఎఫ్‌సీఐకి పంపించాల్సిన బియ్యాన్ని పంపించింది. అయినా.. ఒక్కో సీజన్‌లో సుమారు 12 లక్షల టన్నుల దొడ్డు బియ్యం అలాగే ఉన్నాయి. అంటే మొత్తం 24 లక్షల టన్నుల దొడ్డు బియ్యం గోదాముల్లో రెడీగా ఉన్నాయి. వాటి పరిస్థితి ఏంటనే ప్రశ్నకూడా ఉదయిస్తోంది.దీనిగురించి ఆలోచి స్తుండగానే.. ఈ ఏప్రిల్‌లో.. (ఈ రబీ పంట) మరో 12 లక్షల టన్నుల దొడ్డు బియ్యం రానున్నాయి. అంటే.. ఏప్రిల్-మే నాటికి మొత్తం 36 లక్షల టన్నుల దొడ్డు బియ్యం అందుబాటులో ఉండనున్నాయి. మూడేండ్ల కిందటి 1.5 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డు బియ్యాన్ని వదిలించుకోవ డానికే నానా తంటాలు పడుతున్న పౌరసరఫరాల శాఖ.. రాబోయే నాలుగై దు నెలల్లో 36 లక్షల టన్నుల దొడ్డు బియ్యా న్ని ఏం చేయాలనేది ఇప్పటి నుంచే తొలుస్తున్న ప్రశ్న.ఇప్పటి వరకు పరిస్థితిని పరిశీలిస్తే.. 1.5 లక్షల టన్నుల దొడ్డు బియ్యాన్ని రూ. 22లకే అమ్మితే.. సుమారు రూ. 200 కోట్ల నష్టం వస్తుంది. అదే విధంగా 36 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డు బియ్యాన్ని కూడా అమ్మితే మొత్తం సుమారు రూ. 7000 కోట్ల నష్టం వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. రైతుల నుంచి దొడ్డు రకం ధాన్యం కొనుగోలు చేసి, మిల్లింగ్ చేసి, గోదాములకు తరలించే వరకు ఒక్కో కిలోకు రూ. 36.50 పైసలు ఖర్చు అవుతుంది. అవే దొడ్డు బియ్యా న్ని కిలోకు రూ. 22 లకే అమ్మివేస్తే.. ఎంత లేదన్నా సుమారు రూ. 5000 కోట్లు నష్టపోయినట్టే. దీనితోపాటు వడ్డీ నష్టం కూడా సుమారు రూ. 1000 కోట్ల వరకు ఉంటుంది. వీటన్నింటినీ అమ్మకం పూర్తయి కొనుగోలు చేసినవారు తీసుకెళ్లే వరకు గోదాములకు కిరాయి రూపంలో మరో రూ. 350 కోట్ల వరకు ఖర్చవుతుంది. అంటే ఏతావాతా చూసుకుంటే.. మొత్తం సుమారు రూ. 7000 కోట్ల నష్టం వాటిల్లక తప్పని పరిస్థితే కనపడుతోంది. అందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉండకతప్పదు. ఎందుకంటే.. ఏమాత్రం ఆలస్యం చేసినా.. ఇవన్నీ ముక్కిపోయి.. పనికిరాకుండా పోతే.. మొత్తానికి మొత్తమే మునిగిపోయే పరిస్థితి తలెత్తు తుంది. రూ.7వేల కోట్ల నష్టాన్ని భరిస్తే.. ఇం కో రూ. 7 వేల నుంచి రూ. 8 వేల కోట్లన్నా వస్తాయి. లేదంటే.. మొత్తం సుమారు రూ. 14 వేల నుంచి రూ. 15 వేల కోట్లు మొత్తం మునిగిపోక తప్పదు.ప్రస్తుతం మన రాష్ట్రంతో పాటు.. పక్క రాష్ట్రాల్లో.. సమీప దేశాల్లోనూ దొడ్డు బియ్యానికి డిమాండ్ లేదు. మన రాష్ట్ర ప్రజలకు ప్రభుత్వం సన్నబియ్యమే రేషన్ దుకాణాల ద్వారా సరఫరా చేస్తోంది. ఇక సంక్షేమ హాస్టళ్లలోనూ సరేసరి సన్నబియ్యంతోనే భోజనాలు పెడుతున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర రైతాంగం సన్న రకం ధాన్యం పండించే దిశగా కొంతమేర మళ్లినప్పటికీ.. పూర్తిగా ఇంకా మరలలేదు. దీనితో ప్రతి సీజన్‌లోనూ వస్తున్న దొడ్డు రకం ధాన్యాన్ని ప్రభుత్వం కొనకతప్పని పరిస్థితి నెలకొంది.సన్నరకం ధాన్యానికి క్వింటాలుకు రూ. 500 బోనస్‌ను ప్రభుత్వం ఇస్తోంది. దీనితో సుమారు 8 జిల్లాల్లో ఎక్కువ మంది రైతులు సన్నరకం ధాన్యం వైపు మళ్లారు. మిగిలిన జిల్లాల్లోనూ రైతాంగాన్ని దొడ్డు రకం నుంచి సన్నరకం ధాన్యం వైపు మళ్లించాల్సిన అవసరం ఉంది. ఇలా ప్రతియేటా నష్టపోయేకన్నా.. అసలు రైతాంగానికి అవగా హన కల్పించి.. వారిని దొడ్డు ధాన్యం నుంచి సన్న ధాన్యం దిశగా మళ్లిస్తే అందరికీ మంచిదనే ఆలోచనలో పౌరసరఫ రాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఉన్నట్టు సమాచారం.

# కరీంనగర్ లో కాషాయ ప్రభంజనం

**- బీజేపీని ఓడించేందుకు ఎంఐఎంతో కాంగ్రెస్ రూ.100 కోట్ల డీల్**

**- పెద్ద ఎత్తున ఓట్లను కొని గెలవాలని కుట్ర చేస్తున్నయ్**

**- కరీంనగర్ లో 'విజయ సంకల్ప ర్యాలీ"లో కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు**



**కరీంనగర్ , ఫిబ్రవరి9( వెలుతురు):**

50 వేల మందితో కాషాయ కార్యకర్తలతో కదం తొక్కిన 'విజయ సంకల్ప ర్యాలీ"జన సంద్రమైన కరీంనగర్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కరీంనగర్ లో కబడ్డీ ఆట మొదలైందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఇండియా పేరుతో బీజేపీ, పాకిస్తాన్ పేరుతో కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు కలిసి కబడ్డీ ఆటను ప్రారంభించాయన్నారు. కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీకి 50 సీట్లు ఖాయమని తేలడంతో కబడ్డీ కప్ బీజేపీ గెలుచుకోవడం తథ్యమని తేలడంతో కాంగ్రెస్, ఎంఐఎం మధ్య రూ.100 కోట్ల డీల్ (మ్యాచ్ ఫిక్సింగ్) కుదిరిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ డబ్బుతో ఓట్లను కొనుగోలు చేసి బీజేపీని ఓడించడమే లక్ష్యంగా పెట్టుకున్నారని ఆరోపించారు. కరీంనగర్ లోని మీడియా, సోషల్ మీడియాసహా యువకులంతా కుల, మతాలకు అతీతంగా ఒక్కటై కాంగ్రెస్, ఎంఐఎం చేస్తున్న కుట్రలను వివరించి బీజేపీని బంపర్ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈరోజు సాయంత్రం కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆధ్వర్యంలో కరీంనగర్ లో భారీ ఎత్తున "విజయ సంకల్ప ర్యాలీ" నిర్వహించారు. బీజేపీ తెలంగాణ ఇంచార్జీ, మహారాష్ట్ర ఐటీ మంత్రి ఆశిష్ షెల్లార్, మాజీ ఎంపీ, సినీ నటి నవనీత్ కౌర్ ముఖ్య ఈ ర్యాలీకి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కరీంనగర్ కలెక్టరేట్ రెవిన్యూ గార్డెన్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీలో కనీవినీ ఎరగని రీతిలో వేలాది మంది కాషాయ పగిడీలు ధరించి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీలో అత్యధికంగా మహిళలు పాల్గొనడం, ర్యాలీలో ఆద్యంతం వారు ఉత్సాహంగా నడుస్తూ జై బీజేపీ, జై మోదీ, జైజై బండి సంజయ్ అంటూ చేసిన నినాదాలతో కరీంనగర్ కాషాయ సంద్రమైంది. కరీంనగర్ రెవిన్యూ గార్డెన్ నుండి ప్రతిమ మల్టిప్లెక్స్, వన్ టౌన్ పోలీస్ స్టేషన్, వెంకటేశ్వర టెంపుల్, అమరవీరుల స్థూపం, పోస్టాఫీస్ మీదుగా టవర్ సర్కిల్ దాకా నిర్వహించిన ఈ ర్యాలీ ఒక ప్రభంజనంగా మారింది. అనంతరం టవర్ సర్కిల్ వద్ద కాషాయ ప్రభంజనాన్ని ఉద్దేశించి బండి సంజయ్, నవనీత్ కౌర్ ప్రసంగించారు. బండి సంజయ్ చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు....అభివృద్ధి నినాదంతో మేం ప్రజల వద్దకు పోతే కరీంనగర్ ఎన్నికలకు వెళితే ఏం జరుగుతోందో... ఏ విధంగా కాషాయ సంద్రమైందో చూస్తున్నారు కదా...



కరీంనగర్ కార్పొరేషన్ లో బీజేపీ 50 సీట్లు గెలిచి మేయర్ పీఠాన్ని కైవసం చేసుకోబోతోందని సర్వేలన్నీ తేల్చడంతో కాంగ్రెస్, ఎంఐఎం నేతల వెన్నులో వణుకు మొదలైంది.అందుకే ఒవైసీ నిన్న రాత్రి కరీంనగర్ కు వచ్చి ఎంఐఎం గేర్ మారుస్తుందని మాట్లాడుతున్నడు.అరే ఒవైసీ.. కరీంనగర్ లో ఆల్రెడీ కబడ్డీ ఆట మొదలెట్టినం బేటా.. మా కరినగర ప్రజలంతా... బీజేపీ .. బీజేపి అనే కూత కూస్తున్నారు. బైరి కొస్తున్నారు. ఆ కూత పాత బస్తీదాక వినపడే సరికి భయపడి నువ్వు కరీంనగర్ కి ఉరికొచ్చినవ్ బిడ్డా.. నీకు నీ చెయ్యి పట్టుకుని నడిపిస్తున్న కాంగ్రెస్. . పార్టీకి, కరీంనగర్ లో బండి సంజయ్ కార్పొరేషన్ లో ఆడుతున్న కబడ్డీ ఆట గుర్తొచ్చి.. ఒకరి వెనుక ఇంకొకరు ఇక్కడికి ఉరికొచ్చింద్రు.. కదా..! కరీంనగర్లో బీజేపీ ఆడుతున్న కబడ్డీ ఆటకు నీ చోటా బాయి రేవంత్ రెడ్డి ఈడకు రాలేక చొప్పదండి నుండే పారిపోయి నిన్ను పంపిండా?ఈ కబడ్డీ ఆటలో ఇండియా టీం పక్షాన బీజేపీ ఆడుతుంటే... పాకిస్తాన్ టీం పక్షాన కాంగ్రెస్, ఎంఐఎం కలిసి ఆడుతున్నయ్. బీజేపీ టీంను ఓడించేందుకు నిన్న రాత్రి కాంగ్రెస్, ఎంఐఎం నేతలు రహస్యంగా సమావేశమై రూ.100 కోట్ల (డీల్) మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకున్నరు. రూ.100 కోట్లు ఖర్చు పెట్టి అయినా సరే ఓట్లు కొనుగోలు చేసి బీజేపీని ఓడించాలని కుట్రకు ప్లాన్ చేశారు. వాళ్లు ఎన్ని కుట్రలు చేసిన ఈనెల 11న జరిగే ఫైనల్ లో బీజేపీ టీం కబడ్డీ కప్ గెలుచుకోవడం తథ్యం. బండి సంజయ్ కు, బిజెపి వాళ్లు వాళ్ల భార్యల కంటే నన్నే ఎక్కువ ఇష్టపడతారని ఒవైసీ మాట్లాడుతున్నడు. అరే ఓవైసీ... నీకు తెలుసా? బీజేపీ నేతలకు కుటుంబం కంటే.. దేశం, ధర్మమే ముఖ్యం.. దుష్ట శిక్షణ కోసం కొన్నిసార్లు ఇంటిని కూడా మర్చిపోతం. రామాయణం లో రాముడికి ఎప్పుడు రావణుడే గుర్తొచ్చాడు కదా.. మహాభారతం లో పాండవులకు కౌరవులే గుర్తొచ్చారు కదా. ఈ బండి సంజయ్ కు కూడా ఒవైసీనే గుర్తుకొస్తున్నడు. రామాయణం, మహాభారతంలో రావణుడు, కౌరవులకు ఏం గతి పట్టిందో ఎంఐఎంకు కూడా అదే గతి పట్టించేదాకా విశ్రమించే ప్రసక్తే లేదు.నా కరీంనగర్ ప్రజలారా... ఈ కరీంనగర్ కు రక్షణ కవచంగా నేనుంటా. మీ జెండాలను పక్కన పెట్టండి. అందరూ ఒక్కటై ఆ రెండు పార్టీలకు బుద్ధి చెప్పండి. ట్రిపుల్ తలాఖ్ రద్దుతో ముస్లిం మహిళల జీవితాల్లో వెలుగు నింపుతోంది మోదీ ప్రభుత్వం. ముస్లిం మహిళలు సైతం ఎంఐఎంను ఛీ కొట్టి బీజేపీవైపు నడుస్తుంటే... ఓర్వలేక ఎంఐఎం నేతలు కాంగ్రెస్ తో కలిసి బీజేపీని దెబ్బతీసేందుకు కుట్ర చేస్తున్నాయి. కరీంనగర్ కార్పొరేషన్, టవర్ సర్కిల్ మీద పొరపాటున మజ్లిస్ పచ్చ జెండా ఉంటే ఎట్లుంటదో ఆలోచించండి. అదే సమయంలో ఈ కార్పొరేషన్, టవర్ సర్కిల్ పై కాషాయ జెండా రెపరెపలాడుతుంటే ఎంతటి కనువిందు చేస్తుందో ఆలోచించాలని కోరుతున్నా.మున్సిపల్ ఎన్నికలకు ఇంకా ఉన్నది రెండ్రోజులే. మీడియా, సోషల్ మీడియా కార్యకర్తలతోపాటు యువకులంతా ఈ రెండ్రోజుల సమయం మాకు ఇవ్వండి. రాజకీయాలకు అతీతంగా బీజేపీని గెలిపించండి. ఈ కరీంనగర్ కు రక్షణ కవచంగా నేను ఉంటా. వాడవాడలా, బూత్ బూత్ లో తిరిగి ప్రతి ఒక్కరినీ కలిసి కాంగ్రెస్, ఎంఐఎం కుట్రలను, మతం పేరుతో మారణ హోమం సృష్టించడానికి జరుగుతున్న కుట్రలను వివరించండి. బీజేపీని గెలిపించండి.కరీంనగర్ లో కాంగ్రెస్, ఎంఐఎం కలిసి వచ్చినా, కుట్రలు చేసినా ఒక్క సీటు కూడా గెలవలేకపోయిందని నిరూపించండి. నరేంద్రమోదీ ఎదుట గల్లా ఎగరేసి చెప్పుకునే అవకాశం ఇవ్వండి. కులాలు, వర్గాలు, వర్ణాల, డివిజన్ల పేరుతో విడిపోతే పచ్చ పార్టీ గెలిస్తే కరీంనగర్ పరిస్థితి ఎట్లుంటదో ఒక్కసారి ఆలోచించండి. ఈ నెల 11 న జరిగే పోలింగ్ నాడు దేశాన్ని, ధర్మాన్ని, మన హిందూ సమాజాన్ని గుర్తు చేసుకుని కమలం పువ్వు గుర్తుకు ఓటేయాలని కోరుతున్నా..




# అమెరికా వీసా కష్టాలతో గాయపడ్డ సింహం

## ట్రైజర్ విడుదలలో నటదర్శకుడు తరుణ్ భాస్కర్






నూతన తరహా సినిమాలతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు తరుణ్ భాస్కర్ మరోసారి వార్తల్లో నిలిచారు. 'పెళ్లి చూపులు'తో టాలీవుడ్‌కు న్యూ ఏజ్ కథనం ఎలా ఉండాలో చూపించిన ఆయన, 'ఈ నగరానికి ఏమైంది' సినిమాతో కల్ట్ ఫాలోయింగ్ సంపాదించారు. దర్శకుడిగానే కాకుండా నటుడిగానూ వరుస చిత్రాలతో బిజీ అవుతున్న తరుణ్ భాస్కర్ ఇప్పుడు 'గాయపడ్డ సింహం' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ చిత్రానికి కశ్యప్ శ్రీనివాస్ దర్శకత్వం వహించగా, ఫరియా అబ్దుల్లా, మానసా చౌదరి కథానాయికలుగా నటించారు. దర్శకుడు పవన్ సాధినేని సమర్పకుడిగా వ్యవహరించడం విశేషం. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమాకు సంబంధించిన టీజర్, ట్రైలర్ కలిపిన 'ట్రైజర్' ను తాజాగా విడుదల చేశారు. విడుదలైన ట్రైజర్‌కు సోషల్ మీడియాలో మంచి స్పందన లభిస్తోంది. కామెడీ, వ్యంగ్యం, యాక్షన్ అంశాలను కలగలిపి సరదాగా రూపొందించినట్లు కనిపిస్తోంది. కథాంశం విషయానికి వస్తే? అమెరికా వెళ్లాలని కలలు కనే ఓ యువకుడి జీవితంలో చోటుచేసుకునే సంఘటనల చుట్టూ సినిమా తిరుగుతుంది. వీసా రిజెక్ట్ కావడంతో అతడు ఎదుర్కొనే నిరాశ, ఫ్రస్టేషన్, ఆ తర్వాత తీసుకునే నిర్ణయాలు కథకు ప్రధానాంశాలుగా ఉంటాయని ట్రైజర్ ద్వారా అర్థమవుతోంది. మధ్య మధ్యలో వచ్చే యాక్షన్ ఎపిసోడ్‌లు, కేజీఎఫ్ స్పూఫ్ సన్నివేశాలు, అమెరికా వెళ్లకపోయినా హీరో ఇచ్చే బిల్డప్ డైలాగులు వినోదాన్ని పంచుతున్నాయి. ప్రత్యేకంగా ట్రైజర్‌లో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను సూచించే విధంగా చూపించిన సన్నివేశాలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. అమెరికా వీసా నిబంధనల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న యువత ఆవేదనను ప్రతిబింబించే ప్రయత్నం చేసినట్లు అనిపిస్తోంది. అనే క్యాప్షన్ ద్వారా చిత్ర బృందం కథలో ఉన్న అంతర్గత భావాన్ని స్పష్టంగా చెప్పింది. వేసవి కానుకగా ఈ చిత్రాన్ని విడుదల చేయడానికి నిర్మాతలు సిద్ధమవుతున్నారు. వినోదంతో పాటు సమాజంలోని యువత సమస్యలను టచ్ చేస్తూ తెరకెక్కుతున్న ఈ చిత్రం ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. విజయ్ దేవరకొండ పెళ్లిపై దర్శక, నటుడు తరుణ్ భాస్కర్ స్పందించారు. 'త్వరలో విజయ్ వివాహం అని తెలిసింది. మీరు వెళుతున్నారా?' అని అడగ్గా.. 'నాకు ఆహ్వానం అందలేదు. ఒకవేళ ఇన్విటేషన్ వస్తే మీకు వాట్సాప్‌లో ఫార్వాడ్ చేస్తా. కలిసి వెళదాం అని సమాధానమిచ్చారు. తన కొత్త సినిమా 'గాయపడ్డ సింహం' ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో ఆయన సందడి చేశారు. ఈ నెల 26న విజయ్- రష్మికల వివాహం చేసుకోబోతున్నా రంటూ ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో తరుణ్‌ను ప్రశ్నించారు. విజయ్-తరుణ్ స్నేహితులన్న సంగతి తెలిసిందే. హీరోగా మూడు ప్రాజెక్టులు అంగీకరించా. వాటిలోని 'ఓం శాంతి శాంతి శాంతిః' ఇటీవల విడుదలైంది. రెండో సినిమా గాయపడ్డ సింహం మరో సినిమా రాబోతోంది. దర్శకుడిగా ప్రస్తుతం 'ఈ నగరానికి ఏమైంది' సీక్వెల్ తెరకెక్కిస్తున్నా. అక్టోబరు,నవంబరులో విడుదలయ్యే అవకాశాలున్నాయి. ఓటీటీ సంస్థ కోసం ఓ ప్రాజెక్టు చేస్తున్నా. వెంకటేశ్‌తో చేయాలనుకున్న మూవీ స్క్రిప్టు దశలో ఉంది. వేరే కథ ఒకటి రాస్తున్నా' అని తెలిపారు.




# 14న పెద్ది సెకండ్ సింగిల్ విడుదల

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, ఉప్పెన దర్శకుడు బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'పెద్ది' పై ప్రేక్షకుల్లో రోజురోజుకీ అంచనాలు పెరుగుతున్నాయి. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ సింగిల్ 'చికిరి చికిరి' మ్యూజిక్ లవర్స్‌ను విపరీతంగా ఆకట్టుకుని ఆడియో ప్లాట్‌ఫామ్స్‌లో సెన్సేషన్ క్రియేట్ చేయగా, ఇప్పుడు అందరి దృష్టి సినిమా నుంచి రాబోతున్న సెకండ్ సింగిల్ పై పడింది.ఈ చిత్రానికి ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండటం సినిమాకు మరింత ప్రత్యేక ఆకర్షణగా మారింది. తాజా సమాచారం ప్రకారం, రెండో పాట ఒక పవర్‌ఫుల్ ఇంట్రడక్షన్ సాంగ్ గా ఉండనుందని తెలుస్తోంది. రామ్ చరణ్ పాత్రను గ్రాండ్‌గా ఎలివేట్ చేసే ఈ పాటకు ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ అదిరిపోయే స్టెప్పులు డిజైన్ చేసినట్లు టాక్ వినిపిస్తోంది. ఈ సాంగ్‌లో చరణ్ మాస్ ఎనర్జీ, స్టైల్ అభిమానులను అలరిస్తుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. దర్శకుడు బుచ్చిబాబు సానా స్వయంగా సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ ఈ పాట గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'ఈ సాంగ్ ఖచ్చితంగా ఒక బ్లాస్ట్ లా ఉంటుంది' అంటూ అభిమానుల్లో మరింత ఉత్సాహం నింపారు. వాస్తవానికి ఈ పాటను డిసెంబర్ చివర్లో విడుదల చేయాలనుకున్నప్పటికీ, పలు కారణాల వల్ల వాయిదా పడింది. ప్రస్తుతం ఫిబ్రవరి 14న వాలెంటైన్స్ డే సందర్భంగా విడుదల చేయాలని మేకర్స్ ఎ÷-లాన్ చేస్తున్నట్టు సమాచారం. అధికారిక ప్రకటన ఈ వారంలో వెలువడే అవకాశముందని సినీ వర్గాలు సూచిస్తున్నాయి. భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తోంది. అదేవిధంగా కన్నడ స్టార్ శివ రాజ్‌కుమార్, సీనియర్ నటుడు జగపతి బాబు, బాలీవుడ్ నటుడు దివ్యేందు తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. గ్రామీణ నేపథ్యంతో కూడిన స్పోర్ట్స్ డ్రామాగా రూపొందుతున్న ఈ చిత్రం భావోద్వేగాలు, యాక్షన్, సంగీతం మేళవింపుతో ఉండబోతోందని తెలుస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఏప్రిల్ 30 న ఈ సినిమాను గ్రాండ్‌గా విడుదల చేయడానికి చిత్రబృందం సన్నాహాలు చేస్తోంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ సాంగ్‌తోనే సినిమాపై భారీ హైప్ ఏర్పడగా, రాబోయే సెకండ్ సింగిల్ ఆ అంచనాలను మరింత పెంచేలా ఉంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.



# అమ్మ సురేఖావాణికి మళ్లీ పెళ్లి చేయాలనుకుంటున్నా

## అమరావతికి ఆహ్వానం మూవీలో సుప్రీత ఎంట్రీ

టాలీవుడ్ సీనియర్ నటి సురేఖా వాణి తెలుగుతో పాటు తమిళ చిత్రాల్లోనూ కీలక పాత్రలు పోషిస్తూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ముఖ్యంగా 'బొమ్మరిల్లు' సినిమాతో ఆమెకు మంచి పేరు వచ్చింది. కొంతకాలంగా సినిమాలకు గ్యాప్ ఇచ్చిన సురేఖా వాణి ఇప్పుడు తెరపై తక్కువగా కనిపిస్తున్నప్పటికీ, సోషల్ మీడియాలో మాత్రం యాక్టివ్‌గా ఉంటున్నారు. ఇదిలా ఉండగా ఆమె కుమార్తె సుప్రీత హీరోయిన్‌గా ఇండస్ట్రీలోకి అడుగుపెడుతూ 'అమరావతికి ఆహ్వానం' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ చిత్రం ఫిబ్రవరి 13న విడుదల కానుండగా ప్రమోషన్లలో భాగంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో సుప్రీత తన తల్లి గురించి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. ఇంటర్వ్యూలో సుప్రీత మాట్లాడుతూ తన తల్లి సురేఖా వాణికి మళ్లీ పెళ్లి చేయాలనే ఆలోచన తనకు ఉందని వెల్లడించింది. 'రీసెంట్‌గా ఈ విషయం అమ్మతో చెప్పాను. కానీ ఆమె మాత్రం నాన్న జ్ఞాపకాలతోనే జీవించాలనుకుంటోంది. ఆ ప్లేస్‌లోకి వేరే ఎవరినీ రానివ్వకూడదని భావిస్తోంది. అదే సమాధానం నాకు చెప్పిందని సుప్రీత తెలిపింది. అయితే తాను పెళ్లి చేసుకునేలోపు అయినా అమ్మకు మంచి జీవిత భాగస్వామి దొరికితే బాగుంటుందని కోరుకుంటున్నానని చెప్పింది. సురేఖా వాణి కెరీర్ గురించి కూడా సుప్రీత మాట్లాడింది. ఒకప్పుడు తన తల్లి ఎంతో బిజీ ఆర్టిస్ట్ అని, ఇప్పుడు మాత్రం అవకాశాలు తగ్గిపోయాయని పేర్కొంది.




మేకప్ వేసుకుని ఏడాదిన్నర దాటిపోయింది. సినిమాల్లో నటించాలని అమ్మకు ఇంకా ఆసక్తి ఉంది. కానీ అవకాశాలు రావడం లేదు అని ఫీల్ అవుతోంది. కనీసం ఒక మంచి పాత్ర వచ్చినా చేయాలని ఉందని చెబుతోంది అని తెలిపింది. ఈ వ్యాఖ్యలు సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఇక సుప్రీత హీరోయిన్‌గా పరిచయం అవుతున్న 'అమరావతికి ఆహ్వానం' చిత్రం హారర్ థ్రిల్లర్ జానర్‌లో తెరకెక్కింది. ధన్య బాలకృష్ణ, ఎస్తేర్, శివకంఠనేని కీలక పాత్రల్లో నటించారు. జీవీకే దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని కేఎస్ శంకర్రావు, ఆర్ వెంకటేశ్వరరావు నిర్మించారు. గ్రామీణ నేపథ్యంలో మిస్టరీ, క్షుద్రపూజలు, మూఢనమ్మకాల అంశాలతో కథ నడుస్తున్నట్లు ట్రైలర్ ద్వారా అర్థమవుతోంది.



# మృణాళ్ చుట్టూ పెళ్లి రూమర్లు

బాలీవుడ్ నటి మృణాల్ ఠాకూర్ ఈ మధ్య కాలంలో డేటింగ్, పెళ్లి రూమర్లతో హాట్ టాపిక్‌గా నిలుస్తున్నారు. ఈ రూమర్స్ మధ్య బాలీవుడ్ హీరో చేసిన పని హాట్ టాపిక్‌గా మారింది. యంగ్ హీరో సిద్ధాంత్ చతుర్వేది మృణాల్‌పై పూల వర్షం కురిపించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. మృణాల్ ఠాకూర్, సిద్ధాంత్ చతుర్వేది కలిసి నటించిన తాజా చిత్రం 'దో దీవానే షెహర్ మే' ప్రమోషన్లలో భాగంగా ఈ జంట ఒక ఈవెంట్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈవెంట్ వేదిక బయట ఫొటోగ్రాఫర్లతో మాట్లాడుతున్న మృణాల్‌పై సిద్ధాంత్ గొడుగులో నింపుకుని తెచ్చిన పూలతో అకస్మాత్తుగా పూల వర్షం కురిపించాడు. దీనికి మృణాల్ ఇచ్చిన స్మైల్ రియాక్షన్ నెటిజన్లను ఆకట్టుకుంది. అక్కడితో ఆగని సిద్ధాంత్, అదే ప్రమోషనల్ ఈవెంట్ స్టేజ్‌పైనా మరోసారి మృణాల్‌పై పూలు చల్లాడు. ఈ రెండు ఘటనలకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుండటంతో వీరిద్దరి మధ్య ఏదైనా ప్రత్యేక బంధం ఉందా అనే చర్చలు మొదలయ్యాయి. అభిమానులు, నెటిజన్లు తమదైన శైలిలో కామెంట్లు చేస్తూ ఊహాగానాలు పెంచుతున్నారు. మరోవైపు మృణాల్ ఠాకూర్ తమిళ స్టార్ హీరో ధనుష్‌తో డేటింగ్‌లో ఉందనే వార్తలు కూడా కొంతకాలంగా వినిపిస్తున్నాయి. ఫిబ్రవరి 14న వీరిద్దరి పెళ్లి జరుగుతుందనే రూమర్లు వచ్చినప్పటికీ మృణాల్ టీమ్ వాటిని ఖండించింది. అవి కేవలం పుకార్లేనని స్పష్టం చేసింది. అయినప్పటికీ ఈ డేటింగ్ వార్తలు మాత్రం పూర్తిగా చల్లారలేదు. సిద్ధాంత్‌తో మృణాల్ తరచుగా కలిసి కనిపించడం కూడా కొత్త చర్చలకు దారితీస్తోంది. అయితే వీరిద్దరూ కలిసి సినిమా చేస్తున్న కారణంగా ప్రమోషన్లలో భాగంగానే కలుస్తున్నారని సినీ వర్గాలు చెబుతున్నాయి. 'దో దీవానే షెహర్ మే' చిత్రం ఫిబ్రవరి 20న ప్రేక్షకుల ముందుకు రానుండగా, అడివి శేష్‌తో కలిసి నటించిన తెలుగు సినిమా 'డెకాయిట్' ఏప్రిల్ 10న విడుదలకు సిద్ధమవుతోంది.

# ఎన్టీఆర్ కొత్త లుక్ అదిరిపోయింది

## : డ్రాగన్ సినిమా కోసం!

**హైదరాబాద్ వెలుతురు బ్యూరో (ఉదయ్ కిరణ్) ఫిబ్రవరి 9 :**

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ సెన్సేషనల్ మాస్ దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో వస్తున్న చిత్రం 'డ్రాగన్'. భారీ యాక్షన్ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమాపై ఇప్పటికే అంచనాలు ఆకాశాన్ని తాకాయి. ఈ చిత్రంలో ఎన్టీఆర్ సరసన కన్నడ స్టార్ హీరోయిన్ రుక్మిణి వసంత్ కథానాయికగా నటిస్తోంది. 'ఆర్ఆర్ఆర్', 'దేవర' వంటి భారీ విజయాల తర్వాత తారక్ నటిస్తున్న ఈ సినిమా కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రశాంత్ నీల్ మార్క్ రా యాక్షన్‌తో రాబోయే ఈ మూవీపై దేశవ్యాప్తంగా భారీ హైప్ నెలకొంది. ఈ క్రేజీ ప్రాజెక్ట్ గురించి చిన్న అప్‌డేట్ వచ్చినా సోషల్ మీడియాలో క్షణాల్లో వైరల్ అవుతోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ పక్కా ప్లానింగ్ ప్రకారం సాగుతోంది.ప్రశాంత్ నీల్ సినిమాలంటేనే హీరోలను చాలా పవర్‌ఫుల్‌గా, రఫ్ లుక్‌లో చూపిస్తుంటారు. అందుకే ఈ సినిమా కోసం ఎన్టీఆర్ తన బాడీ లాంగ్వేజ్‌ను, రూపాన్ని పూర్తిగా మార్చుకోవాల్సి వచ్చింది. ఈ ప్రాజెక్ట్ ప్రారంభంలో తారక్ స్లిమ్ లుక్‌ను చూసి అభిమానులు కొంత ఆందోళన చెందారు. ఆ లుక్ వారికి కాస్త కొత్తగా, ఇబ్బందిగా అనిపించినా.. నెమ్మదిగా ఆ మార్పు వెనుక ఉన్న కారణాన్ని అర్థం చేసుకున్నారు. ఇటీవల తారక్ బయట కనిపిస్తున్న తీరు చూస్తుంటే, ప్రశాంత్ నీల్ తన సినిమాలో తారక్‌ను ఏ స్థాయిలో ప్రెజెంట్ చేయబోతున్నారో స్పష్టమవుతోంది. స్లిమ్ లుక్‌లో ఉంటూనే గడ్డం పెంచి, చాలా షార్ప్ ఫిజిక్‌తో మ్యాన్ ఆఫ్ మాసెస్ కనిపిస్తున్నారు. ఈ కొత్త మేకోవర్ అభిమానుల్లో ఉన్న పాత అనుమానాలన్నింటినీ పటాపంచలు చేస్తోంది.ఈరోజు బయటకు వచ్చిన తారక్ లేటెస్ట్ ఫొటోలు నెట్టింట సెన్సేషన్ సృష్టిస్తున్నాయి. ఎన్టీఆర్ చాలా స్టైలిష్‌గా ఉండటమే కాక, ఆయనలో ఒక రకమైన ఇంటెన్సిటీ కనిపిస్తోందని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. నీల్ సినిమాల్లో ఉండే ఆ మార్క్ డార్క్ షేడ్ ఈ లుక్‌లో స్పష్టంగా కనిపిస్తోంది. అభిమానులు ఇప్పుడు తారక్ కొత్త మేకోవర్ పట్ల ఎంతో సంతోషంగా ఉన్నారు. ఒక మాస్ హీరోను క్లాస్ ఎలిమెంట్స్‌తో ఎలా చూపించవచ్చో ప్రశాంత్ నీల్ ఈ సినిమా ద్వారా నిరూపించబోతున్నారని వారు నమ్ముతున్నారు. ఈ మేకోవర్ చూశాక సినిమాపై ఉన్న హైప్ మరో మెట్టు ఎక్కిందని చెప్పవచ్చు. సాంకేతికంగా కూడా ఈ సినిమా అత్యున్నత ప్రమాణాలతో రూపుదిద్దుకుంటోంది. ప్రశాంత్ నీల్ ఆస్థాన సంగీత దర్శకుడు రవి బస్రూర్ ఈ భారీ ప్రాజెక్టుకు స్వరాలు సమకూరుస్తున్నారు. తనదైన నేపథ్య సంగీతంతో థియేటర్లలో మోత మోగించేందుకు ఆయన ఇప్పటికే సిద్ధమైనట్లు సమాచారం. నిర్మాణ విలువల విషయంలో ఈ చిత్రం ఎక్కడా తగ్గడం లేదు. మైత్రీ మూవీ మేకర్స్-ఎన్టీఆర్ ఆర్ట్స్ సంయుక్తంగా ఈ భారీ బడ్జెట్ చిత్రాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నాయి. ఎన్టీఆర్ కెరీర్‌లోనే ఇది అతిపెద్ద యాక్షన్ డ్రామాగా నిలుస్తుందని ఇండస్ట్రీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. షూటింగ్ దశలోనే ఇంతటి ఆసక్తిని రేకెత్తిస్తున్న ఈ సినిమా, విడుదలయ్యాక బాక్సాఫీస్ వద్ద ఎన్ని రికార్డులను తిరగరాస్తుందోనని సినీ ప్రియులు ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు.



# ఓటు కోసం నేతల పాట్లు

- ఎక్కడెక్కడో ఉన్న వారి కోసం ఆరా
- వచ్చేవారికి ఆఫర్లతో రప్పించే యత్నం



**నిజామాబాద్,ఫిబ్రవరి9( వెలుతురు):**
మున్సిపాలిటీ ఎన్నికలకు ఒక్కరోజే సమయం ఉండడంతో ఓట్లు వేసే వారి గురించి అభ్యర్థులు ఆరా తీస్తున్నారు. ఉపాధి, ఉద్యోగాల కోసం వెళ్లిన వారిని రప్పించేందుకు రంగంలోకి దిగారు. బరిలో ఉన్న అభ్యర్థులు తమ వార్డులోని ఓటర్లు ఎక్కడెక్కడ ఉన్నారు.. ఎవరు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లారని ఆరా తీస్తూ వారిని ప్రసన్నం చేసుకునేందుకు పరుగులు పెడుతున్నారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కు ఒక్క రోజే ఉండడంతో గెలుపే లక్ష్యంగా ఓటర్లను తమ వైపు తిప్పుకునేలా పలువురు అభ్యర్థులు హామీలతో పాటు ఆఫర్లు ఇస్తున్నారు. గంపగుత్త ఓట్లను రాబట్టేందుకు కులసంఘాలకు భారీగా తాయిలాలతో గాలం వేసేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. పట్టణాల్లో ఓటర్లు వివిధ పనులో బీజిగా ఉంటుండడంతో అభ్యర్థులు తెల్లవారగానే ఓటర్ల ఇళ్లకు అభ్యర్థులు తమ అనుచరగణంతో కాలనీల్లోని పలువురి ఇళ్లకు వెళ్లి ఓట్లు అడుగుతున్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న వాహనాల్లో ఆయా వార్డుల్లో ప్రధాన వీధుల్లో పర్యటిస్తూ ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. ఇంటింటికి తిరుగుతూ అభ్యర్థుల గుర్తులతో కూడిన కరపత్రాలను ఓటర్లకు అందిస్తూ తమకే ఓటు వేయాలని ప్రాధేయపడుతున్నారు. ఈనెల 11వ తేదీన జరిగే మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్ దేవుళ్ళు ఓటు వేసి ఎవరిని గెలిపిస్తారో వేచి చూడాల్సిందే. మున్సిపల్ ఎన్నికల్లో ఒక్కో ఓటు కీలకం కానుంది. ఈ ఎన్నికలను ప్రతిష్మాత్మకంగా తీసుకున్న అభ్యర్థులు ఒక్కో ఓటు కోసం పడరాని పాట్లు పడుతున్నారు. అభ్యర్థులు మున్సిపల్ ఎన్నికల్లో ప్రతీ ఓటు తమకే పడేలా ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఓటరు జాబితాలో నమోదైన ఓటర్ల ఇంటింటికి అభ్యర్థులు వెళ్లి ప్రచారం చేస్తున్నారు. ఉద్యోగాలు, ఉపాధి రీత్యా ఇతర పట్టణాలకు ప్రాంతాలకు వలస వెళ్లిన పట్టణ ఓటర్లను రప్పించేందుకు అభ్యర్థులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఓటరు జాబితాలో నమోదై స్థానికంగా ఉండని వారిని తమవైపు తిప్పుకునేందుకు అభ్యర్థులు ప్రయత్నాలు చేస్తున్నారు. తమ మద్దతుదారులు ఎవరెవరు ఎక్కడ ఉన్నారనే వివరాలను సేకరించి వారితో రోజుకు ఒకసారైన మాట్లాడుతూ తమకు మద్దతు ఇవ్వాలని అభ్యర్థిస్తున్నారు. ఎక్కువ మంది ఓటర్లు ఉంటే వారి వద్దకు తమ సన్నిహితులను పంపిస్తున్నారు. ఎన్నికల్లో తమకు ఓటు వేసే విధంగా వ్యక్తి గతంగా ముఖముఖీగా మాట్లాడిస్తున్నారు. ముగ్గురు, నలుగురు, అంతకంటే ఎక్కువ మంది ఓటర్లు ఉంటే ప్రత్యేక వాహనాలు సమకుర్చేందుకు సిద్ధవుతున్నారు. ఒకరిద్దరు ఓటర్లు ఉన్నా వారు కోరితే వాహన సదుపాయం కల్పిస్తామని, లేదంటే రాకపోకలకు రవాణా ఖర్చులతో పాటు ఇతర ఖర్చులు ముందుగానే అందిస్తామని చెబుతున్నారు. ఆలస్యం చేస్తే తమ పోటీదారులు వలస ఓటర్ల నుంచి ఎక్కడ మాట తీసుకుంటారోనని అప్రమత్తమవుతున్నారు. దీంతో ఎవరికివారు ముందుగానే వలస ఓటర్లను సంప్రదించి మాట తీసుకుంటున్నారు. వాహన సదుపాయం కల్పించిన రవాణా ఖర్చులు అందజేసిన వలస ఓటర్లతో రోజు మాట్లాడే బాధ్యత తమకు సన్నిహితంగా ఉండే వారికి అభ్యర్థులు అప్పగించారు.

# మున్సిపల్ ఎన్నికల వేళ


- రెండ్రోజులు పాటు మద్యం దుకాణాలు బంద్




**హైదరాబాద్,ఫిబ్రవరి9( వెలుతురు):**
మద్యం ప్రియులకు మున్సిపల్ ఎన్నికలు షాక్ ఇచ్చాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఎక్సైజ్ శాఖ కీలక ప్రకటన చేసింది. రెండు రోజుల వైన్స్ బంద్ కానున్నాయి. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కు సమయం ఆసన్నమవుతోంది. ఫిబ్రవరి 11న పోలింగ్ జరగనుంది. 13 ఫలితాలు విడుదల కానున్నాయి. ఈ ఆయా మున్సిపాలిటీల పరిధిలోని మద్యం దుకాణాలు బంద్ కానున్నాయి. ఈనెల 9వ తేదీ నుంచి సాయంత్రం 5 గంటల నుంచి 11 వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు మద్యం దుకాణాలను మూసివేయాలని ఎన్నికల, ఆబ్కారీ శాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. అదే విధంగా 13వ తేదీ వరకు ఫలితాల నేపథ్యంలో వైన్స్, బార్లు మూసివేయనున్నారు. మరోవైపు.. సోమవారంతో మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి తెరపడింది. సాయంత్రానికి మైకులు మూగబోయాయి. గతానికి భిన్నంగా ఈసారి జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలు అధికార, ప్రతిపక్షాల మధ్య యుద్ధ వాతావరణాన్ని తలపించాయి. వ్యూహాలు, ప్రతి వ్యూహాలతో రంగంలోకి దిగిన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నేతలు ఒకరిపై మరొకరు పై చేయి సాధించాలన్న పట్టులతో ప్రజాక్షేత్రంలో అడుగు పెట్టాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నేతలతో పాటు ఆయా పార్టీల నుంచి రెబల్స్ గా పోటీ చేస్తున్న అభ్యర్థులు, ఇండిపెండెంట్ అభ్యర్దులు ప్రచారంలో మునిగి తేలారు. ర్యాలీలు, డప్పు చప్పుళ్లు, డీజే పాటల మోతలతో ప్రచారాన్ని హోరెత్తించారు. చివరి రోజు సుడిగాలి పర్యటనలకు నేతలు సిద్ధం అయ్యారు.

# నేడు పోలింగ్ మెటీరియల్ పంపిణీ

- ఎన్నికలు పక్కాగా నిర్వహించాలని కలెకట్ర్ ఆదేశం



**సిద్దిపేట,ఫిబ్రవరి9( వెలుతురు):**
మున్సిపల్ ఎలక్షన్లకు సంబంధించి ఈ నెల 10న పోలింగ్ మెటీరియల్ పంపిణీ సజావుగా నిర్వహించాలని జిల్లా ఎలక్షన్ ఆఫీసర్, కలెక్టర్ కె.హైమావతి ఆదేశించారు. మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా రిసెప్షన్ సెంటర్, కౌంటింగ్ హాల్, స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లను పరిశీలించి, పలు సూచనలు చేశారు. 11న పోలింగ్ కేంద్రాల్లో సిబ్బందికి టిఫిన్, భోజనం, స్నాక్స్ వంటివి అందజేయాలని ఆదేశించారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరచాలని స్పష్టం చేశారు. 13 జరిగే కౌంటింగ్ ప్రక్రియలో ఏజంట్లకు పరిమిత పాస్‌లు ఇవ్వాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చూడాలని పోలీసులను ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ సందర్భంగా జిల్లాలో ఎన్నికలు జరగనున్న హుస్నాబాద్, దుబ్బాక, చేర్యాల, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీల పరిధిలో డ్రై డేలను ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ కే. హైమావతి అన్నారు. నేటి సాయంత్రం 5 గంటల నుంచి 11న పోలింగ్ ప్రక్రియ ముగిసే వరకు, ఓట్ల లెక్కింపు 13న ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తి అయ్యే వరకు ఆయా మున్సిపాలిటీల పరిధిలో డ్రై డే గా ప్రకటిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయా మున్సిపాలిటీల పరిధిలో మద్యం, రిటైల్ షాప్స్, బారులు, కల్లు దుకాణాలు అన్ని మూసి ఉంచాలని, నిబంధనలను ఉల్లంఘించిన వారిపై తీవ్రమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# మెదక్ జిల్లాలో పక్కాగా ఏర్పాట్లు

- అల్లర్లు సృష్టిస్తే నాన్‌బెయిలబుల్ కేసులు: ఎస్పీ



**మెదక్,ఫిబ్రవరి9(వెలుతురు):**
మెదక్ జిల్లాలోని మెదక్, రామాయంపేట, నర్సాపూర్, తూప్రాన్ మున్సిపాలిటీ లకు సంబంధించి ఈ నెల 11న జరగనున్న ఎన్నికల కోసం పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ డీవీ శ్రీనివాస్ రావు తెలిపారు. జిల్లాలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. గొడవలకు పాల్పడినట్లయితే నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల్లో సుమారు 600 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు నిర్వహిస్తున్నామన్నారు. మొత్తం 75 వార్డులకు 150 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు జరగనున్నాయని, ఇందులో 21 సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించి ప్రత్యేక నిఘా పెట్టినట్లు వివరించారు. 1,206 మంది నేర చరిత్ర కలిగిన వ్యక్తులు, రౌడీ షీటర్లను ముందస్తు బైండోవర్ చేసినట్లు చెప్పారు. జిల్లాలో విస్తృత తనిఖీలు చేపట్టడంతో ఆదివారం వరకు రూ.2,69 లక్షల నగదు, 40 కేసుల్లో సుమారు రూ. 5,23,250 విలువైన 557.44 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. రూ.3,36,000 విలువగల 336 గ్రాముల డ్రగ్స్, రూ.9,25,250 విలువైన ఫ్రీబీస్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎంసీసీ ఉల్లంఘించిన ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్పీ స్పష్టం చేశారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు పోలీస్ శాఖకు సహకరించాలని ప్రజలను కోరారు.

# రెండేళ్ల పాలనలో కాంగ్రెస్ చేసింది శూన్యం

- 420 హామీలు ఇచ్చి ఒక్క హామీనీ అమలు చేయలేదు
- మెదక్ పర్యటన అంటూనే వణుకుతున్న రేవంత్
- దుబ్బాక ప్రచారంలో సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు




**సిద్దిపేట,ఫిబ్రవరి9( వెలుతురు):**
రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యమని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే విమర్శించారు. 420 హామీలు ఇచ్చి ఒక్క హామీని అమలు చేయకుండా మోసం చేశారని మండిపడ్డారు. మెదక్ రావాలంటే రేవంత్ రెడ్డికి భయం పట్టుకుందని హరీశ్‌రావు అన్నారు. అన్ని జిల్లాలు తిరుగుతున్న రేవంత్ రెడ్డి ఉమ్మడి మెదక్‌కు వచ్చేందుకు ముఖం లేదని విమర్శించారు.ఇక్కడ హరీశ్‌రావు ఉన్నాడని భయపడుతున్నాడని తెలిపారు. మహిళలకు ఫ్రీ బస్సు ఇచ్చారు.. కానీ రేవంత్ పాలన అంత తుస్సే అని అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపాలిటీలో హరీశ్‌రావు పర్యటించారు. చెల్లాపూర్ వార్డులో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డితో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. తెలంగాణను తెచ్చిన కేసీఆర్‌ను రేవంత్ తిడుతున్నాడని హరీశ్‌రావు మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రం తెచ్చి అభివృద్ధి పథకాలు అమలు చేయడం కేసీఆర్ తప్పా అని ఆయన ప్రశ్నించారు. కేసీఆర్‌ను తిడితే ఓట్లు రావని.. పథకాలు అమలు చేస్తే వస్తాయని హితవుపలికారు. బూతులు మాట్లాడే రేవంత్‌కు పోలింగ్ బూత్‌లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. పంద్రాగస్టుకల్లా రుణమాఫీ పూర్తి చేస్తానని దేవుళ్లపై రేవంత్ రెడ్డి ఒట్లు పెట్టిండని హరీశ్‌రావు గుర్తుచేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు, గ్యారంటీలు, గారడీలపై మెదక్ ప్రజలు నిలదీస్తారని ఇటువైపు చూడటం లేదని పేర్కొన్నారు. మెదక్‌లో రేవంత్ రెడ్డి ఒక్క వార్డులో కూడా గెలవడని తెలిపారు. రేవంత్ రెడ్డి జాబ్ క్యాలెండర్ లేదు కానీ.. స్కామ్ క్యాలెండర్ అయితే ఇచ్చిండని విమర్శించారు. ప్రతి నెల ఏదో ఒక కుంభకోణం తెరపైకి తీసుకొచ్చాడని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో రేవంత్ రెడ్డికి సురుకుపెట్టాలని అన్నారు. దుబ్బాక ఓటర్ల దెబ్బకు రేవంత్ రెడ్డికి దిమ్మ తిరగాలని అన్నారు. అలా కాకుండా కాంగ్రెస్‌కే ఓటేస్తే.. పథకాలు ఎగబెట్టినా నాకే ఓట్లు వేశారని రేవంత్ రెడ్డి అంటారని తెలిపారు. దుబ్బాకలో కాంగ్రెస్ ఏదైనా అభివృద్ధి చేస్తే చూపించాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో డబ్బులు పంచి గెలవాలని రేవంత్ రెడ్డి అనుకుంటున్నాడని తెలిపారు. కేసీఆర్ ఇచ్చిన పథకాలు, అభివృద్ధితో పోలిస్తే ఈ డబ్బులు ఎంత అని ప్రశ్నించారు. దుబ్బాకలో బడి కట్టింది.. గుడి కట్టింది.. ఆస్పత్రి కట్టింది కేసీఆర్ అని గుర్తుచేశారు. రెండేళ్లలో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని.. దుబ్బాకను ఇంకా అభివృద్ధి చేసే బాధ్యత తమదేనని హామీ ఇచ్చారు. ఆరు గ్యారంటీలు అమలు కావాలంటే రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి నోరు విప్పితే బూతులు తప్ప మంచిమాట రాదని అన్నారు. కేసీఆర్ హయాంలో భూముల విలువ పెరిగిందని హరీశ్‌రావు తెలిపారు. కానీ రేవంత్ రెడ్డి వచ్చాక భూముల ధరలు తగ్గడమే కాదు.. తెలంగాణ ప్రతిష్ట కూడా దిగజారిందని అన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి చేతిలో మోసపోని మనిషే లేడని పేర్కొన్నారు. హామీలు, గ్యారంటీల పేరుతో మోసం చేసి కాంగ్రెస్ నాయకులు అధికారంలోకి వచ్చారని విమర్శించారు. తెలంగాణ భవిష్యత్ గురించి ఆలోచించి ఓటేయాలని పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డికి చురుకు తగిలితేనే పథకాలు అమలవుతాయని స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధికి కారు గుర్తుపై ఓటేసి గెలిపించాలని పిలుపునిచ్చారు.

# బిఆర్ఎస్ ప్రచారంతో కార్యకర్తల్లో జోష్

- కాంగ్రెస్ హామీలపైనే నేతల విమర్శలు
- సుడిగాలి పర్యటనలతో ప్రచారం ముగింపు

**హైదరాబాద్,ఫిబ్రవరి,ఫిబ్రవరి9( వెలుతురు):**
బీఆర్ఎస్ పార్టీ కూడా ప్రచారంలో దూసుకుపోయింది. చివరి రోజు కెటిఆర్, హరీష్ రావులు పలు ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ లక్ష్యంగా విమర్శలు సంధించారు. ఇచ్చిన హామీలు తుంగలో తొక్కారని విమర్శించారు. ఇప్పటికే వార్డులు, డివిజన్ల అభ్యర్థులు సహా బీఆర్ఎస్ ముఖ్య నేతల నుంచి గల్లీ నాయకుల వరకు ప్రచార క్యాంపెయిన్ లో మునిగిపోయారు.గత పదేండ్లలో బీఆర్ఎస్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో సుడిగాలి పర్యటనలు చేపట్టారు. నిత్యం ఐదు లేదా ఆరు మున్సిపాలిటీలను చుట్టేసారు. ఓటర్లతో మమేకమై గులాబీ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.




కేటీఆర్ ఇప్పటికే రాజన్నసిరిసిల్ల, కరీంనగర్, ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల్లో పర్యటించారు. ఆదివారం తాండూరు, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నర్సంపేట, వర్ధన్నపేట నియోజకవర్గాల పరిధిలోని కాంగ్రెస్ చేసిన మోసాలను బహిరంగసభా వేదికలపై ఎండగట్టారు. ఆరు గ్యారెంటీల పేరిట వంచించిన తీరును వివరిస్తూ ముందుకెళ్తున్నారు. కాంగ్రెస్, బీజేపీ చీకటి ఒప్పందాలను ఎండగడుతున్నారు. మరోవైపు హరీశ్‌రావు వారం రోజులుగా అలుపెరగకుండా ప్రచారం చేస్తున్నారు. ఉమ్మడి మెదక్ పరిధిలోని సిద్దిపేట, గజ్వేల్, మెదక్, ఉమ్మడి రంగారెడ్డి, ఆదిలాబాద్ జిల్లాల్లోని మున్సిపాలిటీల్లో పర్యటించారు. కాంగ్రెస్ రెండేండ్ల పాలన కుంభకోణాలకు నిలయంగా మారిందని ఆరోపణాస్త్రాలు సంధించారు. బీజేపీ తెలంగాణకు చేస్తున్న ద్రోహాన్ని ప్రజలకు విడమరిచి చెప్పారు. ఆదివారం పటాన్‌చెరువు, సదాశివపేట, జహీరాబాద్, సంగారెడ్డి, ఇంద్రేశం మున్సిపాలిటీల్లో ప్రచారం సాగించారు. ప్రచారంలో భాగంగా హరీశ్‌రావు సం గారెడ్డి జిల్లాలో ఆదివారం ఒకేరోజూ 15 కార్న ర్ మీటింగ్‌లో పాల్గొని రికార్డు సృష్టించారు. బీఆర్ఎస్ పార్టీ నేతల ప్రచారానికి విశేష స్పందన లభిస్తున్నది. కేటీఆర్, హరీశ్‌రావు నిర్వహించిన సభలు, సమావేశాలకు పెద్ద సంఖ్యలో జనం కదిలివచ్చారు. వారి ప్రసంగాలను ఆసక్తిగా వినడం కనిపించింది. కాంగ్రెస్, బీజేపీ నేతలపై విసిరిన పంచ్‌లకు ఈలలు, చప్పట్లతో ప్రతిస్పందనలు మార్మోగాయి. కేసీఆర్‌ను ఉద్దేశించి సీఎం రేవంత్‌రెడ్డి దుర్భాషలాడుడిన తీరుపై ప్రజలు పిడికి÷-లలెత్తి ఆగ్రహాన్ని ప్రదర్శించారు. కాంగ్రెస్‌కు ఓటుతోనే బుద్ధిచెప్తామని హెచ్చరించారు. కేటీఆర్, హరీశ్‌రావు, మాజీ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, మున్సిపల్ పార్టీ ఇన్‌చార్జిల ప్రచారజోరుతో అభ్యర్థులు సంతోషంగా ఉన్నారు. విజయం సాధిస్తామని ధీమా కనబరుస్తున్నారు. క్యాడర్‌లో సైతం ఉత్సా హం తొణికిసలాడుతున్నది. పార్టీ అభ్యర్థుల విజయానికి రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తున్నారు.

# సాగునీటి కోసం రోడ్డెక్కిన రైతులు

**ఖమ్మం,ఫిబ్రవరి9( వెలుతురు):**
జిల్లాలో సాగునీటి కోసం రైతన్నలు రోడ్డెక్కారు. కొణిజర్ల మండలం గుబ్బగుర్తి వద్ద రహదారిపై రాస్తారోకోకు దిగారు. సాగు నీరు లేకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని.. వెంటనే సాగునీటిని అందించిన పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు. నాగార్జున సాగర్ నుంచి అధికారులు నీళ్లు విడుదల చేయకపోవడంతో తమ మొక్కజొన్న పంటలు ఎండిపోతున్నాయని ఈ సందర్భంగా రైతన్నలు ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై స్థానిక నాయకులను కలిసినా పట్టించుకోవడం లేదన్నారు. దీనికి నిరసనగానే ఏన్కూరు ? పల్లిపాడు రహదారిపై రైతన్నలు ఆందోళనకు దిగారు. రైతుల ఆందోళనతో రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి.

# అక్రిడిటేషన్ కోసం దరఖాస్తులు ఆహ్వానం..




**సిద్దిపేట,ఫిబ్రవరి9( వెలుతురు):**
2026-28 కి జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ఆన్ లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ హైమావతి తెలిపారు. అర్హత కలిగిన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేస్తామని, జిల్లాస్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం మీడియా యాజమాన్యాలు తమ జర్నలిస్టుల పేర్ల జాబితాను డీపీఆర్వో ఆఫీస్ లో సమర్పించాలన్నారు. యాజమాన్యాల ద్వారా పంపిన పేర్లలో ఉన్న జర్నలిస్టులు సమాచార పౌరసంబంధాల శాఖ అధికారిక వెబ్ సైట్ ద్వారా ఈనెల 9 నుంచి ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com